ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం 5
జిల్లా వార్తలు
గురువారం 29, ఫిబ్రవరి 2024



మాగుంటను కలిసి మద్దతు తెలుపుతున్న అనుచరులు



జిల్లా రాజకీయ సమీకరణల్లో పెనుమార్పులు చోటుచేసుకోనున్నాయి. అవి తెలుగుదేశం పార్టీకి బలం చేకూర్చే విధంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే కిందిస్థాయిలో టీడీపీ, జనసేన కూటమిలోకి వలసల పర్వం సాగుతుండగా ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి వైసీపీకి గుడ్‌బై చెప్పడంతో అవి మరింత పెరగనున్నాయి. ఈ పరిణామాలు టీడీపీలో జోష్‌ను పెంచగా, వైసీపీ శ్రేణుల్లో కలకలాన్ని సృష్టిస్తున్నాయి. జిల్లాలో ప్రభావం చూపే వారిలో మాగుంట కుటుంబం ఒకటి. ఆ కుటుంబ వారసుడిగా మాగుంట కుమారుడు రాఘవరెడ్డి ఎన్నికల సమరంలోకి రానున్నారని స్పష్టమైంది. ఇప్పటికిప్పుడు ఆయన తన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనప్పటికీ టీడీపీలో చేరబోతున్నారని తెలిసింది. ఆపార్టీ తరపున రాఘవరెడ్డి ఒంగోలు ఎంపీగా పోటీచేయబోతున్నారు. మాగుంట నిర్ణయాన్ని ఒంగోలు లోక్‌సభ పరిధిలోని ఆయన అనుచరులు స్వాగతించడంతో రానున్న వారం పదిరోజుల్లో అనేక సరికొత్త రాజకీయ పరిణామాలు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది.

మార్పు మొదలైంది!

- వైసీపీకి గుడ్‌బై చెప్పిన మాగుంట కుటుంబం
- మరో నాలుగు రోజుల్లో టీడీపీలో చేరిక
- వారసుడిగా తెరపైకి రాఘవరెడ్డి
- ఎంపీ వెంటే మేమంటున్న అనుచరనాయకత్వం
- ఆగమేఘాలపై వైసీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి పేరు ప్రకటన

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

వైసీపీలో అనేక అవమానాలను దిగమింగి ఓర్పుగా ఎంపీ మాగుంట ముందడుగు వేశారు. పార్టీకి రాజీనామా చేసిన బుధవారం కూడా ఆయన గౌరవం లేక బయటకు వస్తున్నానని, ఆత్మగౌరవం విషయంలో రాజీపడనని వ్యాఖ్యానించడం ద్వారా తనకు ఎదురైన అవమానాలను చెప్పకనే చెప్పారు. 2019 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చింది మొదలు మాగుంట మాటకు జగన్ ఏమాత్రం విలువ ఇవ్వకపోగా అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేశారు. తొలుత ఆయన వ్యాపార లావాదేవీలపై ఆంక్షలు విధించారు. దీంతో రమారమి నాలుగేళ్లపాటు ఆంధ్రాలో మాగుంట వ్యాపారాలను నిలిపివేశారు. ఎంపీ నిధులను అవసరానికి అనుగుణంగా అభివృద్ధి పనులకు ఇస్తే వాటిని జరగకుండా కూడా అడ్డంకులు సృష్టించారు. ఒంగోలు, సూరారెడ్డిపాలెం, గిద్దలూరుల్లో రైల్వే ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణానికి మాగుంట కేంద్రం నుంచి అనుమతులు తెచ్చారు. రాష్ట్రప్రభుత్వం నుంచి భూసేకరణ, ఇతర అంశాలకు ఇవ్వాల్సిన కనీస తోడ్పాటును కూడా ఇవ్వకుండా వాటికి బ్రేక్ వేసే ప్రయత్నం చేశారు. మెడికల్ కాలేజీ కోసం మాగుంట ప్రయత్నిస్తే తోచిపుచ్చి అంతా రాష్ట్రప్రభుత్వం ఘనతేనని ప్రకటించుకున్నారు. ఇక పార్టీ కార్యక్రమాలపరంగా ఎక్కడా ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వలేదు. వ్యాపారపరంగా ఢిల్లీ వ్యవహారాల్లో కొన్ని సమస్యలు ఎదురైతే కనీసం ఏమిటని అడిగింది లేదు. ఆతర్వాత క్రమంలో ఒంగోలు ఎంపీ సీటును మాగుంటకు ఇవ్వకూడదన్న ఉద్దేశంతో జగన్ నడిపిన తంతు జగమెరిగిన సత్యం. వివాదాస్పద షరతులు విధించడం, ఆతర్వాత తన ఇంటి గడపనే తొక్కనివ్వొద్దని ఆదేశించడం, ఢిల్లీలో ఎదురుగా వెళ్లి పలకరిస్తే స్పందించక పోవడం, మాగుంటకు చెప్పకుండానే చెవిరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా అందరికీ పరిచయం చేయడం మాగుంట ఎదుర్కొన్న సమస్యల్లో కొన్ని. అయినా బుధవారం వైసీపీకి రాజీనామా చేసే సమయంలో మాగుంట సీఎంని కానీ, ఆ పార్టీని కానీ పల్లెత్తుమాట అనకపోవడం గమనార్హం. అయితే ఆత్మగౌరవం కోసం వైసీపీని వీడుతున్నామని ఆయన చెప్పిన ఒకేఒక్క మాట మొత్తం వ్యవహారశైలిని తేటతెల్లం చేసింది.

అసెంబ్లీ బరిలో మాగుంట

ఎంపీ మాగుంట లోక్‌సభ పరిధిలోని ఏదో ఒక అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేసే అవకాశం లేకపోలేదని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మాగుంట కుటుంబం నుంచి రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు టీడీపీ అవకాశం ఇచ్చినట్లు తెలిసింది. శ్రీనివాసులరెడ్డిని తిరిగి ఎంపీగా పోటీ చేయించి వచ్చే ఎన్నికల్లో రాఘవరెడ్డిని రంగంలోకి తేవాలని ఆపార్టీ సూచించినట్లు సమాచారం. అయితే రాఘవరెడ్డిని రంగంలోకి దింపాలన్నది తమ కుటుంబ నిర్ణయమని శ్రీనివాసులరెడ్డి చెప్పడంతో ఆయన్ను ఒక అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేయాలని టీడీపీ సూచించినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంపై ఎంపీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది వేచిచూడాలి.

వ్యూహాత్మకంగా ముందడుగు వేసిన రాఘవరెడ్డి

రాజకీయంగా మాగుంట రాఘవరెడ్డి ఆ కుటుంబం నుంచి మూడో వారసుడు. తాజా పరిణామాల నేపథ్యంలో కుటుంబం మొత్తం ఏకగ్రీవంగా అతనిని రంగంలోకి తేవడం విశేషం. దివంగత సుబ్బరామిరెడ్డి మనవడైన సుబ్బరామిరెడ్డి పేరు కూడా వారసునిగా పరిశీలనలోకి వచ్చినట్లు తెలిసింది. అయితే వివిధ కారణాలు, రాఘవరెడ్డి ఇప్పటికే రాజకీయంగా చురుకైన పాత్ర పోషిస్తుండటం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆయన్నే అభ్యర్థిగా ప్రకటించారు.

మాగుంటకు బాసటగా అనుచరులు

జిల్లాతో 33ఏళ్ల రాజకీయ బంధం మాగుంట కుటుంబానికి ఉంది. 1991లో తొలుత సుబ్బరామిరెడ్డి పోటీచేసి అనూహ్య విజయం సాధించారు. 1995లో ఆయన హత్యకు గురికాగా 1996లో జరిగిన ఎన్నికల్లో ఆయన సతీమణి పార్వతమ్మ పోటీచేసి గెలుపొందారు. 1998 ఎన్నికలకే శ్రీనివాసులరెడ్డి రంగంలోకి వచ్చారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆరు సార్లు పోటీచేసిన ఆయన నాలుగు సార్లు విజయంసాధించారు. రాజకీయాలకతీతంగా అందరికీ మర్యాద ఇచ్చిపుచ్చుకోవడం మాగుంట ప్రత్యేకత. పైపెచ్చు 2014 నుంచి 2019 వరకు టీడీపీలో ఉన్నారు. దీంతో టీడీపీ కేడర్‌తోనూ ఆయనకు విస్తృత పరిచయాలున్నాయి. ఆయన పార్టీకి రాజీనామా చేసిన వెంటనే వైసీసీలో ఉన్న అనేకమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ప్రకటించారు. ఒంగోలులోనూ అదే పరిస్థితి కనిపించింది. కొండపిలో ఆయన అనుచరులు మొత్తం బహిరంగంగానే బయటకొచ్చేశారు. కనిగిరిలో కొందరు బహిరంగంగా బయటకు రాగా మరికొందరు మేమెక్కడున్నా మీకే సపోర్టు అని ఫోన్లు చేసి సమాచారమిచ్చారు. మార్కాపురంలో అయితే ఆయనకు మరింత మద్దతు లభిస్తోంది. మార్కాపురం, గిద్దలూరు, వైపాలెం, దర్శి నియోజకవర్గాల్లో రాజకీయ పెత్తనం చేసే ఒక ప్రధాన సామాజికవర్గం నుంచి గ్రామ, మండలస్థాయిలో కీలకంగా వ్యవహరించే నాయకులు మాగుంటకు మద్దతు తెలపటమే గాక ఆయనతో కలిసి బహిరంగంగానే తిరగబోతున్నారు.

వైసీపీ ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి



ఒంగోలు ఎంపీ మాగుంట వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన వెంటనే ఆ పార్టీ అధిష్ఠానం కూడా ప్రతిస్పందించింది. ఇప్పటికే అనధికారికంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని నియోజకవర్గంలో తిప్పుతున్న వైసీపీ.. మాగుంటను పరోక్షంగా కాదుకూడదు పొమ్మన్నట్లు వ్యవహరించింది. అయితే మాగుంటపై లోక్‌సభ నియోజకవర్గం వ్యాప్తంగా వైసీపీ శ్రేణుల నుంచి వ్యక్తమవుతున్న అభిమానాన్ని దృష్టిలో ఉంచుకుని చెవిరెడ్డి పేరును అధికారికంగా ప్రకటించకుండా వ్యూహం పన్నింది. బుధవారం మాగుంట రాజీనామా ప్రకటించగానే చెవిరెడ్డి పేరును ఒంగోలు లోక్‌సభ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం గమనార్హం. అలాగే కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను కందుకూరు ఇన్‌చార్జిగా కూడా అధికారికంగా ఆ పార్టీ ప్రకటించింది.

అనర్హుల వివరాలు మా ముందుంచండి

- పిటిషనర్‌కు హైకోర్టు ఆదేశం
- ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో ఇళ్లపట్టాల పంపిణీ పిల్‌పై విచారణ

అమరావతి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లస్థలాలు తీసుకొని తాజాగా మరోసారి పట్టాలు పొందిన వారి వివరాలను తమ ముందు ఉంచాలని పిటిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. విచారణను వారం రోజులకు వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్.రఘునందనరావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఆదేశాలిచ్చింది. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 22,620మందికి ఇళ్లపట్టాలు ఇచ్చేందుకు వీలుగా రూ.210 కోట్లు జారీచేస్తూ ఇచ్చిన జీవోను సవాల్ చేస్తూ వైసీపీ నేత సింగరాజు రాంబాబు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం బుధవారం విచారణకు రాగా పిటిషనర్ తరపున న్యాయవాది ఎన్.రవిప్రసాద్ వాదనలు వినిపించారు. ఒంగోలు మున్సిపాలిటీ పరిధిలో 7వేల టిడ్కో ఇళ్లతోపాటు పలు ఖాళీస్థలాలు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు వాటిని లబ్ధిదారులకు అందజేయలేదన్నారు. కేవలం రాజకీయ కారణాలతో మరో 22వేల ఇళ్లపట్టాలను పంపిణీ చేస్తున్నారన్నారు. అంతకుముందు సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించలేదన్నారు. గతంలో ప్రభుత్వం నుంచి ఇళ్లస్థలాలు పొందిన వారికే మరోసారి పట్టాలు ఇస్తున్నారన్నారు. ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం రెండోసారి ఇళ్లపట్టాలు పొందిన వారి వివరాలను కోర్టు ముందు ఉంచాలని పిటిషనర్‌ను ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.



సందట్లో సడేమియా..!

ఊరచెరువులోని కొత్తమార్కెట్ వద్ద కాలువపైనే గడ్డర్లు వేసి ఏర్పాటు చేసిన షెడ్‌లు

ఊరచెరువులో మళ్లీ ఆక్రమణలు..!

- సైడు కాలువలపైనా నిర్మాణాలు
- వైసీపీ నేతల అండదండలు
- కన్నెత్తి చూడని కార్పొరేషన్ అధికారులు


ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 28 : ఒంగోలు నగరంలోని ఊరచెరువులో మళ్లీ ఆక్రమణలు మొదలయ్యాయి. ఇటీవల అధికార యంత్రాంగం ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన హడావుడి, ఎన్నికల విధుల్లో బిజీ అయిన నేపథ్యంలో ఇదేఅదనుగా కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలతో ఆక్రమణలకు తెరతీశారు. నేతల అనుచరులు పలువురు ఊరచెరువులో పట్టపగలే యథేచ్ఛగా పనులు చేస్తున్నారు. సైడు కాలువలను సైతం ఆక్రమించి శాశ్వత దుకాణాలు ఏర్పాటు చేశారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడం, నగరం నుంచి మురుగునీరు వెళ్లే భారీ కాలువలు కావడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలు కురిసి వరద నీరు పారే సమయంలో ఇప్పటికే నగరంలోని ప్రధాన రహదారులన్నీ మునిగిపోతున్నాయి. ఇలాంటి ఆక్రమణల వల్ల ఆ ముప్పు ఇంకా పెరిగే అవకాశం ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆక్రమణ మురుగుకాలువకే పరిమితం కాకుండా, దాని ముందు ఉన్న రోడ్డును సైతం కలిపి నిర్మాణాలు చేపడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.



షెడ్ల నిర్మాణానికి కాలువపై ఏర్పాటు చేసిన ఇనుప గడ్డర్లు

ఆక్రమణలకు అడ్డాగా ఊరచెరువు

నగరంలోని దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్‌లో ఇటీవల హడావుడిగా షెడ్లు వెలిశాయి. అడ్డుకోవాల్సిన కార్పొరేషన్ అధికారులు వైసీపీ నేతల నుంచి వస్తున్న ఒత్తిళ్లతో ఆవైపు రాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఊరచెరువులో ఆక్రమణలు జరగ్గా, అధికారులు కాస్తోకూస్తో స్పందించేవారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇప్పుడు మునిసిపల్ పాలన అంతా కార్పొరేటర్ల కనుసన్నల్లోనే నడుస్తున్నదని స్వయంగా కార్పొరేషన్ ఉద్యోగులే చెబుతున్నారు. అసలు కార్పొరేషన్‌లో ఏం జరుగుతుందో కూడా అర్థంకావడం లేదని, ఎవరి పని వారు చేసుకునే పరిస్థితులు ఎప్పుడో పోయాయని వాపోతున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించకుంటే ఖాళీస్థలాలు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



నేటి నుంచి పొగాకు కొనుగోళ్లు

- ఒంగోలు-1, కొండపిలలో తొలిదశ వేలం
- పాల్గొననున్న బోర్డు చైర్మన్, ఈడీ
- గతం కన్నా సాగు, పంట ఉత్పత్తి అధికం
- భారీగా పెరిగిన పెట్టుబడి ఖర్చులు
- కిలో రూ.250 ప్రారంభ ధర కోరుతున్న రైతులు

ఒంగోలు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రస్తుత సీజన్ పొగాకు కొనుగోళ్లు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. మొత్తం మూడు విడతలుగా ఈ ఏడాది చేపట్టనుండగా తొలిదశలో జిల్లాలోని ఒంగోలు-1, కొండపి కేంద్రాల్లో వేలం మొదలవుతోంది. అందుకు అవసరమైన ఏర్పాట్లను బోర్డు అధికారులు పూర్తిచేశారు. రెండేళ్లుగా పొగాకు మార్కెట్ బాగానే ఉండి రైతులు కాస్తంత లాభాలు పొందినప్పటికీ ప్రస్తుత సీజన్‌లో పెరిగిన ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా ధరలు పెంచి ఇస్తే తప్ప భవిష్యత్ పంట సాగుకు భరోసా ఉండదన్న అభిప్రాయం రైతుల్లో వ్యక్తమవుతోంది. ప్రతి ఐదేళ్లలో మూడేళ్లు తీవ్రఒడుదొడుకులు ఎదుర్కొనే పొగాకు మార్కెట్ వరుసగా గత రెండేళ్లు మంచి డిమాండ్‌తో సాగింది. పంట ఉత్పత్తి చేయగలిగిన రైతులకు లాభాలను తెచ్చిపెట్టింది. గతేడాది రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా ధరలు లభించి బ్యారన్‌కు సగటున రెండు నుంచి మూడు లక్షల రూపాయల వరకూ మిగిలింది.

ఈ ఏడాది భారీగా పంట సాగు

ప్రస్తుత ఏడాది (2023-24) కూడా రాష్ట్రంలో 142 మిలియన్ కిలోల పంట ఉత్పత్తికి బోర్డు అనుమతించింది. దక్షిణాది వరకు చూస్తే రెండు రీజియన్లలో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో 11 వేలం కేంద్రాలు ఉండగా 57,100 హెక్టార్ల విస్తీర్ణంలో పంట సాగుకు, 88.68 మిలియన్ కిలోల పంట ఉత్పత్తికి పొగాకు బోర్డు అనుమతి ఇచ్చింది. అయితే గత రెండేళ్ల నుంచి మార్కెట్ సానుకూలంగా ఉండి లాభాలు రావడం, ఇతర పలు పంటలు ఆశాజనకంగా లేకపోవడం, వాతావరణ పరిస్థితుల్లో మార్పులు ఇలా అనేక కారణాలతో పంట సాగు భారీగా పెరిగి తదనుగుణంగా ఉత్పత్తి కూడా అధికమైంది. బోర్డు లెక్కల ప్రకారం దాదాపు 72,100 హెక్టార్లలో పంట సాగు కాగా సుమారు 135 నుంచి 137 మిలియన్ కిలోల పంట ఉత్పత్తి కావచ్చని అంచనా. ఇది పొగాకు మార్కెట్‌కు తీవ్ర ప్రతికూల అంశం కాగా ఉత్పత్తి ఖర్చులు మరింతగా పెరిగాయి. ప్రధానంగా భూముల కౌలు, బ్యారన్ అద్దెలు, కూలీల వేతనాలు ఇతరత్రా అన్ని ఖర్చులు అధికమయ్యాయి. ఒక్కో బ్యారన్‌కు గతంలో సగటున రూ.5లక్షల వరకు అవుతుండగా ప్రస్తుత ఏడాది అది రూ.7లక్షలకు పైమాటగానే చెప్తున్నారు.

ప్రారంభ ధరపైనే ఆశలు

ఈనేపథ్యంలో రాష్ట్రంలో తొలివిడతగా ఎస్‌బీఎస్ రీజియన్‌లోని ఒంగోలు-1, కొండపి కేంద్రాల్లో గురువారం నుంచి పొగాకు వేలం ప్రారంభించాలని బోర్డు అధికారులు నిర్ణయించారు. తదనుగుణంగా ఏర్పాట్లు కూడా చేశారు. ఒంగోలు-1 కేంద్రంలో గురువారం ఉదయం బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు, కొండపిలో బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్‌కుమార్ ప్రారంభించనున్నారు. ఒంగోలులో ఏర్పాట్లను ఆర్ఎం లక్ష్మణరావు బుధవారం పరిశీలించారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ధరలు బాగానే ఉంటాయన్న అభిప్రాయం ఉన్నప్పటికీ పెరిగిన ఉత్పత్తి వ్యయం, ప్రతికూల పరిస్థితుల్లో పంట సాగు అంశాలను పరిగణనలోకి తీసుకొని ధరలు మరింతగా పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గతేడాది దక్షిణాదిలో ఫిబ్రవరి 24నుంచి వేలం ప్రక్రియ ప్రారంభం కాగా తొలిరోజు కిలో రూ.200 ప్రారంభ ధర పలుకగా సగటున సీజన్ మొత్తం కిలో రూ.218.34 లభించింది. కాగా ఈ ఏడాది తొలిరోజున కిలో రూ.250 ధర ఇవ్వాలని, అలాగే సీజన్ మొత్తంగా కిలో రూ.260 సగటు ధర లభించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



మాక్ వేలంలో భాగంగా హ్యాండ్ సెట్స్‌ను పరిశీలిస్తున్న బోర్డు ఆర్ఎం



ఊళ్లపాలెం ప్రధాన కూడలిలో మంత్రి సురేష్ మాట్లాడుతున్న సమయంలో పలుచగా ఉన్న ప్రజలు

'పల్లెపల్లెకూ సురేష్' ఫ్లాప్!

- ప్రజల నుంచి స్పందన కరువు
- ఐదేళ్లలో ఏం అభివృద్ధి చేశారని నిలదీత
- ఊళ్లపాలెంలో పేలవంగా కార్యక్రమం
- ముఖంచాటేసిన ముఖ్యనేతలు


సింగరాయకొండ, ఫిబ్రవరి 28 : రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొండపి నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్ మండలంలో నిర్వహిస్తున్న పల్లెపల్లెకూ సురేష్ కార్యక్రమం పేలవంగా సాగుతోంది. ఆయన ఉదయం నుంచి రాత్రి వరకూ గ్రామాల్లో పర్యటిస్తున్నా ప్రజల నుంచి కనీస స్పందన కరువైంది. తటస్థులు హాజరుకాకపోవడం అటుంచి సొంత పార్టీ నేతలు సైతం ముఖం చాటేస్తున్నారు. ద్వితీయ శ్రేణి నాయకుల హాజరు కూడా అంతంతమాత్రంగానే ఉంది. సురేష్ నిర్వహించే సభలు, సమావేశాలకు మండలంలో మెజారిటీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు దూరంగా ఉంటున్నారు.

సమస్యల ఏకరువు

మంత్రి సురేష్ ఇప్పటికే మండలంలోని పాకల, కనుమళ్ల, శానంపూడి, పాతసింగరాయకొండ పంచాయతీల్లో పల్లెపల్లెకు కార్యక్రమం పేరిట పర్యటించారు. ఆ సమయంలో ఆయా గ్రామాల్లో వివిధ వర్గాల ప్రజలు సమస్యలపై నిలదీశారు. మౌలిక వసతులు లేవంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పాతసింగరాయకొండ ఎస్సీ కాలనీకు వెళ్లిన సురేష్‌కు చేదుఅనుభవం ఎదురైంది. కాలనీలో తాగునీటి సమస్య జఠిలంగా ఉందని, పారిశుధ్యం అధ్వానంగా తయారైనా వైసీపీ పాలనలో పట్టించుకున్న దిక్కులేరని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఊళ్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టాల పేరిట నివాసయోగ్యంకాని ఇళ్ల స్థలాలను అధికారులు కేటాయించారని లబ్ధిదారులు మొరపెట్టుకున్నారు. ఊళ్లపాలెం పంచాయతీ పరిధి చలివేంద్ర దిబ్బ ఎస్సీ కాలనీలో మహిళలు.. ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం తమ కాలనీకి ఏమి మేలు చేసిందని ప్రశ్నించారు. మంత్రి గ్రామానికి వచ్చినా వైసీపీ నాయకులు, కార్యకర్తలు పట్టుమని 50 మంది కూడా హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది. సురేష్‌ను అనుసరించే కాన్వాయ్, అధికారుల హడావుడి తప్ప గ్రామస్థులు పెద్దగా బయటకు రాలేదు. గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్యనాయకులైన పాకనాటి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ పీవీరెడ్డి మంత్రి కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. వైసీపీ కేడర్ కూడా మంత్రి వైపు తొంగిచూడకపోవడంతో గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం అట్టర్‌ఫ్లాప్ అయ్యిందని సొంత పార్టీ నేతలు, కార్యకర్తలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట | ఇన్‌చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

ఒంగోలు (కలెక్టరేట్), ఫిబ్రవరి 28 : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. రైతుల ఖాతాల్లో భరోసా, పీఎం కిసాన్ నగదుతోపాటు వడ్డీ రాయితీ నగదును బుధవారం సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకం కింద ఈఏడాది మూడో విడతగా రూ.2వేల చొప్పున 2,95,585మంది రైతుల ఖాతాల్లో రూ.59.67 కోట్లను, నాల్గో ఏడాది సున్నా వడ్డీ పంట రుణాల కింద రబీ 2021-22, ఖరీఫ్ 2022కు సంబంధించి రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన 39,263 మంది రైతులకు రూ.11.01 కోట్లు వడ్డీ రాయితీ సొమ్మును వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, డీఏవో ఎస్.శ్రీనివాసరావు, ఏపీఎంఐపీ పీడీ రమణ తదితరులు ఉన్నారు.



రైతులకు నమూనా చెక్కును అందజేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

మాగుంట కోసం పట్టుబట్టా...

కానీ సర్దుకుపోవాల్సి వచ్చింది..!

ఆయన లాగా బయటకు వెళ్లలేను కదా..

పార్టీకి ద్రోహం చేసే నైజం నాకు లేదు ● ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 28 : " ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఒంగోలు నుంచి పోటీ చేయించాలని చాలా పట్టుపట్టాను.. అది సాధ్యం కాలేదు. అందువల్ల నేను సర్దుకు పోవాల్సి వస్తోంది. ఆయన వైసీపీకి రాజీనామా చేశారు. మాగుంటతో పాటు నేను బయటకు వెళ్ళలేను కదా." అని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏపీఎన్‌జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్‌జీవో కళ్యాణ మండపం ప్రారంభోత్సవం అనంతరం అక్కడ జరిగిన సభలో బాలినేని మాట్లాడారు. మాగుంట పార్టీకి రాజీనామా చేసిన తర్వాత కూడా ఆయనతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారని అంటున్నారని, తనకు చిత్తశుద్ధి ఉందని, ఆ మేరకే రాజకీయాలు చేస్తానని తెలిపారు. రాజకీయాల్లో చిన్న తప్పు చేసినా సరిదిద్దుకోవానికి సంవత్సరాలు పడుతుందని దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి చెప్పిన మాటలు ఇప్పటికీ గుర్తున్నాయన్నారు. పార్టీకి ద్రోహం చేసే వ్యక్తిని తాను కాదన్నారు. ఈ ఎన్నికలే నా చివరి పోటీ అని, తాను సీఎంను ఏమైనా కావాలని అడిగితే బాలినేని అలిగారని అంటారని, తాను అలా చేస్తానని, ప్రజల సమస్యలు పరిష్కారించుకోవడానికే కదా అని ఆయన ప్రశ్నించారు. పేదలకు ఇళ్ళ పట్టాల కోసమే తాను సీఎంను అడిగానని, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి చెప్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి ఉద్యోగుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తారని తెలిపారు. ఉద్యోగులు తనకు అండగా నిలువాలని కోరారు. ఉద్యోగ విరమణ చేయనున్న ఎన్‌జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావుకు సముచిత స్థానం కల్పించే విధంగా జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని బాలినేని పేర్కొన్నారు.

బాబురాజేంద్రప్రసాద్‌కు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న సిబ్బంది, పాఠకులు

ఒంగోలు(కల్చరల్), ఫిబ్రవరి 28: దేశ తొలి రాష్ట్రపతి బాబురా జేంద్రప్రసాద్ వర్ధంతిని ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది, పాఠకులు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామంలో అతి సామాన్య కుటుంబంలో జన్మించిన బాబురాజేంద్రప్రసాద్ కృషి, పట్టుదలతో దేశానికి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన ప్రముఖ అర్చకులు ముప్పాళ్ల రాంబాబు, కూరపాటి షణ్ముఖ శ్రీనివాసరావులు బాబురాజేంద్రప్రసాద్, నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌ల చిత్రపటాలను గ్రంథాలయానికి బహూకరించారు. కార్యక్రమంలో ఉపగ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, నున్నా అంజనేయులు, సిబ్బంది కె.సంపూర్ణమ్మ, టి.కృష్ణవేణి, స్మైలీ, ఎం.శ్రీనివాసులు, జి.శాంసన్, వై.మృదుల్‌కుమార్ పాల్గొన్నారు.



వెలిగొండ సొరంగాల పరిశీలన

పెద్ద దోర్నాల, ఫిబ్రవరి 28 : కొత్తూరు వద్ద నిర్మించిన పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలోని కీలక భాగాలైన రెండు సొరంగాలను సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఎస్పీ బాల సుందరం బుధవారం పరిశీలించారు. వచ్చే నెల మొదటి వారంలో ప్రాజెక్టను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో ప్రాజెక్టు వద్ద ఇటీవల నిర్మించిన పైలాన్, హెలిప్యాడ్ స్థలాన్ని వారు పరిశీలించారు. వారి వెంట తహసీల్దార్ హమీద్, ఆర్ఐ నాగేశ్వరరావు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి AJC ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం ప్రతిరోజు క్లాసిఫైడ్స్

WANTED

■ ఒంగోలు ఇంజన్ ఆయిల్ లూబ్రికెంట్స్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. గుంటూరు రోడ్, V.Grand ఎదురుగా, సెల్: 8500084544

AJO-151223

ఇంటి ఋణాలు

■ రేకుల ఇల్లు / పెంకుల ఇల్లు / స్లాబ్ ఇల్లు / వ్యవసాయ భూముల / ఖాళీ స్థలాలు / OTS పట్టాలు / మనుష్య ఇల్లు / కట్టిన ఇల్లు / మీ॥ వాటికి తక్కువ వడ్డీకి ఇప్పించబడును. 18సం॥ సర్వీస్ ఇస్తున్నాం. సంప్ర॥ 9502466253

AJO-151034

WANTED

■ బాష ఆర్కిటెక్స్, SBMC, ఒంగోలు ఆఫీసు నందు బిల్డింగ్ ప్లాన్స్ గీయటకు ఆటోక్యాడ్ నందు అనుభవంగల ITI లేక డిప్లమో, సివిల్ చదివిన లేడీ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్: 7702244786, 8019170937

AJO-170497

అమ్మబడును

■ పెద్దాపు జిల్లా, కందుకూరు టౌన్‌లో 30 గదుల స్థలం కొన్నవారికి 60 గదుల స్థలం కార్ పార్కింగ్‌కు ఫ్రీగా ఇవ్వబడును. కోటారెడ్డినగర్ దగ్గరలో 40 గదుల ఇంటి స్థలం గ॥ 75,000/-, తొందరలో పీ పెట్టుబడి రెట్టింపు అవ్వును. సెల్: 9704250705.

AJO-183681

వెంటనే కావలెను

■ ఒంగోలులో ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవంగల మేనేజర్, స్టీవార్డ్స్, కెప్టెన్ జంట్స్ & లేడీస్ కావలెను. సంప్ర॥ 9985095888, 9989176999.

AJO-170496

WANTED

■ ఒమేగా హాస్పిటల్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనము. జీతం: 20K Ph: 8977639662, 8977639663

AJH-14152

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, ఉద్యోగ, వ్యాపార, బహిరంగ ప్రకటనలు, అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, వర్థంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥

ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888

చీమకుర్తి : 96525 55752

చీరాల : 99859 21376

మార్కాపురం : 99859 21358

కందుకూరు : 97036 18697

కనిగిరి : 99854 11483

గిద్దలూరు : 99859 21358

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్ర॥

Asst-Cir-Manager. 9985411484

వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

టీడీపీ నియోజవర్గ ఇన్‌చార్జి బీఎన్ పిలుపు ● 20 ముస్లిం కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక


బీఎన్ సమక్షంలో తెలుగుదేశంలోకి చేరిన వైసీపీ కార్యకర్తలు

సంతనూతలపాడు, ఫిబ్రవరి 28: వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని టీడీపీ నియోజవర్గ ఇన్‌చార్జి బీఎన్.విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. వైసీపీ నాయకులు నియంతల్లాగా మారి అందిన కాడికి దోచుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇటువంటి పాలన తన రాజకీయ జీవితంలో చూడలేదని ఆరోపించారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో మైనంపాడుకు చెందిన 20 ముస్లిం కుటుంబాల వారు వైసీపీ వీడి విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారందరికీ బీఎన్ తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ అధినేత లాగే నాయకులు కూడా నియంతల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఎన్.విజయ్‌కుమార్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందేందుకు కృషి చేస్తామని, చంద్రబాబును తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధక్షుడు మద్దినేని హరిబాబు, నాయకులు ఆళ్ల బ్రహ్మయ్య, ఎ.నాగరాజు, కరిముల్లా, మస్తాన్‌వలి, నాయబ్‌రసూల్, కాలేషా, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి నివాళి

గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన టీడీపీ కార్యకర్త సర్వేపల్లి దానియేలు బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా బీఎన్ ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ఆయన వెంట మద్దినేని హరిబాబు ఉన్నారు.

ఏపీఎన్‌జీవో సంఘం భవనం ప్రారంభం

● హాజరైన ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట


భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట తదితరులు

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 28 : ఆంధ్రప్రదేశ్ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి గురువారం ప్రారంభించారు. నూతన భవనాన్ని ప్రారంభించేందుకు వచ్చిన వారికి ఎన్‌జీవో సంఘ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట, ఎన్‌జీవో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, కె.శివారెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఎస్.చంద్రశేఖర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం భవనంలోని పలు బ్లాకులను అతిథులు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో బాలినేని మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాగుంట మాట్లాడుతూ ఎన్‌జీవో భవన్‌కు మాగుంట కుటుంబం అందించిన సహాయ సహకారాలను వివరించారు. తాము ఎప్పుడు ఉద్యోగుల సంక్షేమం కోసం ముందుంటామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు కూచిపూడి శరత్‌బాబు అధ్యక్షతన జరిగిన సభలో మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, రోజ్‌కుమార్, తోట శ్రీను, ప్రసన్న, విజయ్, మంజేష్, షరీఫ్, వీరయ్య, సునీల్, నాగరాజు, కోటేశ్వరమ్మ, మాధవి, సంఘ నాయకులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల జీతాలను చెల్లించాలి

యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సర్దార్



సమావేశంలో మాట్లాడుతున్న సర్దార్

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 28: మునిసిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌డీ.సర్దార్ డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్యలింగంభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. 17 రోజుల పాటు సమ్మె చేసినా చర్చల పేరుతో కాలయాపన చేసి సమస్యలు పరిష్కరించకుండా, జీవో విడుదల చేయకుండా ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. పెరిగిన ఒంగోలు నగర జనాభాకు అనుగుణంగా మునిసిపల్ కార్మికుల సంఖ్య పెంచాలని, కొవిడ్ కార్మికులను ఆప్కాస్‌లో కలిపి కనీస వేతనం అమలు చేయాలన్నారు. కార్మికుడు రిటైర్డ్‌మెంట్ సందర్భంగా రూ.5లక్షలు ఇవ్వాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలని, కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పీవీఆర్.చౌదరి, ఎద్దు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ దినోత్సవం


ఒంగోలులో విలియమ్స్ హోవే విగ్రహానికి నివాళులర్పిస్తున్న దర్జీలు


ఉప్పుగుండూరులో..

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 28 : ఒంగోలు నగర టైలర్స్ అసోసియేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తకూరగాయల మార్కెట్ వద్ద ఉన్న కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే, టైలర్స్ నిర్మాణ సృష్టికర్త కే ఎం.స్వామి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విక్కి నాగేశ్వరరావు, ఎస్‌కే.హుస్సేన్, ఎస్‌కే.మస్తాన్, ఎస్‌కే.సుభాని, ఖాసీం, శ్రీకాంత్, సుభాషిణి, దుర్గా సుజాత, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుగుండూరులో..

నాగులుప్పలపాడు: ఉప్పుగుండూరులో బొడ్డురాయి సెంటరులో బుధవారం దర్జీల దినోత్సం ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్స్‌హోవే, కేఎం.స్వామి చిత్రపటాలకు టైలర్స్ అసోసియోషన్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పేరాల చెన్నకేశవులు, టైలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరు వెంకటేశ్వర్లు, నాయకులు షేక్.సలాం, ఎ.నాగేశ్వరరావు, తెలగతోటి సామ్యేలు, దర్జీలు పాల్గొన్నారు.

టంగుటూరులో..

టంగుటూరు: టైలర్స్ డే వేడుకలు మండల కేంద్రమైన టంగుటూరులో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా టైలర్లు కొండపి రోడ్డులోని వెంకటేశ్వర థియేటర్ ఎదుట జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. టైలర్స్ జిందాబాద్, టైలర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా టైలర్స్ సంఘ మండల, పట్టణ అధ్యక్షులు సుబ్బారావు, శరత్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం దర్జీలకు ప్రత్యేకంగా పథకాలు అమలు చేయాలని, బ్యాంకు రుణం ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ పట్టణ ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి మస్తాన్ పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి : టైలర్స్‌డే వేడుకలను బుధవారం చీమకుర్తి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. దర్జీలు ర్యాలీని నిర్వహించి బస్టాండ్‌సెంటర్‌లో కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేశారు. జెండా ఎగువేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, అసోసియేషన్ నాయకులు పఠాన్ అశ్వలి, కౌన్సిలర్ సోమా శేషాద్రి, శ్రీనివాసరావు, బాలు, శివ, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.


చీమకుర్తిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న టైలర్లు

వైభవంగా దివ్యాంగుల వివాహం


నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు(కల్చరల్), ఫిబ్రవరి 28: దివ్యాంగులైన ఇద్దరు పెద్దమనసుతో ఒకటయ్యారు. వారికి ఒంగోలులోని సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచి వారి వివాహ అనంతర రిసెప్షన్‌ను బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిపించారు. స్థానిక కర్నూల్ రోడ్డు ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులు శివకుమార్, మహాలక్ష్మిల జంటను పలువురు ఆశీర్వదించారు. ప్రవాస భారతీయురాలు స్వర్ణలత కుమారుడు కట్టా అలెన్ బాబు కార్యనిర్వాహకులుగా వ్యవహరించిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మండవ మురళీకృష్ణ, ఆరెన్ త్యాగరాజు, మారెళ్ల సుబ్బారావు, నూకతోటి శరత్ బాబు, గొర్రెపాటి శ్రీనివాస రావు, షేక్ మహబూబ్, మండవ లావణ్య, కోచూరి శ్రీదేవి, చెరుకూరి ఆదిలక్ష్మి, తొట్టెంపూడి సుజాత, కొమ్మి రమణయ్య, రాజేశ్వరి తదితర ప్రముఖులు, వివిధ సేవాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ షహనాజ్, సర్దార్‌బాషా ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, అనంతరం విందు ఏర్పాటు చేశారు.

అవీ..ఇవీ..

నేటి నుంచి పొగాకు కొనుగోళ్లు

సంతనూతలపాడు/కొండపి, ఫిబ్రవరి 28: 2023-24 పొగాకు పంటకు సంబంధించి గురువారం నుంచి పేర్నమిట్ట సమీపంలోని ఒంగోలు పొగాకు వేలం కేంద్రం-1లో పొగాకు కొనుగోళ్లు ప్రారంభంకానున్నట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవికాంత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలం కేంద్రం పరిధిలో 3వేల26మంది రైతులు ఉండగా 2వేల717 బ్యారన్లు ఉన్నట్లు పేర్కొన్నారు. బోర్డు 5వేల706 హెక్టార్ల విస్తీర్ణంలో మాత్రమే పొగాకు పండించేందుకు అనుమతి ఇవ్వగా, రైతులు మాత్రం 8వేల575 హెక్టార్లలో సాగు చేశారన్నారు. 9.8 మిలియన్ కేజీల పొగాకు అనుమతించగా సుమారుగా 16 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే కొండపిలోని వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లు గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు కేంద్రం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. తొలిరోజు జువ్విగుంట గ్రామానికి చెందిన 18బేళ్లను అనుమతించామన్నారు. వేలంలో కంపెనీల ప్రతినిధులు, బోర్డు అధికారులు పాల్గొంటారని ఆయన వివరించారు.

ఒంగోలు రూరల్ సీఐగా అజయ్‌కుమార్

ఒంగోలు క్రైం, ఫిబ్రవరి 28: ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా టీఎక్స్‌అజయ్‌కుమార్ మంగళవారం రాత్రి బాధ్యతలు తీసుకున్నారు. అక్కడ పనిచేస్తున్న సీఐ రాజమోహన్‌ను రేంజి వీఆర్‌కు పంపిచారు. రాజమోహన్ ఒంగోలు రూరల్ సర్కిల్‌లో పనిచేయడానికి ఎన్నికల నిబంధనలు అడ్డంకిగా మారాయి. దీంతో ఆయన బదిలీ అనివార్యమైంది. ఈ మేరకు అజయ్‌కుమార్‌ని నియమించగా బాధ్యతలు తీసుకున్న ఆయన ఎస్పీ పరమేశ్వరరెడ్డిని కలిసి బొకే అందజేశారు.

కులాల మధ్య చిచ్చుపెడుతున్న జగన్ : బీజేపీ

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 28 : స్వార్థ ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని బీజేపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి వైసీ.యోగయ్య యాదవ్ మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కమిటీ ఇచ్చినపిలుపు మేరకు బుధవారం నగరంలోని గోరంట్ల కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, నెల్లూరు బస్టాండు, పెళ్ళూరులలో జరిగిన ప్రజాపోరు-2 సభలో ఆయన మాట్లాడారు. ఏదో ఒక విధంగా మరోసారి అధికారం దక్కించుకోనేందుకు అనేక కుట్రలు పన్నుతున్నారని, ప్రజానీకం వాటిని పటాపంచలు చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శెగ్గం శ్రీనివాసరావు, డి.శివాజీ, సీతారామయ్య రాయపాటి అజయ్, గుర్రం సత్యనారాయణ, బి.పద్మావతి, కోటేశ్వరి, పి.దామోదర్, ధనిశెట్టి రాము, దుర్గేష్, సుధాకర్, రాజేష్‌వర్మ, మిరియం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీటెట్‌కు 439 మంది హాజరు

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 28: ఒంగోలులోని రెండు పరీక్షా కేంద్రాల్లో బుధవారం జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(ఏపీటెట్)కు 439 మంది హాజరైనట్లు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కె.శివకుమార్ తెలిపారు. పరీక్షకు మొత్తం 480 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 41 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. రెండు సెషన్లలో పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు.

వరాహ లక్ష్మీనరసింహస్వామి హుండీల లెక్కింపు

సింగరాయకొండ, ఫిబ్రవరి 28 : మండలంలోని పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం స్వామివారి హుండీల ఆదాయాన్ని లెక్కించారు. గత ఏడాది అక్టోబరు 20నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 27వ తేదీ వరకూ రూ.2,52,648 ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పామర్తి మాధవరావు, ఈవో పి.కృష్ణవేణి, ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకట శేషాలక్ష్మీనరసింహాచార్యులు, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కొండపి, ఫిబ్రవరి 28 : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన మండలానికి చెందిన ఎస్.అరుణ, ఎం.వీరయ్య, జి.శివశంకర్, సీహెచ్.చంద్రశేఖరరావు, కె.హనుమంతరావులను ఎంఈవో-2 కె.సురేఖ బుధవారం సన్మానించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కొండపి, ఫిబ్రవరి 28 : ఇంటర్ పరీక్షలు శుక్రవారం నుంచి జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. కళాశాలలో చాణక్య జూనియర్ కళాశాల, కొండపి గురుకుల, కె.ఉప్పలపాడు కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులు 280 మంది, రెండో సంవత్సరం విద్యార్థులు 343 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదన్నారు. సమయం పూర్తయ్యే వరకు ఒక్కరిని కూడా పరీక్షా కేంద్రం నుంచి వెలుపలకు పంపమని స్పష్టం చేశారు.

పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల జైలు

ఒంగోలు క్రైం, ఫిబ్రవరి 28: పోక్సో కేసులో కొత్తపట్నం మండలానికి చెందిన ఎస్.ప్రదీప్‌కుమార్‌కు 10 సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.4వేల జరిమాన విధిస్తూ పోక్సో కోర్టు న్యాయాధికారి సోమశేఖర్ బుధవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. 2017ఆగస్టు20 న ప్రదీప్‌కుమార్ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతేగాకుండా బాలికను బెదిరించడంతో పాటుగా చెడుగా ప్రచారం చేశాడు. ఈమేరకు బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కొత్తపట్నం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి కోర్టులో చార్జీషీటు దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ యనమల వెంకటేశ్వర్లు తమ వాదనలు వినిపించారు. నిందుతుడు ప్రదీప్‌కుమార్‌పై నేరం రుజువు కావడంతో న్యాయాధికారి పదేళ్ల జైలు, రూ.4వేల జరిమానా విధించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం


శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ రవికుమార్, డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు

ఒంగోలు(రూరల్), ఫిబ్రవరి 28: రక్తదానం ప్రాణదానంతో సమానమని శ్రీహర్షిణి కళాశాలల చైర్మన్ గోరంట్ల రవికుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఒంగోలులోని శ్రీహర్షిణి కళాశాలలో బుధవారం మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ కళాశాల నుంచి 300 యూనిట్లు రక్తదానం చేస్తున్నట్లు చెప్పారు. డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం 100మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాది ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ వి.లక్ష్మీనారాయణ, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి, ఏవో శ్రీనివాసరావు, గిరీష్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు, రిమ్స్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తప్పుడు కేసులతో వేధింపులకు పాల్పడుతున్నారు..

● వైసీపీ 31వ డివిజన్ అధ్యక్షుడు శాంతిస్వరూప్

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 28 : కుటుంబ కలహాల నేపథ్యంలో తనపై అక్రమ కేసులు పెడుతూ మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నారని వైసీపీ 31వ డివిజన్ అధ్యక్షుడు జి.శాంతిస్వరూప్ ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాటాడుతూ గతంలో తాను ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్నారని తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. పోలీసుల విచారణ లో కూడా ఆ కేసును ఫాల్స్‌గా ధృవీకరించారని తెలిపారు. మరలా లోక్ అదాలత్‌లో కేసు వేయగా తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని కేసును కొట్టివేసిందన్నారు. గతంలో కాంట్రాక్టు పనులు చేశారని, ఆ సమయంలో తన వద్ద పనిచేసిన వ్యక్తుల ద్వారా మరలా ఇప్పుడు తప్పుడు కేసులు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తాను అధికార పార్టీలో ఉన్నా ఎలాంటి తప్పులు చేయలేదని, తనపై అక్రమంగా కేసులు పెడుతూ మానసికంగా ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎస్పీని కలిసిన హెల్ప్ సంస్థ పీడీ

ఒంగోలు క్రైం, ఫిబ్రవరి 28: హెల్ప్ స్వచంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీవీ.సాగర్ ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసిన ఆయన బాలల అక్రమ రవాణా, బాలల హక్కుల పరిరక్షణ కు తమ సంస్థ చేస్తున్న సేవలను వివరించారు.

మద్దిపాడు ఎస్సైగా మహేష్

ఒంగోలు క్రైం, ఫిబ్రవరి 28: మద్దిపాడు ఎస్సైగా వి.మహేష్‌కు అటాచ్‌మెంట్ ఇస్తూ ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి బుధవారం ఆదేశాలు ఇచ్చారు. అక్కడ పని చేస్తున్న శ్రీకాంత్‌ను ఒంగోలు టూటౌన్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం మహేష్ ఒంగోలు దిశ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్నారు. ఈక్రమంలో మద్దిపాడు బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీని గెలిపించాలి

● నగరంలో పార్టీ శ్రేణుల ఇంటింటి ప్రచారం

ఒంగోలు(కార్పొరేషన్), ఫిబ్రవరి 28: రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ఆ పార్టీ శ్రేణులు నగరంలోని డివిజన్‌లలో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ సూచనతో బుధవారం నగరంలోని 21వ డివిజన్ దారావారి తోటలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రజలతో మాట్లాడి, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. గడిచిన నాలుగున్నరేళ్లలో సామాన్యులు సంతోషంగా జీవించే పరిస్థితి లేదన్నారు. మరోసారి సైకో జగన్ ముఖ్యమంత్రి అయితే ప్రజలు రాష్ట్రాన్ని విడిచిపోయే పరిస్థితి ఉందన్నారు. ఒంగోలు నియోజకవర్గం దామచర్ల జనార్దన్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అభివృద్ధి చెందిందని తెలిపారు. ఒక్కచాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అన్నీ వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజలు ఆదరించి, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వారు కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, ఒంగోలు ఎమ్మెల్యేగా దామచర్లను గెలిపించాలని పిలుపునిచ్చారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారని, టీడీపీ అధికారంలోకి రాగానే అన్నీ పథకాలు పునరిద్ధరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, ఒంగోలు పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలు ఎల్టీ భవానీ, క్లస్టర్‌ఇన్‌చార్జి జె.కృష్ణ, ఒంగోలు నగర కమిటీ కార్యదర్శి మురళీకష్ణ, డివిజన్ అధ్యక్షులు బాబూరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగునాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు ఆధ్వర్యంలో 35వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం బాగుడాలంటే బాబూ సీఎం కావాలని వారు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో హరికృష్ణ, వెంకటేశ్వర్లు, వాసుబాబు, వెంకట్రావు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న శ్రేణులు

సమాజ సేవకు అండగా ఉంటా

● ఎంపీ మాగుంట


ట్రై సైకిల్‌ను అందిస్తున్న ఎంపీ మాగుంట

ఒంగోలు(కల్చరల్), ఫిబ్రవరి 28: తాను ఎప్పుడూ సమాజసేవ చేసే వారికి అండగా ఉంటానని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సంతపేటలోని శివం ఫౌండేషన్ అనాధ శరణాలయానికి విచ్చేశారు. ముందుగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో అయనకు ఘనస్వాగతం పలుకగా వెంకయ్యస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన దివంగత మాగుంట సుబ్బరామి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శరణాలయంలోని అనాథలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అలాగే శామ్యూల్ అనే దివ్యాంగుడికి మూడు చక్రాల సైకిల్‌ను చేసిన మాగుంట అందజేశారు. నిత్యం వందలమందికి అన్నదాన కార్యక్రమాన్ని చేస్తున్న శివం ఫౌండేషన్ కార్యవర్గాన్ని అభినందించారు. అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు ఎంపీ మాగుంటను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధుబాబు, తెలుగు మహిళ కార్యదర్శి మండవ లావణ్య, చెరుకూరి లక్ష్మి, వడ్డెంపూడి సుజాతారావు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మద్దాలికి జాతీయ కళారత్న పురస్కారం


మాధవరావును సన్మానిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు(కల్చరల్), ఫిబ్రవరి 28: శ్రీఅభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాలి మాధవ రావును హైదరాబాదుకు చెందిన ఎల్‌సీఈఎస్ ఫౌండేషన్ తరఫున డాక్టర్ సి.నారాయణ రెడ్డి జాతీయ కళారత్న స్ఫూర్తి సేవా పురస్కారం ఆదేవిధంగా కొణిజేటి రోశయ్య అంతర్జాతీయ జీవన సాఫల్య పురస్కారంతో ఘనంగా సన్మానించారు. కరవది వివేకానంద విద్యాసంస్థల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు డాక్టర్ నాగరాజు, విద్యావేత్త కొలకలూరి రవిబాబు, లిటిల్ ఛాంప్స్ అకాడమీ అధ్యక్షుడు కె.బుచ్చేశ్వరరావు, వివేకానంద విద్యావిహార్ కరస్పాండెంట్ ప్రదీప్ శివసాయి పురస్కారాలను మాధవరావుకు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా సామాజిక సేవ, కళారంగాలలో మాధవరావు చేస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. మాధవరావుకు పురస్కారాలు లభించటం పట్ల పలు కళా సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

ఎస్ఎన్‌పాడు మాదిగలకు కేటాయించాలి


సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 28 : సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని పలువురు కోరారు. ఒంగోలులోని పేర్నమిట్ట రోడ్డులోని ఆల్లూరి బాబు భవనంలో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన మాదిగ సంఘాల నాయకులు సమావేశమయ్యారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీకి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం నిరంతరం పాటు పడిన మాదిగ కులానికి చెందిన ఏపీ కార్మిక సంక్షేమ మండల బోర్డు డైరెక్టర్ పి.కోటేశ్వరరావుకు సంతనూతలపాడు అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. త్వరలో భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జడా ఇమ్మానియేలు రాజు, పల్లె రాజర్, చిలక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం


నారాయణ స్కూలులో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న సీఐ భక్తవత్సలరెడ్డి


మంగమూరులో బహుమతులను అందుకున్న విద్యార్థులు


సింగరాయకొండలో సీవీ.రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఒంగోలు(కల్చరల్), ఫిబ్రవరి 28: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక మాంటిస్సోరి పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సెమినార్, పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్, వ్యాసరచన, షార్ట్ వీడియో మేకింగ్, సైన్స్ క్విజ్ వంటి పలు అంశాలలో పోటీలు నిర్వహించారు. అనంతరం కరస్పాండెంట్ పి.శబరినాథ్ ప్రదర్శనను ప్రారంభించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో అనుజ, నరసయ్య, స్నేహ, రవీంద్ర, శిల్పా, బీన్సీ ఆశిషా, జోత్స్న, ప్రిన్సిపాల్ నూరుద్దీన్, వైస్‌ప్రిన్సిపాల్ నరేష్‌బాబు పాల్గొన్నారు.

నారాయణసీవో అండ్ ఒలంపియాడ్ స్కూలులో..

ఒంగోలు(కలెక్టరేట్): స్థానిక లాయర్‌పేటలోని నారాయణసీవో అండ్ ఒలంపియాడ్ స్కూలులో బుధవారం సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సీఐ భక్తవత్సలరెడ్డి, డీసీఆర్‌బీ సీఐ భీమానాయక్ పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను ప్రిన్సిపాల్ సయ్యద్‌నాగూర్‌వలి వివరించారు. కార్యక్రమంలో ఏజీఎం పెద్దిరెడ్డి, డీజీఎం సీహెచ్.శ్రీనివాసులు, కో ఆర్డినేటర్ శరత్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య టెక్నోలో..

స్థానిక లాయర్‌పేటలోని శ్రీ చైతన్య టెక్నో స్కూలులో సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్య నిపుణులు కె.సౌజన్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్ఐ అనిల్‌కుమార్, చైతన్య టెక్నో స్కూలు ప్రిన్సిపాల్ జోసెఫ్ తంబి, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ సువర్ణ, డీన్ బాలసుబ్రహ్మణ్యం, వైస్ ప్రిన్సిపాల్ శివపార్వతి, ప్రైమరీ స్కూలు ఇన్‌చార్జి రజనీకుమారి, ప్రీప్రైమరీ ఇన్‌చార్జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


శ్రీచైతన్య టెక్నో స్కూలులో ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మహిళా కళాశాలలో...

ఒంగోలు(విద్య): స్థానిక ప్రభుత్వమహిళా కళాశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రముఖ శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సైన్స్ అధ్యాపకులు పాల్గొన్నారు.

మంగమూరులో..

సంతనూతలపాడు: మండలపరిధిలోని మంగమూరు జెడ్పీహైస్కూల్లో ఆఫ్ కాస్ట్ విజయవాడ వారి సహకారంతో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం బి.సుధాకరరావు మాట్లాడుతూ విద్యార్థులు భావితర శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. సైన్సుకు సంబంధించిన పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగరాయకొండలో..

సింగరాయకొండ: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత సర్ సీవీరామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయిని కె.మహాలక్ష్మి, ఉపాధ్యాయులు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులకు విజ్ఞాన శాస్త్రం ప్రాముఖ్యత గురించి వివరించారు. తదుపరి నిర్వహించిన చిత్రలేఖన పోటీలు, సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శనలో విద్యార్థినులు ఉత్సాహం పాల్గొన్నారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు రాజ్యలక్ష్మి, సులోచన, గౌరి, భారతి పాల్గొన్నారు.

పెట్లూరులో..

కొండపి: మానవ ప్రగతికి సైన్స్ ఎంతో దోహదపడుతున్నదని ఎంఈవో-1 పి.రామారావు అన్నారు. నేషనల్ సైన్స్‌డే సందర్భంగా బుధవారం పెట్లూరులోని శ్రీసహజానంద హైస్కూల్‌లో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అడ్డాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బడుగుల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

● నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్


ప్రచారం నిర్వహిస్తున్న విజయ్‌కుమార్

చీమకుర్తి, ఫిబ్రవరి 28: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే టీడీపీ, జనసేన కూటమి ధ్యేయమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్.విజయ్‌కుమార్ తెలిపారు. చీమకుర్తి పట్టణంలోని గాంధీనగర్, రామ్‌రాజీవ్‌నగర్‌లో బుధవారం సాయంత్రం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌కి మహిళలు, యువకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను అందచేశారు. వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, ఉన్నం సుబ్బారావు, భువనగిరి వెంకాయమ్మ, అవనిగడ్డ శేషయ్య, కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, జనసేన నాయకులు పల్లపు శివ ప్రసాద్, తాతినేని శ్రీరాం, దరిమడుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి నివాళి

నాగులుప్పలపాడు: నాగులుప్పలపాడు మండలం ఎం.ముప్పాళ్ళలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకుడు మండవ మల్లిఖార్జున దశదిన కర్మ జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎస్.విజయ్‌కుమార్ హాజరై మల్లిఖార్జున చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా చవటపాలెంలో మృతిచెందిన కాట్రగడ్డ సుబ్బారావు దశదినకర్మలో బీఎస్ పాల్గొని కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మట్టిగుంటలో అనారోగ్యంతో మృతి చెందిన పాస్టర్ యాదాల కృపారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్‌కుమార్, నాయకులు గుమ్మడి సాయిబాబు, కాకర్ల లక్ష్మీవరప్రసాద్, కొమ్మినేని రమేష్, మండవ వెంకటేశ్వర్లు, కనగాల శ్రీనివాసరావు, జెట్టి వెంకటస్వామి పాల్గొన్నారు.

అవి రేసు కుక్కల కాలి ముద్రలు!

సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మొద్దు

డిప్యూటీ ఫారెస్టు రేంజి ఆఫీసర్ ప్రసాద్‌రెడ్డి


గన్నేపల్లి పొలాల్లో తిరిగిన రేసుకుక్క పాదముద్రలు

కంభం, ఫిబ్రవరి 28 : నల్లమల ఫారెస్టు సమీపంలోని అర్ధవీడు మండలం గన్నేపల్లి వ్యవసాయ పొలాల్లో రైతులకు కనిపించినవి రేసుకుక్క, దాని పిల్లలు అని మార్కాపురం డిప్యూటీ ఫారెస్టు రేంజి ఆఫీసర్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. చిరుతపులి, పెద్దపులులు కాదన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోషల్‌మీడియా గన్నేపల్లి వ్యవసాయ పొలల్లో పెద్దపులి సంచారం అనే వార్త హల్‌చల్ అవుతుందని, అది వాస్తవం కాదని తెలిపారు. మూడు రోజులక్రితం రైతుకు కనిపించింది రేసుకుక్క, దాని పిల్లలని తెలిపారు. సిబ్బంది ఆ రైతు పొలాలను పరిశీలించగా రేసుకుక్కకు చెందిన పాదముద్రలుగా గుర్తించామన్నారు. పిల్లిజాతికి చెందిన చిరుతపల్లి, పెద్దపులి జంతువుల పాదముద్రలు మాత్రమే కనిపిస్తాయి గాని గోళ్ల ముందుకు రావన్నారు. వదంతులను రైతులు, ప్రజలు నమ్మవద్దని తెలిపారు.

రథోత్సవానికి పటిష్ట బందోబస్తు

తర్లుపాడు, ఫిబ్రవరి 28: తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం జరగనున్న రథోత్సవ కార్యక్రమానికి పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు పొదిలి సీఐ డి.మల్లికార్జునరావు తెలిపారు. ముందుగా రథాన్ని పరిశీలించి మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయించుకోవాలని ఆలయ ధర్మకర్త జవాజి విజయ్‌భాస్కర్‌కు సూచించారు. రథం తిరుగే పురవీధులను సీఐ పరిశీలించారు. ఎక్కడా ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సుధాకర్‌బాబును ఆదేశించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి రథం మీదకు అనుమతి ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తామని కమిటీ సభ్యులందరూ సహకరించాలని సూచించారు.

మత్స్య సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం

ఒంగోలు(రూరల్), ఫిబ్రవరి 28: ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల మత్స్య సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సంఘ నూతన మండలాధ్యక్షుడిగా కారాని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా బూరగడ్డ కోటిలింగం, కార్యదర్శిగా చాపల దుర్గమ్మ, కార్యవర్గ సభ్యులుగా చాపల బాలచంద్రరావు, మాకనబోయిన పోతురాజు, శింగోలు బ్రహ్మయ్య, రావూరి రాఘవులు, దండుప్రోలు కొండయ్య, కొక్కిలగడ్డ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా మత్స్యశాఖ అధికారి ఎస్‌వీ.సాయివర్షిణి వ్యవహరించారు.


నియామకపత్రాన్ని అందుకుంటున్న కమిటీ సభ్యులు

JAN SHIKSHAN SANSTHAN
ONGOLE, Prakasam District, Andhra Pradesh
(Sponsored By Ministry Of Skill Development & Entrepreneurship, Govt. of India)
Skill India

REQUIRED DIRECTOR

We are a leading voluntary agency of MSDE, Govt. of India. We provide Skill Development training in non-formal mode to the neo-literates, non-literates, school dropouts up to 12th standard, graduates and other under privileged youths in rural areas and urban slums. We are looking for a dynamic person to head JSS as a Director.

Qualification and Experience : Essential: 1. Graduation from a recognized University / Institution or equivalent. 2. Seven years experience in a supervisory capacity. 3. Working knowledge of the local language both written and spoken.

Desirable : 1. Vocational Degree / Diploma 2. Experience in Administration or Management / Accounts 3. Experience in leading a team 4. Experience in heading an organisation 5. Experience in guiding / conducting of research or education.

Age : Maximum 55 years as on the last date of application.

Terms and Conditions :
- The position shall be filled purely on contractual basis for a period of ordinarily not exceeding five years out of which the first year of the first term will be the probation period.
- The BOM may consider renewal of the contract / extension of the contract period of Director for a further period of five years on the basis of performance on expiry of each five year tenure or termination of the scheme whichever is earlier.
- Age of superannuation of the Director shall be 60 years. The selected candidate will be paid by the Board of Management of the Jan Shikshan Sansthan a remuneration of Rs.20,000/- per month (all inclusive).

Interested persons may send in their application to:
The Chairman, Jan Shikshan Sansthan, Mahila Mandali, Station Road, CHIRALA - 523 155, Bapatla District, A.P. (a) The last date of receipt of applications is one month after the date of appearance of the advertisement in the newspaper (b) Eligible candidates will be shortlisted and called for interview by the Board of Management (C) In case, person already employed, would be required to send application through proper channel. They would be required to furnish "No Objection Certificate" from their employer at the time of interview.

Chairman, Jan Shikshan Sansthan
ONGOLE, Prakasam District, A.P.

పెద్దకర్మ



మరణం: 15-02-2024

కీ॥శే॥ రావిపాటి నల్లంచయ్య గారు
చోడవరం గ్రామం, కొండపి మండలం

మాటలకందని మమతానురాగాలు మాపై కురిపించి... మాకుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా దైవం...
శ్రీ రావిపాటి నల్లంచయ్య గారి మరణం మాకు తీరని లోటు... భగవంతుని సన్నిధిలో
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. బాధాతప్తహృదయాలతో... మీ...

భార్య : రావిపాటి శేషమ్మ

కుమారుడు - కోడలు :
పూర్ణచంద్రరావు - రజని
మనుమడు : వెంకట మదన్‌మోహన్, మనుమరాలు : శరణ్య

కుమార్తె - అల్లుడు :
గోరంట్ల పద్మావతి - వెంకటేశ్వర్లు

అన్న వదినలు :
రావిపాటి సుబ్బయ్య(లేటు) - కమలమ్మ (లేటు)

అన్న కుమారులు-కోడళ్లు :
రావిపాటి మధుసూదనరావు(లేటు) - సుజాత
రావిపాటి జనార్ధనరావు USA - మాధవి
మనుమలు, మనుమరాండ్రు : లక్ష్మీనరసింహ చౌదరి, సాయికృష్ణ, వైష్ణవి, లక్ష్మీనరసింహ చౌదరి

అన్న కుమార్తె - అల్లుడు
మేడెంపూడి మాధవీలత - వెంకటేశ్వర్లు

పెద్దకర్మ: నేడు తేది.29-02-2024 గురువారం కొండపి మండలం, చోడవరం గ్రామంలోని మా స్వగృహం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.



వైభవంగా ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ

త్రిపురాంతకం, ఫిబ్రవరి 28 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయ ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమం వేదమంత్రాల నడుమ బుధవా రం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా వేదపండితులు వెల్లటూరి శివరామకృష్ణ శర్మ, ఆలయ ప్రధానార్చకులు దూపాటి విశ్వనారాయణశాస్త్రి ఆధ్వ ర్యంలో గురువందనం, గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన, గర్తవ్యాసం, బీజవ్యాసం, రత్నవ్యాసం, ధాతువ్యాసం, యంత్రస్థాపన చేశారు. అనంతరం నూతన నవగ్రహాలకు ఆలయ ప్రదక్షిణ చేసి ప్రతిష్ఠించారు. కాలభైరవ విగ్రహ ప్రతిష్ఠ చేసి ఆలయ ధ్వజ పునఃప్రతిష్ఠను ఓం నమః శివాయః నాదాల నడుమ నిర్వహించారు. అనంతరం దేవాలయ బలి, శిఖర కలశాభిషేకం, మహా పూర్ణాహుతి, వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం భక్తులకు అ న్న సంతర్పణ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మహిళలు ప్రదర్శించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, పాలక మండలి ఛైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.

విష్ణుమూర్తి అవతారంలో గోపాలుడు

తర్లుపాడు, ఫిబ్రవరి 28: శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం గరుడ వాహనంపై శ్రీదేవిభూదేవి సమేత విష్ణుమూర్తి అలంకరణలో వేణుగోపాలుడు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానార్చకులు కారంపూడి వెంకటరమణాచార్యులు, భార్గవ రామాచార్యులు, కూనపులి రమణయ్య శర్మ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారిని తర్లుపాడు పురవీధుల్లో మేళతాళాలతో, డప్పు వాయిద్యాల నడుమ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు జై వేణుగోపాల స్వామి అంటూ భజనలు చేశారు. వార్లుపోసి కాయాకర్పూరాలు సమర్పించారు.

మత్స్యశాఖ ఎప్పుడూ మూతే..!

- తాళం వేసి ఉన్న కార్యాలయం
- దాని పరిధిలో 9 మండలాలు
- ఒంగోలులో ఉంటున్న ఇన్‌చార్జి అధికారి
- ఇబ్బందిపడుతున్న వినియోగదారులు

కంభం, ఫిబ్రవరి 28 : కంభం మత్స్యశాఖ సహాయ పరిశీలక అధికారి కార్యాలయం ఎప్పుడూ మూతపడే ఉంటుంది. కార్యాలయానికి తాళం వేసి ఉండడమేకాక సంబంధిత మత్స్యశాఖాధికారి అందుబాటులో లేరు. దీంతో 9 మండలాల పరిధిలోని మత్స్యకారులు కార్యాలయానికి వచ్చి ఉసూరుమంటూ వెనుదిరిగి వెళ్తున్నారు. కంభం మత్స్యశాఖ కార్యాలయం పరిధిలో కంభం, అర్ధవీడు, బేస్తవారపేట, గిద్దలూరు, కొమరోలు, రాచర్ల, మార్కాపురం, మొహిద్దీన్‌పురం మొత్తం 9 మండలాల మత్స్యశాఖ సొసైటీలు ఉన్నాయి. గత ఏడాది కంభం మత్స్యశాఖాధికారిగా ఉన్న పొట్టయ్య బదిలీపై వెళ్లడంతో ఒంగోలుకు చెందిన మత్స్యశాఖ అధికారి సుభానికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఒంగోలులో బాధ్యతలు చేస్తుండగా అవసరమైతే ఎప్పుడో ఒకసారి కంభంకు వచ్చి వెళ్తుంటారని తెలిసింది. 9 మండలాల్లోని చెరువుల్లో చేపలు పెంచడం, అమ్మడం, మత్స్యశాఖ సొసైటీల ఏర్పాటు, ప్రభుత్వం అందించే పథకాలు, తదితర అంశాలను ఈ అధికారే అందించాలి. కంభం చెరువు పరిధిలో పలు మత్స్యశాఖ సొసైటీలు ఉన్నాయి. కంభం చెరువులో చేపలు పట్టే విషయంలో ఈ సొసైటీల మధ్య ఘర్షణలు జరిగిన విషయం విదితమే. ఏ సమస్య వచ్చినా పరిష్కరించాల్సి న బాధ్యతలు అధికారివే. ప్రస్తుతం మత్స్యశాఖ కార్యాలయానికి ఏడాదికాలంగా రెగ్యులర్ అధికారి లేకపోవడం ఇబ్బందిగా ఉందని, రెవిగ్యులర్ అధికారిని నియమించాల్సిందిగా సొసైటీ వారు కోరుతున్నారు.



తాళం వేసి ఉన్న మత్స్యశాఖ కార్యాలయం

ఇన్ చార్జి అధికారి సుభానీ వివరణ

ఒంగోలులో ఉన్న కంభం మత్స్యశాఖ ఇన్‌చార్జి అధికారి సుభానీని వివరణ కోరగా.. తాను ఆక్వా రంగశాఖ అధికారిని. తనకు ఒంగోలులోనే సమయం గడిచిపోతుంది. కంభం పరిధిలో ఏ సమస్య వచ్చిన తనకు ఫోన్ చేస్తే వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

ఆశీర్వదించండి..అభివృద్ధితో రుణం తీర్చుకుంటా

ఇంటింటి ప్రచారంలో అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, ఫిబ్రవరి 28 : రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన బలపరిచిన అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 18వ వార్డులో బుధవారం ఆయన మాట్లాడుతూ తాను స్థానికుడినైన తనను గెలిపిస్తే రుణం తీర్చుకుంటానన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఎంతో అభివృద్ధి చేశానని, మీకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని తెలిపారు. మళ్లీ అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దప్పిలి విజయభాస్కర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్యద్ షాన్వావలి, కౌన్సిలర్లు చంద్రశేఖర్‌యాదవ్, టీడీపీ నాయకులు పాలుగుళ్ల చిన్నశ్రీను, పాముల వెంకటరమణయాదవ్, బిల్లా రమేష్‌యాదవ్, దుత్తా బాలీశ్వరయ్య, అబ్బు ఓబయ్య, చింతలపూరి బాలరాజు, బాలచెన్నయ్య, షేక్ జాఫర్, బొంతా లక్ష్మీదేవి, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

సూపర్‌సిక్స్ పథకాలను చెప్పండి

గ్రామాల్లో టీడీపీ శ్రేణులు ప్రతి ఇంటికి తిరిగి మానిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో గిద్దలూరు మండలానికి చెందిన కార్యకర్తలతో, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పసుపు జెండా ఎగురవేయడం ఖాయమని, శ్రేణులు గ్రామాల్లో ప్రతి ఇంటికీ తిరిగి టీడీపీ విజయానికి కృషి చేయాలన్నారు. తన గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్‌యాదవ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పాలుగుళ్ల ప్రతాపరెడ్డి, టీడీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కందుల తమ్ముడు రామిరెడ్డి తనయుడు కందుల రోహిత్‌రెడ్డి అన్నారు. కలుజువ్వలపాడు పంచాయతీలోని లక్ష్మక్కపల్లెలో రెండో రోజు బాబు ష్యూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోహిత్ ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. యువతకు ఉపాధి, నిరుద్యో గ భృతి వంటి కార్యక్రమాలు అమలు చేయనున్నదన్నారు. మార్కాపురం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పులివేమలు ఏసుదాసు, టీడీపీ నాయకులు నంబుల లక్ష్మయ్య మేకల అచ్చిరెడ్డి, కాశీరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



కరపత్రాలను పంచుతున్న రోహిత్ రెడ్డి



వృద్ధురాలితో మాట్లాడుతున్న విఘ్నేష్‌రెడ్డి

అభివృద్ధి కోసం అశోక్‌రెడ్డిని గెలిపించాలి

- టీడీపీ నాయకుల విజ్ఞప్తి
- పలు వార్డుల్లో విస్తృతంగా బాబు ష్యూరిటీ

గిద్దలూరు టౌన్ : అభివృద్ధి కోసం.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపించే అశోక్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీడీపీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని పలు వార్డులలో బుధవారం టీడీపీ నాయకులు, శ్రేణులు బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిని గెలిపించాలంటూ శ్రేణులు ఆయా వీ ధుల్లో ప్రచారం నిర్వహించారు. 1వ వార్డు, 8వ వార్డు, 19వ వార్డులలో ఆపార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, మహిళలు ఇంటింటికీ తిరిగి చంద్రబాబు ప్రకటించిన మానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అశోక్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో తాగునీటి సమస్యను పరిష్కరించారని, పేదలకు 1404, ఎన్టీఆర్ టిడ్కో గృహాలను మంజూరు చేయడంతోపాటు అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లను నిర్మించారని గుర్తు చేశారు. పింఛన్‌లు, రేషన్‌కార్డులు మంజూరు చేశారన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే అశోక్‌రెడ్డిని ఈసారి ఎమ్మెల్యేగా గె లిపించుకుంటే ఆగిపోయిన అభివృద్ధి మళ్లీ పరుగులు తీస్తుందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగలేదన్నారు. చేతగాని పాలకుల ను ఓటుతో ఇంటికి పంపాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. 1వ వార్డులో మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు షహన్షావలి, పలువురు నాయకులు పాల్గొన్నారు. 2వ వార్డులో కౌన్సిలర్ చం ద్రశేఖర్‌యాదవ్, నాయకులు దుత్తా బాలీశ్వరయ్య, బిల్లా రమేష్, బోదనబోయిన గోపాల క్రిష్ణయాదవ్, 19 వ వార్డులో పాలుగుళ్ళ చిన్నశ్రీనివాసరెడ్డి, పాముల వెంకటరమణయాదవ్, గోపాల్‌రెడ్డి, ఓబయ్య, షేక్ మ స్తాన్, బొంతా లక్ష్మీదేవి, భారీగా కార్యకర్తలు పాల్గొని ఇంటింటి ప్రచారం చేశారు.

పేదల అండ టీడీపీ

తర్లుపాడు : పేదలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం

రాష్ట్రాభివృద్ధే టీడీపీ అజెండా

పొదిలి : రాష్ట్ర అభివృద్ధే తెలుగుదేశం పార్టీ అజెండా అని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విఘ్నేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 5వ వార్డులో బాబు ష్యూరిటీ.. కార్యక్రమాన్ని పార్టీశ్రేణులతో కలిసి బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ యువతకు ఉపాధి అవకాశాలు, స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం పేరుతో రూ.15 వేలు, ప్రతిఏటా రైతుకు అన్నదాతకు పెట్టుబడి సాయం, ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేస్తారన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును, ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని విఘ్నేష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చంద్రబాబుతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పాటు

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్‌బాబు



గ్యారంటీ పత్రాలను పంపిణీ చేస్తున్న ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, ఫిబ్రవరి 28 : మాజీ ముఖ్యమంత్రి, విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పాటని వైపాలెం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు పే ర్కొన్నారు. మండలంలోని చిన్నదోర్నాలలో బుధవారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ వచ్చాక నవరత్నాల ముసుగులో పలు పథకాల రద్దుతో భవన నిర్మాణ కార్మికులు, రైతులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు ఇలా అన్ని వర్గాల పేదలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారన్నారు. టీడీపీ పా లనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఒక్కసారంటూ మాయ మాటలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ అన్నిరంగాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఈ ఐదేళ్లలో తట్టమట్టి వేసిన దాఖలాలు లేవన్నారు. నీటి కోసం గ్రామాల్లో ప్రజలు కేకలు వేస్తున్నా వైసీపీ పాలకులకు పట్టడం లేదన్నారు. కొద్ది రోజుల్లోనే టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగులకు రూ.3వేలు, రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20 వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఏర్వ మల్లికార్జునరెడ్డి, నాయకులు షేక్ మహబూబ్ బాషా, దొడ్డా శేషాద్రి, మల్లయ్య చంటి, దేసు నాగేంద్రబాబు, షేక్‌బాషా, ఇస్మాయిల్, చల్లా వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, చెంచయ్య, సుధాకర్ రెడ్డి, సుబ్బరత్నం, సుబ్బారెడ్డి, సర్పంచి వెంకటరెడ్డి, షేక్ మంజూర్ బాషా పాల్గొన్నారు.

అవి రేసుకుక్కలు

- సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మొద్దు
- డిప్యూటీ ఫారెస్టు రేంజ ఆఫీసర్ ప్రసాద్‌రెడ్డి

కంభం, ఫిబ్రవరి 28 : నల్లమల ఫారెస్టు సమీపంలోని అర్ధవీడు మండలం గన్నేపల్లి వ్యవసాయ పొలాల్లో రైతులకు కనిపించినవి రేసుకుక్క, దాని పిల్లలు అని, చిరుతపులి, పెద్దపులులు కాదని మార్కాపురం డిప్యూటీ ఫారెస్టు రేంజి ఆఫీసర్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోషల్‌మీడియా గన్నేపల్లి వ్యవసాయ పొలల్లో పెద్దపులి సంచారం అనే వార్త హల్‌చల్ అవుతుందని, అది వాస్తవం కాదని తెలిపారు. మూడు రోజుల క్రితం రైతుకు కనిపించింది రేసుకుక్క, దాని పిల్లలని తెలిపారు. సిబ్బంది ఆ రైతు పొలాలను పరిశీలించగా రేసుకుక్కకు చెందిన పాదముద్రలుగా గుర్తించామన్నారు. పిల్లిజాతికి చెందిన చిరుతపల్లి, పెద్దపులి జంతువుల పాదముద్రలు మాత్రమే కనిపిస్తాయి గాని గోళ్లు ముందుకు రావన్నారు. వదంతులను రైతులు, ప్రజలు నమ్మవద్దని తెలిపారు.



మూడు రోజుల కిందట గన్నేపల్లి పొలాల్లో తిరిగిన రేసుకుక్క పాదముద్రలు



అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న టైలర్లు

అధికారంలోకి రాగానే ఆదుకుంటాం

టైలర్స్ డేలో మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, ఫిబ్రవరి 28 : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే టైలరింగ్ వృత్తిలో ఉన్నవారిని ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని షాదీఖానాలో టైలర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశోక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా మా ట్లాడారు. టీడీపీ హయాంలో కార్పొరేషన్ల ద్వారా టై లర్ వృత్తి చేసుకునే వారికి 50శాతం సబ్సిడీతో రుణా లు అందించామని గుర్తు చే శారు. టీడీపీ అధికారంలో కి రాగానే 50 సంవత్సరాలు నిండిన టైలర్లకు పింఛన్ అదే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, ప్రతి ఒక్కరూ తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పందిళ్లపల్లి శ్రీనివాస్‌ముదిరాజ్, కంచర్ల స్వామిగుండమయ్య పాల్గొన్నారు.

ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం

ఎర్రగొండపాలెం : టైలర్స్ అంతా ఐక్యంగా ఉంటే సమస్యలు పరిష్కా రమవుతాయని గౌరవాధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి అన్నారు. టైలర్స్ డే సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని టైలర్స్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సత్యనారాయణ, బాషా, వెంకటేశ్వ ర్లు, సుబ్రహ్మణ్యం, మహిళా టైలర్స్ పాల్గొన్నారు.

మాస్టర్ పుస్తక ఆవిష్కరణ

గిద్దలూరు, ఫిబ్రవరి 28 : రిటైర్డ్ హోంలో మాస్టర్ అనే పుస్తకాన్ని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.రవీంద్రనాథరెడ్డి, సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా రవీంద్రనాథరెడ్డి మాట్లాడుతూ 2007 నుంచి 2023 వరకు 16 ఏళ్లపాటు ఏకధాటిగా శాసనమండలి సభ్యుడిగా పని చేసిన విఠపు బాలసుబ్రమణ్యం శాసనమండలిలో ప్రసంగించిన ప్రతి విషయం గురించి మాస్టర్ అనే పుస్తక రూ పంలో తెలిపారని పేర్కొన్నారు. గిరిజన సాధికారత, సారా వ్యతిరేక ఉద్యమం, ప్ర భుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ఆవశ్యకత, ఎయిడెడ్ ఉపాధ్యాయ సమస్యలు, ఉపాధ్యాయుల భర్తీ, సర్వశిక్షా అభియాన్ సమగ్ర పరిశీలన, సీపీఎస్ రద్దు, పరిశ్రమల ఆ వశ్యకత, కార్మికుల హక్కుల గురించి అనేక పర్యాయాలు మాట్లాడారని, ఈ పుస్తకం ఎందరో రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలువ గలదని పేర్కొన్నారు.

నియామకపత్రాల అందజేత

గిద్దలూరు, ఫిబ్రవరి 28 : బీజేపీ గిద్దలూరు పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా కే నరసింహులు, కొమరోలు మండల ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీనివాస్ నియమితులయ్యారు. వారికి నియామకపత్రాలను రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి పిడతల రమేష్‌రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, మేధో కమిటీ సభ్యులు రెడ్డి మల్లారెడ్డి అందజేశారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ఉచిత వైద్యం

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 28: ఆర్టీసీ ఉద్యోగులు హెల్త్ కార్డుల ద్వారా ప్రభుత్వ, ఆరోగ్యశ్రీ ప్రైవేట్ నెట్ వర్క్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు పొందవచ్చని ఆరోగ్యశ్రీ టీం లీడర్ కందుల పీరారెడ్డి అన్నారు. ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులపై బుధవారం కల్పించారు. ఈ సందర్భంగా పీరారెడ్డి మాట్లాడుతూ హెల్త్ కార్డుల వైద్య సేవలు సలహాలు, సూచనల కోసం ప్రతి సచివాలయంలో ఆరోగ్యమిత్రలు అందుబాటులో ఉంటారన్నారు. ఉచిత వైద్య సేవలు పొందటానికి వారి సలహాలు, సూచనలు ఉపయోగించుకోవాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, 40 సంవత్సరాల తర్వాత సాధరణ పరీక్షలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత పరీక్షలు, మందులు ఉచితంగా పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఏఎస్ నరసింహులు, ఆరోగ్యశ్రీ సభ్యులు కిరణ్ కుమార్, శివ, కరిముల్లా పాల్గొన్నారు.

మూడోరోజు విద్యుత్ ఉద్యోగుల నిరసన

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 28: విద్యుత్ శాఖలో ఈఈ పనితీరుపై వైసీపీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఉద్యోగులు నిరసన తెలిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 3రోజులుగా ఉద్యోగులు నిరసన తెలుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పద్ధతి మార్చుకోకుండా ఈఈ వ్యవహరి స్తే సామూహిక సెలవులు పెడతామన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉ ద్యోగులు పాల్గొన్నారు.

గోదాములను శుభ్రంగా ఉంచండి : ఐటీడీఏ పీవో

పెద్ద దోర్నాల, ఫిబ్రవరి 28 : చెంచు గిరిజన విద్యార్థులకు అందించే సరుకులు ఎప్పటికపుడు పాఠశాలలకు తరలించాలని, నిల్వ చేసే గోదాములు శుభ్రంగా ఉండేలా చూడాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రవీంద్రారెడ్డి అన్నారు. మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, గిరిజన సహకార సంస్థ గోదాములను బుధవారం పీవో పరిశీలించారు. పీహెచ్‌సీలో సికిల్‌సెల్ అనీమియా టెస్టులు చేయకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీసీసీ మేనేజర్ గిరి, ఉపాధి టీఏ లాలఅహ్మద్ పాల్గొన్నారు.

వెలిగొండ సొరంగాల పరిశీలన

పెద్ద దోర్నాల, ఫిబ్రవరి 28 : మండలంలోని కొత్తూరు వద్ద నిర్మించిన పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలోని కీలక భాగాలైన రెండు సొరంగాలను సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, మార్కాపురం డీఎస్పీ బాలసుందరం బుధవారం పరిశీలించారు. అక్కడి ఇంజనీరింగ్ అధికారులు పనుల వివరాలు తెలియజేశారు. వచ్చే నెల మొదటి వారంలో ప్రాజెక్టును ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో ప్రాజెక్టు వద్ద ఇటీవల నిర్మించిన పైలాన్, హెలిప్యాడ్ స్థలాన్ని వారు పరిశీలించారు. వారి వెంట తహసీల్దార్ హమీద్, ఆర్ఐ నాగేశ్వరరావు ఉన్నారు.

రథోత్సవానికి పటిష్ట బందోబస్తు

తర్లుపాడు, ఫిబ్రవరి 28: తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం జరగనున్న రథోత్సవ కార్యక్రమానికి పటిష్ఠ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు పొదిలి సీఐ డి.మల్లికార్జునరావు తెలిపారు. ముందుగా రథాన్ని పరిశీలించి మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయించుకోవాలని ఆలయ ధర్మకర్త జవాజి విజయ్ భాస్కర్‌కు సూచించారు. రథం తిరిగే పురవీధులను సీఐ పరిశీలించారు. ఎక్కడా ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సుధాకర్‌బాబును ఆదేశించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి రథం మీదకు అనుమతి ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తామని కమిటీ సభ్యులందరూ సహకరించాలని సూచించారు.

సీపీఎస్ రద్దు చేసేవారికే మా మద్దతు

ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి 28 : సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ పింఛన్ విధానాన్ని అమలు చేసే పార్టీకే తమ మద్దతు ఉంటుందని మండల ఐక్యోపాధ్యాయ సంఘం నాయకులు బుధవారం ప్రకటించారు. ఎర్రగొండపాలెంలో బుధవారం సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఓపీఎస్ పింఛన్ పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు. ఎన్నికల ముందు జగన్‌రెడ్డి సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి మాటతప్పారన్నారు. ఈసారి ఎన్నికల మేనిఫెస్టోలో సీపీఎస్ రద్దును పొందుపర్చిన వారికే తమ ఓటు అని ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బీ బాబుల్‌నాయక్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్‌వీ నాయక్, దుర్గా ప్రసాద్, యూటీఎఫ్ మండల సభ్యులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

పొదిలి, ఫిబ్రవరి 28 : ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం పొదిలిలోని మంజునాథ కల్యాణ మండపంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఏపీఐఐసీ ఛైర్మన్ జంకె వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా మహిళలకు చెప్పిన విధంగా ముఖ్యమంత్రి అండగా నిలిచారన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనకు అండగా నిలవాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో వలంటీర్‌కు గాయాలు

కొమరోలు, ఫిబ్రవరి 28: మండలంలోని బాలిరెడ్డిపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో మోటర్ సైకిల్ అదుపుతప్పి వలంటీర్ గాయపడిన ఘటన బుధవారం జరిగింది. తాటిచర్ల గ్రామానికి చెందిన వలంటీరు సుధా కొమరోలులో జరుగుతున్న వలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా బాలిరెడ్డిపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో మోటర్ సైకిల్ అదుపుతప్పి కిందపడ్డారు. ఆమెకు కాళ్లకు, చేతులకు చిన్న చిన్న గాయాలయ్యాయి.



ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

WANTED

■ ఒంగోలు ఇంజన్ ఆయిల్ లూబ్రికెంట్స్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. గుంటూరు రోడ్, V.Grand ఎదురుగా, సెల్: 8500084544

AJO-151223

ఇంటి ఋణాలు

■ రేకుల ఇల్లు / పెంకుల ఇల్లు / స్లాబ్ ఇల్లు / వ్యవసాయ ఋణాలు / ఖాళీ స్థలాలు / OTS పట్టాలు / కడుతున్న ఇల్లు / కట్టిన ఇల్లు / మొ॥ వాటికి తక్కువ వడ్డీకి ఇప్పించబడును. 18సం॥ సర్వీస్ ఇస్తున్నాం. సంప్ర॥ 9502466253

AJO-151034

WANTED

■ బాష ఆర్కిటెక్ట్స్, SBMC, ఒంగోలు ఆఫీసు నందు బిల్డింగ్ ప్లాన్స్ గీయుటకు ఆటోక్యాడ్ నందు అనుభవంగల ITI లేక డిప్లమో, సివిల్ చదివిన లేడీ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్: 7702244786, 8019170937

AJO-170497

అమ్మబడును

■ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్‌లో 30 గదుల స్థలం కొన్నవారికి 60 గదుల స్థలం కార్ పార్కింగ్‌కు ఫ్రీగా ఇవ్వబడును. కోలార్లపేటకు దగ్గరలో 40 గదుల ఇంటి స్థలం గది 75,000/-, కొండపి రోడ్డు పక్కన వెంచర్‌లో అమ్మకము. సెల్: 9704250705.

AJO-183681

వెంటనే కావలెను

■ ఒంగోలులో ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవంగల మేనేజర్, స్టీవార్డ్, కెప్టెన్ జంట్స్ & లేడీస్ కావలెను. సంప్ర॥ 9985095888, 9989176999.

AJO-170496

WANTED

■ ఓమెగా హోమ్స్ హైదరాబాద్ నందు వృద్ధులకు / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనము. జీతం: 20k. Ph: 8977639662, 8977639663

AJH-14152

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, ఉద్యోగ, వ్యాపార, బహిరంగ ప్రకటనలు, అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, వర్థంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥

ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్ర॥

Asst-Cir-Manager. 9985411484

కనిగిరిని అభివృద్ధి చేయలేకపోయాం

మున్సిపల్ సమావేశంలో చైర్మన్ అసంతృప్తి వ్యాఖ్యలు

అరగంటకే ముగించిన సమావేశం

ఛాయ్, బిస్కట్‌లకే పరిమితమయ్యాం అంటూ పెదవి విరిచిన సభ్యులు

కనిగిరి, ఫిబ్రవరి 28 : కనిగిరి నగర పంచాయతీని అభివృద్ధి చేయలేకపోయామని మున్సిపల్ చైర్మన్ గఫార్ నిర్వేదం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో అజెండాలోని అంశాలను ప్రస్తావించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ కనిగిరి నగర పంచాయతీలో పాలక వర్గం ఏర్పడి మూడేళ్లు కావస్తున్నా నిధులన్నీ నీళ్లకే ఖర్చు అయ్యాయన్నారు. దీంతో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, పారిశుధ్య మెరుగు పరచటం వంటి అభివృద్ధిని చేయలేకపోయామని చేతులెత్తేశారు. దీంతో సభ్యులు అవాక్కయ్యారు. ఏడాదికి రూ.3కోట్లకు పైగానే నీటికి ఖర్చు చేశామన్నారు. అదేవిధంగా కనిగిరిలో ట్రాఫిక్ సమస్య మరింత ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. హైవే అసంపూర్తిగా ఉండటంతో ఇబ్బంది తలెత్తుతోందన్నారు. రైతులకు పరిహారం అందజేస్తే ట్రాఫిక్ సమస్య తీరేదన్నారు. మోడల్‌స్కూల్‌కు రోడ్డు కూడా వేయలేకపోయామని ఆవేదన వెలిబుచ్చారు. అదేవిధంగా స్కూలు పక్కనే దాదాపు 1350 మందికి జగనన్న కాలనీలు ఇచ్చినా కేవలం 300 ఇళ్లు మాత్రమే కట్టుకున్నారని తెలిపారు. రోడ్డు సరిగా లేకపోవటంతో అక్కడికి లబ్ధిదారులు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగం లేదని చెప్పారు. గడపగడపకు కార్యక్రమం కింద మంజూరైన పనులను కొంతవరకు చేసినా కనిగిరి నగర పంచాయతీ అభివృద్ధి జరిగేదన్నారు. అయితే సభ్యులు మాత్రం తాము ఛాయ్, బిస్కట్‌లకే పరిమితమయ్యామని మీడియా ఎదుట వాపోయారు. కేవలం సంతకాల కోసమే తాము గుర్తొస్తుంటామని నిట్టూర్చారు. అరగంటకే సమావేశం ముగించటంతో అందరూ ఇంటి ముఖం పట్టారు. సమావేశంలో నూతన కమిషనర్ టీవీ రంగారావుచౌదరి, మేనేజర్ ప్రసాద్, ఆర్ఐ ప్రదీప్‌కుమార్, ఏఈ అంజిరెడ్డి, టీపీవో వివేకానంద, మున్సిపల్ సిబ్బంది, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌ను చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు సత్కరించారు.


కమిషనర్‌ను సన్మానిస్తున్న చైర్మన్, అధికారులు, కౌన్సిలర్లు

పోక్సో కేసుకు భయపడే విలేజ్ సర్వేయర్ ఆత్మహత్య

విలేకరుల సమావేశంలో డీఎస్పీ రామరాజు


వివరాలు తెలుపుతున్న డీఎస్పీ రామరాజు

పామూరు, ఫిబ్రవరి 28 : మైనర్ బాలిక అదృశ్యం కేసులో విలేజ్ సర్వేయర్ పోక్సో కేసుకు భయపడి ఒంగోలులో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని మృతికి సంబంధించిన వివరాలను కనిగిరి డీఎస్పీ రామరాజు బుధవారం విలేకరులకు తెలిపారు. సీఎస్‌పురం మండలం అంబవరం గ్రామానికి చెందిన(16) బాలిక సీఎస్‌పురంలోని కేజీబీవీలో 10వ తరగతి చదువుతుంది. తమ కుమార్తె కనిపించడంలేదని బాలిక తల్లి సీఎస్‌పురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. ఇదిలా ఉండగా.. బాలిక అప్పుడప్పుడు పాఠశాల నుంచి అమ్మమ్మ వాళ్ల ఇంటికి వెళ్లి వస్తున్న క్రమంలో అంబవరంలో ఉన్న సచివాలయ సర్వేయర్ కుమ్మిత గోపిరెడ్డి పరిచయమయ్యాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 24వ తేదీ జ్వరం ఉందని చెప్పి పాఠశాల నుంచి ఆ బాలిక ఇంటికి వెళ్లింది. ఇంటికి తాళం వేసి ఉండటంతో వెంటనే గోపిరెడ్డి రూమ్‌కు వెళ్లి ఆ రోజు అక్కడ ఉంది. ఇదిలా ఉండగా, బాలిక అదృశ్యంపై కేసు నమోదైన విషయం తెలుసుకున్న గోపిరెడ్డి తన బైక్‌పై రాత్రి బాలికను ఎక్కించుకొని ఒంగోలులోని బాలసదన్‌లో వదిలి పెడతానని చెప్పి ఆర్టీసీ డిపోలో వదిలేసి వెళ్లిపోయాడు. పోలీసులు విచారణ చేస్తున్న విషయం తెలుసుకున్న గోపిరెడ్డి ఈ నెల 26న తన స్నేహితులు వెంకటచంద్ర, శేఖర్, శ్రీరాం, గురుబ్రహ్మం, బాలుమహేంద్ర, మోహన్‌రావు తదితరులతో కలిసి ఒంగోలు వెళ్లి అక్కడే ఉన్నాడు. పోక్సో కేసులో తనను జైలుకు పంపిస్తారని, పరువుపోతుందని భయపడి 27న సాయంత్రం 6 గంటల సమయంలో ఒంగోలు రైల్వేస్టేషన్ దగ్గర్లో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ క్రమంలో పోలీసుల విచారణలో భాగంగా.. అదృశ్యమైన ఆ బాలిక ఒంగోలులో ఉన్న బంధువులు ఇంట్లో ఉన్నట్లు గుర్తించారు. వైద్య పరీక్షల అనంతరం పోలీసులు ఆ బాలికను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. విలేకరుల సమావేశంలో సీఐ రామానాయక్, పామూరు, సీఎస్‌పురం ఎస్ఐలు సైదుబాబు, డీ ప్రేమ్‌కుమార్, మహిళా ఎస్ఐ ప్రేమ్‌పావని పాల్గొన్నారు.

పట్టాలు పొందిన వారు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలి

కనిగిరి ఆర్డీవో


మాట్లాడుతున్న ఆర్డీవో జాన్‌ఇర్విన్

దొనకొండ, ఫిబ్రవరి 28 : మండలంలో జగనన్న లేఅవుట్లలో ఇళ్ల పట్టాలు పొందిన వారు త్వరితగతిన సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కనిగిరి ఆర్డీవో పి జాన్ ఇర్విన్ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సచివాలయాల సిబ్బందికి బుధవారం సమావేశం నిర్వహించి రిజిస్ట్రేషన్లు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో 704 మంది జగనన్న లేఅవుట్లలో ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులకు ఇప్పటికే 538 మంది రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్నారన్నారు. రిజిస్ట్రేషన్ల వలన పేదలకు ఆ ఇళ్ల స్థలాలపై పూర్తి హక్కులు లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె సుజాత, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులతో జగన్ ప్రభుత్వం ఆటలు

మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి


మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, ఫిబ్రవరి 28 : క్రీడలను, క్రీడాకారులను అభివృద్ధి చేయాల్సిన జగన్ ప్రభుత్వం వారి భవిష్యత్‌తో ఆడుకుంటున్నదని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి విమర్శించారు. టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ నేత కుమారిడిని మందలించారన్న కోపంతో క్రికెట్ టీమ్‌లో 17వ స్థానంలో ఉన్న హనుమ విహారిని ఆంధ్ర రంజీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలిగేలా ఒత్తిడి చేసిన వైసీపీ ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్‌తో ఆడుకుంటూ, వేధిస్తోందన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ చేసిన అన్యాయానికి మనస్థాపంతో విహారి వైదొలిగారన్నారు. తోటి క్రీడాకారులు సైతం హనుమవిహారీ తప్పు ఏమీ లేదని పేర్కొన్నప్పటికీ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గానీ, ప్రభుత్వం గాని స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో జగన్‌రెడ్డి ప్రచార ఆర్భాటం చేసి నాశిరకమైన క్రీడా సామగ్రిని పంపిణీ చేసి అవినీతికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. మంత్రి రోజా హనుమవిహారికి క్షమాపణలు చెప్పి తిరిగి కెప్టెన్సీ ఇవ్వాలని అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు.

శంఖారావం సభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న కందుల

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 28 : మార్చి 3న మార్కాపురంలో జరిగే నారా లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. జవహర్‌నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో శంఖారావం సభ సన్నాహక సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ.. 3న లోకేష్ శంఖారావం సభ మార్కాపురం పట్టణంలో జరుగుతుందని అన్ని గ్రామాలు, పట్టణాల నుంచి, వార్డుల నుంచి కేఎస్ఎస్, బూత్ కమిటీ సభ్యులు, ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పోల్ మేనేజిమెంట్ క్లస్టర్ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలికల హాస్టల్, సబ్ జైలు ఆకస్మిక తనిఖీ


మాట్లాడుతున్న న్యాయాధికారి మేరీ సారా దానమ్మ

గిద్దలూరు టౌన్, ఫిబ్రవరి 28 : మండలంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని, సబ్ జైలును అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి బి.మేరీసారా దానమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్ద పోస్టాఫీసు వీధిలోని హాస్టల్‌లో 40 మంది బాలికలు ఉండగా వారికి అందుతున్న ఆహార వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు రుచికరమైన భోజనాలను అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే క్లబ్ రోడ్డులోని సబ్ జైలును ఆమె తనిఖీ చేశారు. ఖైదీల ఆరోగ్యం, వారికి అందుతున్న వసతులను తెలుసుకున్నారు. ఖైదీలు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకుని కేసుల్లో న్యాయవాదిని నియమించుకునే స్థోమత లేనివారికి ఉచితంగా న్యాయవాదిని కోర్టు ద్వారా నియమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది కె.రవిప్రకాశ్ బాబు, పారా లీగల్ వలంటీర్ అద్దంకి మధుసూదన్‌రావు, ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ పి.రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

ప్రమాణాలతో పరీక్షల నిర్వహణే లక్ష్యం

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 28 : విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీతో పాటు పీజీ, వృత్తి విద్యా కోర్సులను కూడా అత్యున్నత ప్రమాణాలతో నిర్వహిస్తు విద్యార్థులను నైపుణ్యవంతులైన ప్రయోజకులుగా తీర్చి దిద్దడమే ఆంధ్రకేశరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య బి.హరిబాబు అన్నారు. శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో బీఈడీ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కళాశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. నాణ్యతతో కూడిన పరీక్షల నిర్వహణకు వర్సిటీ పూర్తిగా దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ శాస్త్రి పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన వెలిగండ్ల నూతన తహసీల్దార్


నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ డానియల్

వెలిగండ్ల, ఫిబ్రవరి 28 : వెలిగండ్ల నూతన తహసీల్దార్ ఎం డానియల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఒంగోలు రూరల్ మండలంలో పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేశారు.

దళారులకు చెక్‌పెట్టేనా!

వెలిగండ్ల రెవెన్యూ కార్యాలయంలో దళారుల రాజ్యం కొనసాగుతోంది. కార్యాలయానికి వచ్చే బాధితులను దళారులు ఆవరణలోనే కలిసి మాట కలుపుతారు. ఆ తర్వాత ఏ పనిపై వచ్చారని తెలుసుకుంటారు. ఆ పని చేయాలంటే కార్యాలయంలో పెద్ద మొత్తంలో డబ్బు అడుగుతారని చెబుతారు. తమకు కొద్ది మొత్తంలో ఇస్తే చాలు ఆ పని చేయిస్తామని నమ్మబలికి వారి దరఖాస్తులు తీసుకుని సెటిల్ చేసుకుంటారు. ఒక్కొక్క వీఆర్వో కింద ఒకరిద్దరు దళారులు ఉన్నట్లు సమాచారం. ఇలా మండలంలో ప్రభుత్వ భూములు, అసైన్‌మెంట్, చుక్కల భూములు, నిషేధిత భూములు సైతం ఆన్‌లైనలో ఎక్కించిన సందర్భాలు ఉన్నాయి. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ ఈ దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

హోం ఓటింగ్‌కు అర్హులను గుర్తించండి

పీసీపల్లి, ఫిబ్రవరి 28 : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇంటి నుంచి ఓటుహక్కును వినియోగించుకునే అర్హులను గుర్తించాలని పీసీపల్లి ఏఈఆర్వో, తహసీల్దార్ పద్మావతి చెప్పారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం బూత్ లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ 80 ఏళ్లు పైబడి ఓటుహక్కు కలిగిన వయోవృద్ధులు, అలాగే ప్రత్యేక అవసరాలు కలిగిన ఓటర్లు ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రానికి వెళ్లకుండానే ఇంటివద్ద నుంచే తమ ఓటుహక్కును వినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ అవకాశాన్ని కల్పించిందన్నారు. బూతులెవల్ అధికారులు తమ పరిధిలో ఇంటి నుంచి తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు అర్హత కలిగిన ఓటర్లను త్వరితగతిన గుర్తించి వారి జాబితాను ఏఈఆర్వోకు అందజేయాలన్నారు. ఫారం 6, 7లపై క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాతనే చెక్‌లిస్ట్‌లు ఇవ్వాలని చెప్పారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి 10ఏళ్ల జైలు

ఒంగోలు క్రైం, ఫిబ్రవరి 28: పోక్సో కేసులో కొత్తపట్నం మండలానికి చెందిన ఎస్.ప్రదీప్‌కుమార్‌కు 10 సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.4వేల జరిమాన విధిస్తూ పోక్సో కోర్టు న్యాయాధికారి సోమశేఖర్ బుధవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. 2017ఆగస్టు20 న ప్రదీప్‌కుమార్ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతేగాకుండా బాలికను బెదిరించడంతో పాటుగా చెడుగా ప్రచారం చేశాడు. ఈమేరకు బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కొత్తపట్నం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి కోర్టులో చార్జీషీటు దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ యనమల వెంకటేశ్వర్లు తమ వాదనలు వినిపించారు. నిందుతుడు ప్రదీప్‌కుమార్‌పై నేరం రుజువు కావాడంతో న్యాయాధికారి పదేళ్ల జైలు, రూ.4వేల జరిమానా విధించారు.

టీడీపీకి అత్యధిక మెజార్టీయే లక్ష్యంగా పనిచేయాలి

కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

మాజీ ఎంపీపీ పార్టీలో చేరిక

కనిగిరి, ఫిబ్రవరి 28 : వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీయే లక్ష్యంగా పనిచేయాలని కనిగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో బుధవారం డాక్టర్ ఉగ్ర సమక్షంలో హనుమంతునిపాడు మండల మాజీ ఎంపీపీ తాతపూడి స్వతంత్రరావు కుమారులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అదేవిధంగా పామూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య కుటుంబాల వారు కూడా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అరాచకపాలనకు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దళితవర్గాల ఓట్లతో గద్దెనెక్కి వారిపైనే దాడులు చేసిన జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. పార్టీలో చేరిన వారిలో తాతపూడి స్టాలిన్(బుజ్జి), తాతపూడి ప్రకాష్‌కుమార్‌తో పాటు తాతపూడి వారి కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంపాడు మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షుడు గాయం తిరుపతిరెడ్డి, నాయకులు గాయం రామిరెడ్డి పాల్గొన్నారు.

టైలరింగ్‌లో మెళకువలు నేర్చుకోవాలి

కనిగిరి, ఫిబ్రవరి 28 : టైలరింగ్‌లో మహిళలు మెళకువలు నేర్చుకుని ఆర్థికంగా ఎదగాలని టీడీపీ ఇన్‌చార్జి ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. ఆయన క్యాంపు కార్యాలయంలో జననీ చారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణాకేంద్రంలో ప్రపంచ టైలరింగ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళలు కరణం అరుణ, మాజీ కౌన్సిలర్లు బొగ్గరపు శ్రీలత, షేక్ వాజిదాబేగం, తులసి, నారాయణమ్మ, అమ్ములమ్మ, స్వప్న, దొరసాని, ఫాతిమా, ధనలక్ష్మీ, దుర్గ, తదితరులు పాల్గొన్నారు. తొలుత టైలరింగ్ మిషన్ సృష్టికర్త ఇలియాస్‌హోవే చిత్రపటానికి ఉగ్ర పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ తోట గురుస్వామి, మస్తాన్‌బాబు, ముకుంద, వీరబాలకృష్ణ, ఎస్‌కే ఖాదర్‌వలి, మహ్మద్ సుభాని, నారాయణ, వెంకటేష్, షరీఫ్, సుతారి కోటి, జిలాని, మున్నా, మీరావలి, వాడపల్లి రామారావు, షేక్ రఫీ, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.


హార్వే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన డాక్టర్ ఉగ్ర

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

పామూరు, ఫిబ్రవరి 28 : స్థానిక కేజీబీవీలో 10వ తరగతి, ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న 50 మంది విద్యార్థులకు మండలంలోని దూబగుంట గ్రామమ పంచాయతీ ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహకారంతో బుధవారం పరీక్ష సామగ్రిని ఎస్ఐ సైదుబాబు చేతల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ దాత శ్రీనివాసరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్‌రసూల్, పీ రఘునాథ రెడ్డి, ప్రిన్సిపాల్ కటకం సజన పాల్గొన్నారు.

కనిగిరి ప్రాంత అభివృద్ధిలో సూరా పాపిరెడ్డి పాత్ర కీలకం


మాట్లాడుతున్న జీవీ కొండారెడ్డి

కనిగిరి, ఫిబ్రవరి 28 : కనిగిరి ప్రాంతం అభివృద్ధిలో సూరా పాపిరెడ్డి పాత్ర ఎంతో కీలకమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి చెప్పారు. స్థానిక సుందరయ్య భవనంలో పాపిరెడ్డి 17వ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, సీపీఎం నాయకులు పిల్లి తిప్పారెడ్డి, సీపీఐఎంఎల్ నాయకులు పాలూరి రమణారెడ్డి, జేవీవీ నాయకులు మాలకొండారెడ్డి, బ్రహ్మారెడ్డి, జీ శ్రీనివాసులు, యూటీఎఫ్ నాయకులు కే కృష్ణమూర్తి, కోటిరెడ్డి, ఎస్ తిరుపతయ్య, సీఐటీయూ నాయకులు పీసీ కేశవరావు, ప్రసన్న, ఖాదర్‌వలి, సీహెచ్ ప్రసాద్, ఏడుకొండలు పాల్గొన్నారు.

పాపిరెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

పామూరు, ఫిబ్రవరి 28 : సీపీఎం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మాజీ ఎమ్మెల్యే సూరా పాపిరెడ్డి ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ చెప్పారు. స్థానిక సుందరయ్య భవన్‌లో పాపిరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముందుగా పాపిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు షేక్ మీరావలి, షేక్ అల్లభక్ష్, వై వీరనారాయణ, గౌస్‌బాషా, షేక్ మహబూబ్‌పీరా, సీహెచ్ వెంకటేశ్వర్లు, శ్రీను, పిచ్చిరెడ్డి, కే శంకర్, మదారమ్మ, ఖాదర్‌ఉన్నిసా, అంజలి పాల్గొన్నారు.

మరమ్మతులు చేయాలని వినతి

పీసీపల్లి, ఫిబ్రవరి 28 : మండలంలోని చింతగుంపల్లిలో ఉన్న డీప్‌బోర్‌కు మరమ్మతులు చేయాలని ఆ గ్రామస్థులు ఎంపీడీవోకు విన్నవించారు. గ్రామంలో ఉన్న డీప్‌బోర్ మోటార్ కొద్ది రోజుల క్రితం మరమ్మతులకు గురైంది. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తింది. ముఖ్యంగా నీటి కోసం గ్రామస్థులతో పాటు మూగజీవాలు అవస్థలు పడుతున్నామన్నారు. సమస్యపై సంబంధిత పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించలేదని తెలిపారు. సమస్యలను అర్జీ రూపంలో తయారుచేసి ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు అందజేశారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.

ఘనంగా సైన్స్‌డే వేడుకలు


రామన్ చిత్రపటానికి పూలమాలవేస్తున్న టీచర్లు

పామూరు, ఫిబ్రవరి 28 : జాతీయ సైన్స్ డే వేడుకలను స్థానిక కేజీబీవీ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భౌతికశాస్త్ర పరిశోధకుడు, నోబెల్ బహుమతి గ్రహీత సీవీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయినులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా స్థానిక సెయింట్ మార్క్స్ హైస్కూల్‌లో మెగా సైన్స్ వేడుకలు నిర్వహించి పలు ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల్లో సెయింట్ మార్క్స్ హైస్కూల్ కరస్పాండెంట్ ఎం జయకుమార్, కేజీబీవీ ప్రిన్సిపాల్ కటకం సజన పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా గౌస్‌బాష

పామూరు, ఫిబ్రవరి 28 : ప్రకాశం జిల్లా ముస్లిం మైనారీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా పామూరుకు చెందిన షేక్ గౌస్‌బాషా నియమితులయ్యారు. గుంటూరులో బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రఫి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గౌస్‌బాషకు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రఫి, ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్, కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో వలంటీర్లదే కీలక పాత్ర

దర్శి, ఫిబ్రవరి 28 : వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందించటంలో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని జడ్పీచైర్‌పర్సన్ వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి చెప్పారు. స్థానిక ఓ కల్యాణ మండపంలో బుధవారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధారాణి, ఎంపీడీవో మోహన్‌రావు పాల్గొన్నారు.

కలాం విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం

పామూరు, ఫిబ్రవరి 28 : మాజీ రాష్ట్రపతి, భారతరత్న, అబ్దుల్‌కలాం విగ్రహ ఏర్పాటుకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంతంలో పీపుల్ రైట్ రాష్ట్ర ట్రెజరర్ షేక్ అల్లభక్ష్ బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం హైస్కూల్ హెచ్‌ఎం రామస్వామికి కలాం చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ ఒగూరు తులసి ఏడుకొండలు, జే గోవిందయ్య, రవీంద్ర, చాంద్‌బాష పాల్గొన్నారు.

JAN SHIKSHAN SANSTHAN
ONGOLE, Prakasam District, Andhra Pradesh
(Sponsored By Ministry Of Skill Development & Entrepreneurship, Govt. of India)
Skill India

REQUIRED DIRECTOR

We are a leading voluntary agency of MSDE, Govt. of India. We provide Skill Development training in non-formal mode to the neo-literates, non-literates, school dropouts up to 12th standard, graduates and other under privileged youths in rural areas and urban slums. We are looking for a dynamic person to head JSS as a Director.

Qualification and Experience : Essential: 1. Graduation from a recognized University / Institution or equivalent 2. Seven years experience in a supervisory capacity. 3. Working knowledge of the local language both written and spoken.

Desirable : 1. Vocational Degree / Diploma 2. Experience in Administration or Management / Accounts 3. Experience in leading a team 4. Experience in heading an organisation 5. Experience in guiding / conducting of research or education.

Age : Maximum 55 years as on the last date of application.

Terms and Conditions :


- The position shall be filled purely on contractual basis for a period of ordinarily not exceeding five years out of which the first year of the first term will be the probation period.
- The BOM may consider renewal of the contract / extension of the contract period of Director for a further period of five years on the basis of performance on expiry of each five year tenure or termination of the scheme whichever is earlier.
- Age of superannuation of the Director shall be 60 years. The selected candidate will be paid by the Board of Management of the Jan Shikshan Sansthan a remuneration of Rs.20,000/- per month (all inclusive).

Interested persons may send in their application to:
The Chairman, Jan Shikshan Sansthan, Mahila Mandali, Station Road, CHIRALA - 523 155, Bapatla District, A.P. (a) The last date of receipt of applications is one month after the date of appearance of the advertisement in the newspaper (b) Eligible candidates will be shortlisted and called for interview by the Board of Management (C)In case,personalreadyemployed,wouldberequiredtosendapplicationthroughproper channel. They would be required to furnish "No Objection Certificate" from their employer at the time of interview.

Chairman, Jan Shikshan Sansthan
ONGOLE, Prakasam District, A.P.









తెరపైకి పాత బ్రాండ్లు?



- కొన్ని రోజులుగా హడావుడి
- దుకాణాల్లో మాత్రం పిచ్చి బ్రాండ్లే
- మందుబాబులను ఆకర్షించడానికేనని విమర్శలు
- దుకాణాలకు చేరకుండానే పాత బ్రాండ్లు మాయం

గుంటూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పిచ్చి బ్రాండ్లతో విసిగిపోయిన మందుబాబులను ఆకట్టుకునేందుకు.. ప్రభుత్వ మద్యం దుకాణాలకు వారిని తిరిగి రాబట్టుకునేందుకు పాత బ్రాండ్ల పేరుతో కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ హడావుడి మొదలు పెట్టాయి. ఎన్నికలకు మరో రెండు నెలల సమయం ఉండగా పాత బ్రాండ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటనలు, ప్రచారాలు ఊపందుకుంటున్నాయి.నాలుగున్నరేళ్లకు పైగా పాత బ్రాండ్ల ఊసెత్తని ప్రభుత్వం ఉన్నట్టుండి పాత బ్రాండ్లతో హడావుడి చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మద్యం బ్రాండ్ల పేరుతో ప్రభుత్వం చేస్తున్న హడావుడి మందుబాబుల కోసమా? వచ్చే ఎన్నికల కోసమా? అనేది ఇప్పుడు తేలాల్సిన ప్రశ్న. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో కొత్త బ్రాండ్లు నాసిరకంగా ఉండడంతో మందు బాబులు ముఖం చాటేస్తున్నారు. దీంతో పాత బ్రాండ్లను తెస్తామని ప్రభుత్వం కొన్ని రోజులుగా హడావుడి మొదలు పెట్టింది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో మూడు లిక్కర్ డిపోలు ఉండగా వాటి పరిధిలోని అన్ని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పాత బ్రాండ్లు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. వాటితోపాటు బాపట్ల జిల్లా పరిధిలోని చీరాల డివిజన్లోని షాపుల్లో కూడా పాత బ్రాండ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. నికోల్స్ బ్లాక్, నికోల్స్ గోల్డ్ ప్రీమియం బ్రాందీ, 100 పైపర్స్ విస్కీ, బ్లెండర్స్ ప్రైడ్ విస్కీ, రాయల్ స్టాగ్ విస్కీ, బాలెంటైన్స్ ఫైనెస్ట్ విస్కీ, ప్లాటినమ్ సుపీరియర్ వైట్ రమ్ము, ప్లాటినమ్ ఒరిజినల్ సిట్రస్ రమ్ము, వైట్ హాల్, మేన్షన్ హౌస్, ఓల్డ్ అడ్మిరల్, అరిస్టోక్రాట్ ప్రీమియం, మార్ఫియస్, టీచర్స్ తదితర బ్రాండ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలుస్తోంది.

ఓటు అడుగుతారా.. లేదా?

2024 ఎన్నికల నాటికి రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేసి, మద్యం అనేదాన్ని ఫైవ్ స్టార్ హోటళ్లకు పరిమితం చేసి, ఆ తర్వాతే ఓట్లడుగుతా.. అని ఎన్నికల ప్రచారంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పారు. ఆయన చెప్పిన మాట నెరవేర్చుకోవడానికి సరిగ్గా నెలరోజుల సమయం మాత్రమే ఉంది. ఈ నెల రోజుల్లో మద్య నిషేధం చేసి ఓట్లడుగుతారా? లేక తాను చెప్పిన మాట ప్రకారం చేయలేదు కాబట్టి ఓట్లు అడగరా అనేది సరిగ్గా నెల రోజుల్లో తేలుతుంది.

అమ్మకాలే లక్ష్యంగా అడుగులు

నాలుగున్నరేళ్లుగా దశలవారీగా అంటూ నాలుక మడతేసిన నిషేధంపై మాట తప్పి, మడమ తిప్పారు. మద్య నిషేదం మాటేమోగానీ, టార్గెట్లు పెట్టి మరీ మందుబాబులను తాగించే పనిలో పడ్డారు. టార్గెట్లు తగ్గినప్పుడల్లా కొత్తకొత్త స్కీములతో మందుబాబులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. మద్యం అమ్మకాలు భారీగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అమ్మకాలు తగ్గినప్పుడల్లా ధరలు తగ్గించి మందుబాబులు మద్యం షాపులకు దూరమవ్వకుండా జాగ్రత్త పడుతోంది. ముట్టుకుంటే షాక్ కొట్టేలా మద్యం రేట్లు పెంచి మందుబాబులను అలవాటుకు దూరం చేస్తామని చెప్పిన ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్లలో ఐదుసార్లు ధరలు తగ్గించింది. తాజాగా కిందటేడాది నవంబరు 18న ఒకసారి డిసెంబరు 29న మరోసారి మద్యం ధరలు తగ్గించింది. దీనికితోడు మద్యం దుకాణాలు తెరిచి ఉంచే సమయాన్ని ఏడాదికి ఒక గంట చొప్పున పెంచుతూ వస్తోంది. అయినప్పటికీ సంతృప్తి చెందని ప్రభుత్వం మందుబాబులను తిరిగి మద్యం దుకాణాలవైపు మళ్లించడానికి పాత బ్రాండ్ల నాటకాన్ని మొదలు పెట్టింది.

షాపుల్లో కొత్త బ్రాండ్లే..

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలో పాత బ్రాండ్ల హడావుడి మొదలై వారం రోజులకు పైగా అవుతోంది. మద్యం దుకాణాల్లో కూడా సేల్స్ బాయ్స్, సూపర్‌వైజర్లు పాత బ్రాండ్లపై ఊదరగొట్టారు. కొత్త బ్రాండ్లకు భయపడి మద్యం దుకాణాలకు దూరమైన మందుబాబులను తిరిగి రప్పించుకోవడానికి ప్రభుత్వం పాత బ్రాండ్ల పేరుతో ప్రచారం చేయిస్తోందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఆ విమర్శలకు బలం చేకూరేలా పాత బ్రాండ్లను అడపాదడపా మాత్రమే సరఫరా చేస్తూ నాసిరకం కొత్త బ్రాండ్లనే ప్రభుత్వం మందుబాబులకు అంటగడుతున్నారు. పాత బ్రాండ్లు వస్తాయని ఆశపడిన మందుబాబులు కొందరు వాటి కోసం ప్రయత్నించి నిరాశ పడుతున్నారు. ఎప్పటిలాగే నాసిరకం కొత్త బ్రాండ్లతో సరిపుచ్చుకుంటున్నారు. వారం పది రోజులుగా పాత బ్రాండ్లపై హడావుడి కనిపిస్తున్నా తమకు అందుబాటులోకి రాకపోవడంతో మందుబాబులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పాత బ్రాండ్లు అందుబాటులోకి తెస్తోంది తమ కోసమా? లేక ఎన్నికలలో పంపిణీ కోసమా అని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాత బ్రాండ్లని మద్యం దుకాణాలకు చేరకుండానే వాటిని అధికారపార్టీ నేతలు మాయం చేస్తున్నారేమోనన్న సందేహం కలుగుతోంది. ఎన్నికల్లో నాసిరకం మద్యం పంపిణీ చేస్తే ఫలితం ఉండదని భావించి ప్రభుత్వమే ఇలా అడ్డదారులు తొక్కుతోందేమోనని వారు భావిస్తున్నారు. మద్యం దుకాణాల్లో కొత్త బ్రాండ్లు తప్ప పాత బ్రాండ్లు లేకపోవడంతో వారి అనుమానాలకు బలం చేకూరుతోంది.

టీడీపీ హయాంలో..

- బియ్యం
- పంచదార , కందిపప్పు
- గోధుమలు/గోధుమ పిండి
- పామాయిల్, రాగులు/జొన్నలు/సజ్జలు

వైసీపీ పాలనలో..

- కేంద్రం ఇచ్చే బియ్యం
- అరకేజీ పంచదార (మార్కెట్ ధరతో సమానం)
- అరకొరగా కందిపప్పు

బియ్యం,చక్కెరతో.. సరి

రేషన్ సరుకులకు గండి

- చతికిల పడిన సరుకుల పంపిణీ
- రేషన్ సబ్సిడీ నిధులను దారి మళ్లించి కోత
- సన్నబియ్యంతో నిత్యావసరాలు ఇస్తామని ప్రగల్బాలు
- కేంద్రం ఇచ్చే బియ్యం, అరకేజీ పంచదార మాత్రమే సరఫరా
- బహిరంగ మార్కెట్లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నా పట్టని వైనం

చెప్పేది పెద్దపెద్ద మాటలు.. చేతల్లోకి వచ్చే సరికి అరకొరగానే అమలు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ సరుకుల పంపిణీకి ఇది సరిగ్గా సరిపోతోంది. గత ప్రభుత్వ హయాంలో రేషన్ డిపోల ద్వారా కార్డుదారులకు బియ్యం, పంచ దార, కంది పప్పు, గోధుమలు/గోధుమ పిండి, పామాయిల్, రాగులు/జొన్నలు/సజ్జలు వంటివి ఇచ్చే వ్యవస్థ ఉండేది. అయితే తాను అధికారంలోకి వస్తే ఆ సరుకులన్నీ కూడా డోర్ డెలివరీ చేస్తానని వైసీపీ అధినేత ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. అయితే అధికారం చేపట్టిన తర్వాత కేవలం బియ్యం, చక్కెర మాత్రమే పేదలకు ఇచ్చి వాటితోనే బతకమని చెబుతున్నారు. వీటిలో కూడా కేంద్రం బియ్యం ఇస్తుండగా.. మార్కెట్ ధరతో సమా నంగా ఉన్న అర కేజీ పంచదార కార్డుదారులకు అంద చేస్తున్నారు. ఈ రెండు సరుకుల కోసం ఎండీయూ వాహనం.. దానికో సైరన్.. డ్రైవర్ ఒకరు.. మరొక సహాయకుడు.. వీధుల్లో ఆ వాహ నం వద్ద కార్డు దారుల బారులు.. ఇదీ ప్రస్తుతం రేషన్ పంపిణీ తీరు. దీనిపై అటు ప్రతిపక్షాలు, ఇటు కార్డుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నా తాము పేదల కోసమే ఉన్నామని వైసీపీ పాలకులు ప్రగల్బాలు పలుకుతున్నారు.

గుంటూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): తాను అధికారంలోకి సన్న బియ్యంతో పాటు నిత్యా వసర సరుకులను పేదలకు డోర్ డెలివరీ చేస్తానని వైసీపీ అధినేత జగన్ ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. అయితే అధికా రంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల 9 నెలల నుంచి కేవలం బియ్యం, చక్కెర మాత్రమే పేదలకు ఇచ్చి వాటితోనే బతకమని చెబుతున్నారు. పేదల గురించి తరచుగా మాట్లాడే సీఎం జగన్ వారికి ప్రతీ నెలా ఇవ్వాల్సిన రేషన్ సరుకుల వద్దకు వచ్చేసరికి నాలిక మడత పెడుతు న్నారు. ఎన్నికలు పేదలకు, పెత్తందార్లకు మధ్య జరగబోతోన్నాయని పెద్దపెద్ద మా టలు చెబుతూ పేదలకు హక్కుగా రావా ల్సిన రేషన్ సరుకులకు గండి కొడుతు న్నారు. రేషన్ సబ్సిడీ నిధులను దారి మళ్లించడంతో సరుకులకు కోత పడు తుంది. తప్పనిసరి పరిస్థితుల్లో కేంద్రం నుంచి వస్తున్న బియ్యాన్ని మాత్రం నెల నెలా కార్డుదారులకు ఇస్తున్నారు. ఇక ఆ ఒక్కదానితో సరిపెడితే బాగుండదేమోనని మార్కెట్ ధరతో సమానంగా ఉన్న అరకేజీ పంచదారను అందచేస్తున్నారు. ప్రభుత్వం గత టీడీపీ, కాంగ్రెస్ ప్రభు త్వాల హయాంలో ప్రతీ కుటుంబానికి క్రమం తప్పకుండా రేషన్ సరుకులు అందేవి. వాటికి అదనంగా నెలలో మరి కొన్ని సరుకులు బయట తీసుకుంటే ఎలాంటి ఇబ్బంది లేకుండా పేదలకు భోజన అవ సరాలు తీరిపోయేవి. నేడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. తాను అధికారంలోకి వస్తే 5,10,15, 20, 25 కేజీల బస్తాల రూపంలో వలంటీర్లు ఇంటికి తీసుకొచ్చి ఇస్తారని వాగ్దానం చేశారు. అయితే అది కార్యరూపం దాల్చలేదు. కేవలం బియ్యం, చక్కెర మాత్రమే ఎండీయూ ఆపరేటర్ల ద్వారా పంపిణీ చేస్తున్నారు. కందిపప్పు ఒక నెల ఇస్తే మళ్లీ ఎప్పుడు ఇస్తారో, లేదో తెలియని పరిస్థితి. అది కూడా అందరికీ కాకుండా కేవలం కొందరికి మా త్రమే అందుతుంది. ఎవరైనా కార్డుదారు లు కందిపప్పు కావాలని అడిగినా లేదనే సమాధానం ప్రతీ నెల ఎండీయూ వాహనదారుల నుంచి వస్తుంది. గోధుమ పిండి ప్యాకెట్లు అరకొరగా ఇస్తున్నా అవి కొద్ది రోజులకే పురుగు పడుతున్నాయి. దీంతో వినియోగదారులు వాటిని తీసుకోవడం లేదు. పామాయిల్ అసలే ఇవ్వడం లేదు. బియ్యానికి బదులుగా రాగులు/జొన్నలు/సజ్జలు ఇచ్చేవారు. వాటికి కూడా వైసీపీ ప్రభుత్వం శుభంకార్డు వేసింది. ఇలా పేదలకు రేషన్ సరుకుల్లో కోత పెట్టి సబ్సిడీ రూపంలో భరించాల్సిన నిధులను దారి మళ్లిస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

పేదలపై ఆర్థిక భారం


వైసీపీ పాలనలో రేషన్ సరుకుల పంపిణీ పూర్తిగా చతికల పడిందని కార్డుదారులు విమర్శిస్తున్నారు. ఒక వైపు బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు, నూనెలు, ఇతర నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా నియంత్రణకు చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించడంలేదు. గత ప్రభుత్వాల హయాంలో మార్కెట్‌లో ధరల పెరుగుదలను అడ్డుకునేందుకు రేషన్ ద్వారా ఆయా సరుకులను అందజేసే వారు. దీంతో బహిరంగ మార్కెట్‌లో ఆయా సరుకులకు డిమాండ్ తగ్గి ధరలు అందుబాటులోకి వచ్చేవి. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దిశగా ప్రభుత్వం ఆలోచనే చేయడం లేదు. దీంతో నిత్యావసరాల ధరలు సామాన్యులకే కాదు మధ్య తరగతివర్గాలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రభుత్వ తీరుతో ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుంది. మరో వైపు రేషన్ పంపిణీ వ్యవస్థతో పెద్దగా ప్రయోజనం చేకూరడంలేదు. కిలో కంది పప్పు రకాలను బట్టి రూ.160 నుంచి రూ.200 వరకు పలుకుతుంది. రేషన్ డిపోల ద్వారా సరఫరా చేస్తే పేదలపై ఆర్థిక భారం తగ్గేది. టీడీపీ పాలనలో ప్రతి నెల కిలో కందిపప్పు రూ.40కి సరఫరా చేసేది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ధరను రూ.67కు పెంచింది. అయినా అందరికీ కందిపప్పును సక్రమంగా ఇవ్వడం లేదు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కిలో పంచదార రూ.14కు ఇచ్చేవారు. జగన్ దానిని అరకిలోకు పరిమితం చేశారు. పైగా ధరను మార్కెట్ ధరతో సమానంగా పెంచేశారు. నాడు రాగులు, జొన్నలు వంటివి కూడా రాయితీపై కార్డుదారులకు ఇచ్చేవారు. సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ తదితర పండుగ ల సమయంలో ఆయా వర్గాలకు ప్రత్యేకంగా ఉచితంగా కానుకలు అందజేసి పేదలను ఆదుకునే వారు. అయితే పేదలకు ఎంతో చేస్తున్నామని చెపుతున్న జగన్ పండుగ కానుకలను రద్దు చేశారు. రేషన్ సరుకుల పంపిణీకి ఎండీయూ వాహనాలను లక్షలు ఖర్చు పెట్టి కొనుగోలు చేశారు. ఒక్కొక్క వాహన దారుడికి నెలకు రూ.21 వేలు చొప్పున చెల్లిస్తున్నారు. ఇంత ఖర్చు చేసి కేవలం పంచదార, బియ్యం ఇవ్వడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.



టీడీపీ హయాంలో పంపిణీ చేసిన నిత్యావసరాలు (పాతచిత్రం)

కాంట్రాక్టర్లు..కుమ్మక్కు?

- కోటయ్యకు తగ్గిన తలనీలాల ఆదాయం
- గత ఏడాది కంటే రూ.19.32 లక్షల తక్కువకు టెండర్



నరసరావుపేట, ఫిబ్రవరి 28: కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో తలనీలాల సేకరణకు సంబంధించిన నిర్వహించిన టెండర్లలో కాంట్రాక్టర్లు కుమ్మక్కైయ్యారు. గత ఏడాది కంటే రూ.19.32 లక్షల తక్కువకు టెండర్ దాఖలైంది. దీంతో కోటయ్యస్వామికి తలనీలాల ఆదాయం తగ్గిపోయింది. ఈ ఏడాదికి సంబంధించి రూ.25.18 లక్షలకు టెండర్ దాఖలైందని ఆలయ అధికారులు బుధవారం తెలిపారు. గత ఏడాది రూ.44.50 లక్షలకు టెండర్ దాఖలు కాగా ఈ ఏడాది రూ.19.32 లక్షలకు తగ్గడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా ఏటా తలనీలాల ఆదాయం పెరగాల్సి ఉండగా తగ్గడం వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉందన్న ఆరోపణలున్నాయి. కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఉంటారన్న ఆరోపణలున్నాయి. అయితే ప్రముఖ ఆలయాల్లో కూడా తలనీలాల ఆదాయం తగ్గిందన్న వాదనను కార్యాలయ వర్గాలు వినిపిస్తున్నాయి. కోటప్పకొండ టెండర్ ఆమోదం కోసం దేవదాయశాఖ కమిషనర్‌కు అధికారులు లేఖ పంపారు. కమిషనర్ నిర్ణయం మేరకు టెండర్ ఆమోదం ఆధారపడి ఉంది. కమిషనర్ అనుమతి ఇవ్వకపోతే టెండర్‌ను రద్దు చేస్తామని అధికారులు తెలిపారు. ఆదాయం పెంచేందుకు అధికారులు కృషి చేస్తారా లేక తక్కువకు టెండర్ ఆమోదిస్తారో చూడాలి. అయితే టెండర్ ఆమోదం కోసం అధికారులపై అధికార పార్టీ నేతలు ఒత్తిడి తెస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది.

బూత్‌ల క్రమబద్ధీకరణకు చర్యలు

స్వేచ్ఛగా ఓటు వేసేందుకు ఏర్పాట్లు ● రాజకీయపార్టీల సమావేశంలో కలెక్టర్

బాపట్ల, ఫిబ్రవరి 28: జిల్లాలో పోలింగ్ బూత్‌ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. రాజకీయపార్టీల నాయకులతో బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ బూత్‌ల పేర్లు తప్పుగా నమోదైన వాటిని సరిచేశామన్నారు. అసంపూర్తి, శిథిలావస్థకు చేరిన భవనాల్లోని



రాజకీయపార్టీల నాయకులతో సమావేశమై మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

పోలింగ్ బూత్‌లను మార్పు చేసినట్లుగా చెప్పారు. ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న వివిధ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల ప్రకటన త్వరలోనే జారీ అయ్యే అవకాశం ఉన్నందున మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్, మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలపై రాజకీయపార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామన్నారు. సమావేశంలో డీఆర్వో సత్తిబాబు, ఆర్డీవో హేలా షారోను, వైసీపీ, టీడీపీ, బీజేపీ, సీపీఎం నాయకులు ఇనగలూరి మాల్యాద్రి, షేక్.మహ్మద్‌గౌస్‌బాషా, రామకృష్ణ, ఎన్.కోటేశ్వరరావు, బీఎస్పీ, ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరావు, ఆట్ల బాలాజిరెడి పాల్గొన్నారు.

నిబంధనల మేరకు బాధ్యతలు నిర్వహించాలి

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్‌కమిటీ(ఎంసీఎంసీ) కమిటీ తగు బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం ఎంసీఎంసీ సభ్యులతో జరిగిన సమావేశం జరిగింది. ఎన్నికలలో కమిటీ పాటించాల్సిన విధివిధానాలపై చర్చించారు. సమావేశంలో డీఆర్వో సత్తిబాబు, జిల్లా వ్యవసాయాధికారి రామకృష్ణ, కేంద్రప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి రమేష్‌చంద్ర, సమాచారశాఖ సహాయసంచాలకులు సుభాషిణి పాల్గొన్నారు.

బరిలోకి దిగకుండానే..

రమణ వాకౌట్

- గుంటూరు నుంచి పోటీకి ఎంపీ అభ్యర్థి వెనుకంజ
- బావమరిదికి బదులు బరిలోకి రోశయ్యకు అవకాశం
- పొన్నూరు నుంచి లోక్‌సభకు ఎమ్మెల్యే కిలారి వలస
- పొన్నూరు తెరపైకి మంత్రి అంబటి సోదరుడు మురళీకృష్ణ

గుంటూరు(ఆంధ్రజ్యోతి), పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 28: టీడీపీ, జనసేన పొత్తు ఖరారు.. ఆ పార్టీ అధినేతలు ఉమ్మడిగా ఎన్నికలకు శంఖారావటం పూరించటంతో వైసీపీలో వణుకు మొదలైందా.. అంటే జరుగుతున్న పరిణామా లు అవును అన్నట్లుగా ఉన్నాయి. అభ్యర్థుల ఎంపిక ఇప్పటికే పూర్తయింది. ఇక మార్పులు, చేర్పులు ఒకటి రెండు మినహా ఉండవని సీఎం జగన్ ప్రకటించిన గంటల వ్యవధిలోనే గుంటూరు లోక్‌సభ పరిధిలోనే ఇద్దరిని మార్చేశారు. గుంటూరు ఎంపీ అభ్యర్థిగా ఇప్పటికే ఖరారైన ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి తనయుడు వెంకటరమణ ఇంకా బరిలోకి దిగక ముందే ఓటమి భయంతో పోటీ నుంచి తప్పుకున్నారు. విజయావకాశాలు ఏ మాత్రం లేని గుంటూరు లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిని మూటకట్టుకోవటమే కాకుండా రూ.కోట్లు వ్యయం చేసుకోవడం అవుతుందని ఆయ న భావించారని సమాచారం. తనను పోటీ నుంచి తప్పించమని అధిష్ఠానానికి మొర పెట్టుకున్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన్ను తప్పించి ఆ స్థానంలో ఆయన బావ పొన్నూరు ఎమ్మెల్యే రోశయ్యను బరిలోకి దించారు. విశేషమేమిటంటే పొన్నూరులో విపరీతమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ స్వపక్షం సైతం వ్యతిరేకించిన రోశయ్యకు పదోన్నతి కల్పించి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దించడంపై ఆ పార్టీలోనే నిరసన వ్యక్తమవుతుంది.

కిలారికి పదోన్నతి..

వెంకటరమణ బరిలోకి దిగకుండానే వాకౌట్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆయన బావ పొన్నూరు ఎమ్మెల్యే రోశయ్యను గుంటూరుఎంపీ అభ్యర్థిగా బరిలోకి దించుతున్నట్లు వైసీపీ అధిష్ఠానం బుధవారం ప్రకటించింది. గత ఎన్నికల్లో వైసీపీ గాలిలో తొలిసారి చట్టసభలోకి అడుగుపెట్టిన రోశయ్య స్వపక్షం నుంచే తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకున్నారు. ఆయనకు టికెట్ ఇస్తే ఓడిస్తామని సొంత పార్టీ నాయకులు రోడ్డెక్కి నిరసనలు తెలిపారు. అంతేగాక తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లి పార్టీ పెద్దలకు వినతిపత్రాలు కూడా అందజేశారు. ఈ నేపథ్యంలో రోశయ్య తిరిగి గెలిచే అవకాశాలు ఏ మాత్రం లేవని అధిష్ఠానం భావించింది. అయితే ఉమ్మారెడ్డిపై గౌరవంతో ఇప్పటి వరకు రోశయ్యను కదిలించలేదు. అయితే నెల రోజుల క్రితం ఉమ్మారెడ్డి తనయుడు వెంకటరమణను గుంటూరు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో దించారు. అయితే ఆయన ఇంత వరకు కార్యరంగంలోకి దిగకుండానే పరార య్యారు.



మురళీకృష్ణ



రోశయ్య

రోశయ్య స్థానంలో మురళీకృష్ణ

రోశయ్య స్థానంలో పొన్నూరు వైసీపీ అభ్యర్థిగా మంత్రి రాంబాబు సోదరుడు బిల్డర్ అంబటి మురళీకృష్ణను బరిలోకి దించారు. మురళీకృష్ణ కుటుంబం మూలాలు పొన్నూరు మండలం మామిళ్లపల్లిలో ఉన్నప్పటికీ వారు రేపల్లె వలస వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. అయితే పొన్నూరు సీటును ఆశిస్తున్న మురళీకృష్ణ ఏడాది కాలంగా మామిళ్లపల్లిలో స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు. భజరంగ్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. అయితే మురళీకృష్ణ నియామకంపై వైసీపీలోనే భిన్నాభిప్రాయం వ్యక్తమవుతుంది.

2న గురజాలలో.. రా కదలిరా

- సభలో శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం
- నేడు వేదికను ఖరారు చేయనున్న నేతలు

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 28: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు రా కదలిరా.. బహిరంగ సభ మార్చి 2 శనివారం గురజాలలో ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీని వాసరావు బుధవారం తెలిపారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు గురజాలలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలి పారు. సభా ప్రాంగణం ఎక్కడ అనేది గురువారం టీడీపీ, జనసేన నాయకులతో కలిసి నిర్ణయిస్తామన్నారు. తొలుత మార్చి 2, 3 తేదీల్లో నరసరావుపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ భావించింది. అయితే నరసరావుపేటలో జరగాల్సిన సభను శనివారం గురజాలలో నిర్వహించేందుకు పార్టీ పెద్దలు నిర్ణయించారు. ఈ బహిరంగ సభ ద్వారా పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు.

పోస్టుమాస్టర్ చేతివాటం

- ఖాతాదారులకు రూ.20 లక్షల కుచ్చుటోపీ

చుండూరు, ఫిబ్రవరి 28: ఓ పోస్టుమాస్టర్ చేతివాటంతో రూ.20 లక్షలు మాయం చేసిన ఘటన మండల పరిధిలోని మోదుకూరులో ఆలస్యంగా వెలుగుచూసింది. ఖాతాల్లో నగదు లేకపోవడంతో ఖాతాదారులు లబోదిబోమంటూ ఆందోళనకు దిగారు. ఇందుకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు.. మోదుకూరు బ్రాంచి పోస్టాఫీసులో గత ఏడాది మే నుంచి కేదార్‌నాథ్‌గౌడ్ పోస్టుమాస్టర్‌గా పని చేస్తున్నాడు. ఖాతాదారులతో నమ్మకంగా ఉంటూ వారి ఆర్డీలు, డిపాజిట్ల పుస్తకాలను తన వద్దే ఉంచుకున్నాడు. వారిచ్చిన నగదును పుస్తకాల్లో ఎంట్రీలు వేయకుండా కేవలం తెల్ల కాగితాలపై సంతకం పెట్టి ఇచ్చేవాడు. ఖాతాపుస్తకాలు ప్రింట్ అయిన తర్వాత ఇస్తానని నమ్మించాడు. లక్షల రూపాయలు డిపాజిట్ చేసినా ఇదేవిధంగా చేసేవాడు. కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బులు వస్తాయని చెప్పి వారిచేత వేలిముద్రలు, సంతకాలు తీసుకుని, వారికి తెలియకుండానే నగదును డ్రా చేసుకోవడం ప్రారంభించాడు. దీనిని గుర్తించిన తాళ్ళ సామ్రాజ్యం, ఎ.భూలక్ష్మి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన అధికారులు నగదు లవాదేవీల్లో పెద్ద ఎత్తున అవకతవలు జరిగాయని గుర్తించారు. దీనిపై పోస్టల్ డిపార్టుమెంట్ సూపరింటెండెంట్ శౌంరి రవికిషోర్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా కేదార్‌నాథ్ గౌడ్‌ను సస్పెండ్ చేశామన్నారు. నెల రోజుల్లో విచారణ పూర్తి అవుతుందని తెలిపారు.



పోస్టాఫీసు వద్ద నిరసన తెలుపుతున్న మహిళలు

10న పి.గుడిపాడులో సిద్ధం సభ



సభ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎంపీలు విజయసాయిరెడ్డి, వెంకటరమణ, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తదితరులు

మేదరమెట్ల , ఫిబ్రవరి 28: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మార్చి 10వ తేదీన నిర్వహించే సిద్ధం సభకు 15 లక్షల మంది హాజరవుతారని రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి తెలిపారు. బుధవారం పి. గుడిపాడు వద్ద సిద్ధం సభ జరిగే ప్రాంతాన్ని విజయసాయిరెడ్డి, మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, రాజ్యాసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఏపీఐఐసీ ఛైర్మన్ జంకె వెంకటరెడ్డి, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎంఎల్‌సీ తలసిల రఘురాం, చీరాల, అద్దంకి వైసీపీ ఇన్‌చార్జిలు కరణం వెంకటేష్, పాణెం చిన్న హనిమిరెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతు వైసీపీ నిర్వహించే ఆఖరి సిద్ధం సభ మేదరమెట్లలో జరుగుతుందన్నారు. గతంలో నిర్వహించిన మూడు సభల కన్నా ఇక్కడ ఎక్కువ మంది హాజరవుతారని అంచనాతో ఉన్నామన్నారు. 98 ఎకరాలలో నిర్వహించే ఈ సభకు గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి,లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ప్రజలు హాజరవుతారన్నారు.

సభాస్థలిని పరిశీలించిన ఎస్పీ వకుల్ జిందాల్

మార్చి 10న జరిగే సిద్ధం సభాప్రాంగణాన్ని, ఏర్పాట్లను ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. బుధవారం పి. గుడిపాడు వచ్చిన ఎస్పీ సభాస్థలిని పరిశీలించడంతో పాటు వాహనాల రాకపోకలు, పార్కింగ్ తదితర అంశాలను పరిశీలించారు. ఆ యన వెంట స్థానిక చీరాల డీఎస్పీ ప్రసాద్ రావు, అద్దంకి రూరల్ సీఐ శివరామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ట్రయిల్ రన్‌పై చర్చించిన అధికారులు

11, 12 తేదీలలో విమానాలు దించే ఆలోచన

మేదరమెట్ల , ఫిబ్రవరి 28: 16వ నెంబరు జాతీయ రహదారిలో కొరిశపాడు - రేణంగివరం మధ్య నిర్మించిన అత్యవసర రన్‌వేలో విమానాల ట్రయిల్ రన్‌నిర్వహించడంపై బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్, వైమానిక దళ అధికారులు చర్చించుకున్నారు. బుధవారం ఎమర్జెన్సీ రన్‌వేను పరిశీలించిన అధికారులు ల్యాండింగ్ సమయంలో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు గురించి చర్చించారు. గతంలో విమానాలు ల్యాండింగ్ చేయకుండా ట్రయిల్ రన్ మాత్రమే నిర్వహించారు. మార్చి 11, 12 తేదీలలో విమానాల ల్యాండింగ్ చేయడంపై వైమానిక దళ అధికారులు ఎస్పీ వకుల్ జిందాల్‌తో చర్చించారు. రన్‌వేకు రెండు వైపులా 1.4 కిలో మీటర్ల పొడవునా మనుషులు, పశువులు రాకుండా బారికేడ్‌లు నిర్మించాల్సి ఉందన్నారు. ఈ నెల 10 న ముఖ్యమంత్రి సిద్ధం సభ ఇక్కడే జరుగుతున్నందున 11, 12 తేదీలలో ఏర్పాట్లు కష్టం అని అధికారులు చర్చించుకున్నారు. సిద్ధం సభకు ఏర్పాటు చేసిన ఏర్పాట్లు తొలగించేందుకు రెండు రోజులు పడుతుందని ఆ తరువాతనే వీలవుతుందన్నారు. దీనిపై వైమానిక దళ ఉన్నతాధికారులు, కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ పి. మహేష్, చీరాల డీఎస్పీ ప్రసాద్‌రావు, ఎస్‌బీ సీఐ మల్లికార్జునరావు, అద్దంకి, రూరల్, టౌన్ సీఐలు శివరామకృష్ణరెడి, కృష్ణయ్య, తహసీల్దార్ సుశీల పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సంతమాగులూరు, ఫిబ్రవరి 28 : కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారిపై సంతమాగులూరు - పుట్టావారిపాలెం గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని యువకుడు మృతిచెందాడు. ఈ సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. సమాచారం తెలిసిన వెంటనే సంతమాగులూరు సీఐ నరసింహారావు, ఎస్ఐ సురేష్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించాలి

సంతమాగులూరు, ఫిబ్రవరి 28: రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని సంతమాగులూరు సీఐ నరసింహారావు ప్రజలను కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో సీఐ , ఎస్ఐలు బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సంతమాగులూరు మండలంలోని సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను ఇప్పటికే గుర్తించామన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

చీరాల టౌన్, ఫిబ్రవరి 28: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించే విధంగా విద్యాబోధన సాగాలని డీఈవో నారాయణరావు అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అప్‌కాస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్‌తో పాటు, వివిధ రకాల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వాడరేవులో జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విద్యార్థుల నిశిత పరిశీలన, ప్రయోగాలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. దీనికి అనుగుణంగా విద్యాబోధన సాగాలన్నారు ఈకార్యక్రమంలో డీఆర్‌డీఏ శాస్త్రవేత్త మురళీ వరప్రసాద్, హెచ్‌ఎం. పి.రాధారాణి, భానుచంద్రమూర్తి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవం



ప్రాజెక్టు నమూనాలను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాసరావు

చినగంజాం, ఫిబ్రవరి 28 : మండల పరిధిలోని పలు పాఠశాలల్లో జాతీయ సైన్సు దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్సు దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన టోల్‌గేటు ప్రాజెక్టు, అనుమతి లేకుండా లోనికి ప్రవేశించే వారిని గుర్తించే ప్రాజెక్టు, రైల్వే ప్లాటుఫాం మీద యాక్సిడెంట్‌లు జరగకుండా నివారణ ప్రాజెక్టులతో పాటు పలు సైన్సు ప్రాజెక్టు నమూనాలను రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాసరావు పరిశీలించి, విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. కడవకుదురు జడ్పీ పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్.ఎం.హెలన్‌రూత్ అధ్యక్షతన సివి.రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలల వేసి నివాళులర్పించారు. మున్నంవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి విద్యార్థులు తయారు చేసిన వాయుపీడన నీటి పంపు ప్రయోగం, వస్తువులు మండటానికి గాలి అవసరం ప్రయోగాలు విద్యార్థులు, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. సీవీరామన్‌ని ఆదర్శంగా తీసుకొని ప్రయోగాలు చేస్తూ నూతన విషయాలు కనిపెట్టాలని పాఠశాల హెచ్‌ఎం మల్లారెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్లు

చీరాల,ఫిబ్రవరి 28 : చీరాల, వేటపాలెం మండలాల పరిధిలోని బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్లు అందరినీ ఆకట్టుకున్నాయి. చీరాల మండలం వాడరేవు జడ్పీ పాఠశాలలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను డీఈవో కె. నారాయణరావు సందర్శించారు. చీరాల మసీదు సెంటర్లో అసఫ్ అలీ మున్సిపల్ ఉర్దూ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు పర్యావరణం, మానవ అవయవ నిర్మాణం తదితర అంశాలకు సంబంధించి వేసిన చిత్రాలు అందరినీ అలరించాయి. వేటపాలెం మండలం పందిళ్లపల్లి జడ్పీ హైస్కూల్లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను డిప్యూటీ డీఈవో ఆర్. శ్రీనివాసరావు సందర్శించారు. అన్ని పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిషన్లు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్‌లో భారీ కుంభకోణం

చేతివాటం చూపిన అకౌంటెంట్

సొసైటీ డబ్బులు రూ.3.5 కోట్లు డ్రా..

నెలల తరబడి సొంత అవసరాలకు వాడకం

బయటకు పొక్కడంతో చాలావరకు జమ

రూ.53 లక్షలు మాత్రం గోల్‌మాల్

మూడు నెలలుగా జరుగుతున్నా పట్టించుకోని పాలకవర్గం

విచారణకు ఆదేశించిన డీసీవో

డీసీఎంఎస్‌లో భారీ కుంభకోణం జరిగింది. గత మూడు నాలుగు నెలలుగా నిధులు అక్రమంగా డ్రా చేస్తున్నా సంఘ పాలకవర్గం కాని, బిజినెస్ మేనేజర్ కాని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆ సంస్థలో పనిచేస్తున్న ఓ అకౌంటెంట్ భారీఎత్తున చేతివాటం చూపారు. ఏకంగా సంస్థ బ్యాంకు ఖాతా నుంచి కోట్లలో నిధులను డ్రా చేసి సొంత ఖాతాలో జమచేసుకున్నాడు. ఇండియన్ పొటాష్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన ఈ నిధులను తన సొంత అవసరాలకు వాడుకున్నాడు. విషయం బయటకు పొక్కడంతో కొంత మొత్తం జమచేయడం గమనార్హం. అయితే కేవలం సంస్థ అధ్యక్షులు, బిజినెస్ మేనేజర్‌కు మాత్రమే జాయింట్ చెక్‌పవర్ ఉన్న ఖాతా నుంచి అకౌంటెంట్ ఇంత పెద్దమొత్తం డ్రా చేయడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 28 : జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలో గోల్‌మాల్ చోటుచేసుకుంది. పర్యవేక్షణ లేకపోవడంతో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న బి.రామచంద్రరావు సొసైటీ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతా నుంచి అక్రమంగా రూ.3.50కోట్లు డ్రా చేసి తన సొంత ఖాతాకు జమ చేసుకున్నాడు. ఈ మొత్తంలో తిరిగి రూ.2.26 కోట్లు విడతల వారీగా సొసైటీ బ్యాంకు ఖాతాకు జమ చేశారు. మిగిలిన రూ.73.20లక్షల్లో రూ.20లక్షలను ఈనెల 15న ఐపీఎల్‌కు జమచేయగా మిగిలిన రూ.53లక్షలు గోల్‌మాల్ అయ్యాయి. ఇందులో రూ.3లక్షలు సొసైటీ కమిషన్ కావడం విశేషం. డీసీఎంఎస్‌లో జరిగిన నిధుల దుర్వినియోగంపై జిల్లా సహకారశాఖ అధికారి పి.రాజశేఖర్ విచారణకు ఆదేశించారు. ఒంగోలు సబ్ డివిజనల్ సహకారాధికారి జె రామచంద్రనాథ్‌ను విచారణాధికారిగా నియమించారు. సొసైటీలో నిధులు దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేసి వారంరోజుల్లో నివేదికను అందజేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

గతంలో కూడా ఇదే విధంగా..

డీసీఎంఎస్‌లో గతంలో కూడా నిధులు దుర్వినియోగమయ్యాయి. సొసైటీ బైలా, సహకార నిబంధనలకు విరుద్ధంగా సినిమా వ్యాపారం నిర్వహించారు. దీంతో సొసైటీ తీవ్రంగా నష్టపోయింది. ఆ సందర్భంలో ఆ నష్టానికి కారకులైన అప్పటి అధ్యక్షులు సొసైటీకి రూ.31లక్షలు చెల్లించారు. తర్వాత పాలకవర్గాన్ని ప్రభుత్వం రద్దుచేసింది. అప్పట్లో అధికారులు, సిబ్బంది మొత్తం 11 మందిపై సస్పెన్షన్ వేటుపడింది. తర్వాత వారికి ఇంక్రిమెంట్లలో కోత విధించి ఉద్యోగంలో చేర్చుకున్నారు. ఆ ఘటన మరువక ముందే అకౌంటెంట్ రూపంలో డీసీఎంఎస్‌లో మరో భారీ కుంభకోణం వెలుగులోకివచ్చింది. దీంతో ఆ సంస్థ చరిత్ర మసకబారింది.

ఎరువుల వ్యాపారంలో గోల్‌మాల్

డీసీఎంఎస్ ఎరువుల వ్యాపారంలో భారీ గోల్‌మాల్ జరిగింది. పొగాకు బోర్డు ద్వారా రైతులకు ఎరువుల సరఫరా చేసేందుకు డీసీఎంఎస్ త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంది. ఇండియన్ పొటాష్ లిమిటెడ్ ఎరువుల కంపెనీ, డీసీఎంఎస్, రైతుల మధ్య ఈ ఒప్పందం చేసుకుంది. ఆ ప్రకారం డీసీఎంఎస్ పొగాకు బోర్డుకు ఎరువుల సరఫరా చేస్తుంది. బోర్డు రైతుల ఖాతాల నుంచి డబ్బులు మినహాయించి డీసీఎంఎస్ ఖాతాకు జమచేస్తుంది. ఆ మొత్తంలో డీసీఎంఎస్ తమ కమిషన్‌ను మినహాయించుకొని మిగతా మొత్తాన్ని వెంటనే ఐపీఎల్ కంపెనీ ఖాతాకు జమ చేయాలి. అది పొగాకు బోర్డు నుంచి డీసీఎంఎస్ ఖాతాకు నిధులు జమైన రోజున లేదా రెండు రోజుల్లోపు ఆ మొత్తాలను ఎరువుల కంపెనీ ఖాతాకు జమచేయాల్సి ఉంది. అయినా బోర్డు నుంచి వచ్చిన నిధులను తమ అవసరాలకు వాడుకున్న సొసైటీ అకౌంటెంట్ నెలల తరబడి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేసి కంపెనీకి చెల్లించలేదు.

నకిలీ బిల్లులతో బురిడీ

ఐపీఎల్ కంపెనీ నకిలీ ఆర్టీజీఎస్, నెఫ్ట్ రసీదులు సమర్పించి రామచంద్రరావు కంపెనీ అధికారులను నెలల తరబడి బురిడీ కొట్టించారు. కంపెనీకి డీసీఎంఎస్ నుంచి నెఫ్ట్, ఆర్టీజీఎస్ రసీదులు వస్తున్నాయి కానీ కంపెనీ ఖాతాకు నిధులు జమకావడం లేదు. దీంతో అనుమానం వచ్చి కంపెనీ అధికారులు బ్యాంకును సంప్రదించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. డీసీఎంఎస్ ఖాతా నుంచి కంపెనీ ఖాతాకు నిధులు బదిలీ చేసేందుకు సొసైటీ చెక్కు ఇచ్చి కంపెనీ ఖాతా నెంబరులో ఒక నెంబరు మిస్ చేయడంతో ఆ నిధులు కంపెనీకి జమ కాలేదు. అలా కంపెనీకి జమ కాని నిధులు సుమారు రూ.3.5 కోట్లు సొసైటీ అకౌంటెంట్ రామచంద్రరావు డ్రా చేసి సొంతానికి వాడుకున్నారు. కంపెనీ రైతులకు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ సుమారు రూ.2.80 కోట్లు, డీఏపీ రూ.1.10 కోట్లు కలిపి మొత్తం రూ.3.91 కోట్ల ఎరువులు సరఫరా చేసింది. అయితే చెల్లింపులు ఆలస్యమయ్యాయి. కంపెనీ వారు ప్రశ్నించడంతో ఎట్టకేలకు పొటాష్‌కు సంబంధించి రూ.2.80 కోట్లు, డీఏపీకి సంబంధించి రూ.40.80లక్షలు చెల్లించారు. ఇంకా రూ.69.92 లక్షలు చెల్లించాల్సి ఉంది. అయితే ఈనెల 8న కంపెనీ అధికారులు డీసీఓను కలిసి ఫిర్యాదు చేయగా ఆయన స్పందించి సొసైటీ అధ్యక్షులు, బిజినెస్ మేనేజరుకు పదేపదే లేఖలు రాయడంతోపాటు వ్యక్తిగతంగా వారితో మాట్లాడి ఈనెల 15న మరో రూ.20లక్షలు జమ చేయించారు. ఈనెల 15లోపు నిధులు చెల్లించకపోతే సొసైటీపై సివిల్, క్రిమినల్ చర్యలకు ఉపక్రమిస్తామని వారు హెచ్చరించారు. అయినప్పటికి ఇంకా సొసైటీకి రూ.50లక్షలు చెల్లించాల్సి ఉంది.



డీసీఎంఎస్ కార్యాలయం

నిధులు డ్రా ఏలా..?

సొసైటీలో నిధుల డ్రా చేసే అధికారం అధ్యక్షులు, బిజినెస్ మేనేజర్‌కు జాయింట్ చెక్ పవర్ ఉంటుంది. సొసైటీ బ్యాంకు చెక్కుల మీద వీరిరువురు సంతకాలు లేకపోతే అవి చెల్లుబాటు కావు. వాస్తవానికి చెక్కు పుస్తకం సొసైటీ అధ్యక్షుడు లేదా బిజినెస్ మేనేజర్ వద్దే ఉండాలి. అయితే సొసైటీ అకౌంటెంట్ చెక్కు బుక్కు తన వద్దనే ఉంచుకొని రూ.3.50 కోట్లు డ్రా చేసిన వీరిరువు పట్టించుకోలేదు. బ్యాంకులో డబ్బులు డ్రా చేస్తే వెంటనే మేసేజ్ వస్తోంది. అయినా వాటిని చూడలేదు. ఇలా అకౌంటెంట్ కోట్ల రూపాయలు యథేచ్ఛగా డ్రా చేస్తున్నా వారిద్దరు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది.

వాస్తవమే.. కలెక్టర్‌కు నివేదిస్తాం: డీసీవో

డిసిఎంఎస్‌లో నిధులు దుర్వినియోగంపై డీసీవో రాజశేఖర్‌ను వివరణ కోరగా నిధుల దుర్వినియోగంపై ఇప్పటికే విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. నిధుల దుర్వినియోగంపై పాలకవర్గం, బిజినెస్ మేనేజర్‌పై చర్యల కోసం కలెక్టర్‌కు ఫైల్ పెట్టినట్లు చెప్పారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

నేటి నుంచి పొగాకు కొనుగోళ్లు

ఒంగోలు-1, కొండపిలలో ఈ వేలం

పాల్గొననున్న బోర్డు ఛైర్మన్, ఈడీలు

గతం కన్నా పెరిగిన సాగు, పంట ఉత్పత్తి

భారీగా పెరిగిన ఉత్పత్తి ఖర్చులు

కిలో రూ.250 ప్రారంభ ధర కోరుతున్న రైతులు

ఒంగోలు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రస్తుత సీజన్ పొగాకు కొనుగోళ్ల ప్రారంభం కానున్నాయి. పెరిగిన పంట సాగు విస్తీర్ణం, తదనుగుణంగా అనుమతించిన దాని కన్నా 35 నుంచి 37శాతం వరకు పెరిగిన పంట ఉత్పత్తి, అంతకు మించి భారీగా పెరిగిన ఉత్పత్తి ఖర్చులు నేపథ్యంలో గురువారం నుంచి మొదటి విడత వేలం మొదలవుతోంది. మొత్తం మూడు విడతలుగా రాష్ట్రంలో పొగాకు కొనుగోళ్లను ఈ ఏడాది చేపట్ట నుండగా తొలిదశలో జిల్లాలోని ఒంగోలు-1, కొండపి కేంద్రాల్లో ప్రారంభించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను పొగాకు బోర్డు అధికారులు పూర్తిచేశారు. రెండేళ్లుగా పొగాకు మార్కెట్ బాగానే ఉండి కాస్తంత లాభాలు పొందినప్పటికి ప్రస్తుత సీజన్‌లో పెరిగిన ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా ధరలు పెంచి ఇస్తేనే తప్ప భవిష్యత్ పంట సాగుకు భరోసా ఉండదన్న అభిప్రాయం మొత్తం రైతాంగంలో వ్యక్తమవుతోంది. ప్రతి ఐదేళ్లలో మూడేళ్ల తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొనే పొగాకు మార్కెట్ వరుసగా గత రెండేళ్ల నుంచి డిమాండ్‌తో సాగింది. పంట ఉత్పత్తి చేయగలిగిన రైతులకు లాభాలను తెచ్చిపెట్టింది. గతేడాది రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా ధరలు లభించి బ్యారన్‌కు సగటున రెండు నుంచి మూడు లక్షల వరకు మిగిలాయి.



ఒంగోలు-1 కేంద్రంలో మాక్ ఆక్షన్‌లో భాగంగా హ్యాండ్‌సెట్స్ పరిశీలిస్తున్న ఆర్‌ఎం

ఈ ఏడాది భారీగా పంట సాగు

కాగా ప్రస్తుత ఏడాది (2023-24) కూడా రాష్ట్రంలో 142 మిలియన్ల అందులో దక్షిణాదిలో 88.68 మిలియన్ కిలోలకు పొగాకు బోర్డు అనుమతి ఇవ్వగా దక్షిణాది రైతులు భారీగా పంట సాగు చేశారు. దక్షిణాదిలోని రెండు రీజియన్లలో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో 11 వేలం కేంద్రాలు ఉండగా వాటి పరిధిలో 24,005 బ్యారన్లకు లైసెన్సులు ఉండగా 29,800 మంది రిజిస్టర్ రైతులు ఉన్నారు. ఈ పరిధిలో 57,100 హెక్టార్ల విస్తీర్ణంలో పంట సాగుకు, 88.68 మిలియన్ల పంట ఉత్పత్తికి పొగాకు బోర్డు అనుమతి ఇచ్చింది. అయితే గత రెండేళ్ల మార్కెట్ సానుకూలంగా ఉండి లాభాలు రావడం, ఇతర పలు పంటలు ఆశాజనకంగా లేకపోవడం, వాతావరణ పరిస్థితుల్లో మార్పులు ఇలా అనేక కారణాలతో పంట సాగు భారీగా పెరిగి తదనుగుణంగా ఉత్పత్తి కూడా పెరిగింది. బోర్డు లెక్కల ప్రకారం దాదాపు 72,100 హెక్టార్లలో పంట సాగు కాగా సుమారు 135 నుంచి 137 మిలియన్ కిలోలు పంట ఉత్పత్తి కావచ్చని అంచనా. ఇది పొగాకు మార్కెట్‌కు తీవ్ర ప్రతికూల అంశం కాగా ఉత్పత్తి ఖర్చులు మరింతగా పెరిగాయి. ప్రధానంగా భూముల కౌలు, బ్యారన్ అద్దెలు, కూలీల వేతనాలు ఇతరత్రా అన్ని ఖర్చులు పెరిగాయి. ఒక్కొక్క బ్యారన్‌కు గతంలో సగటున రూ.5లక్షల వరకు అవుతుండగా ప్రస్తుత ఏడాది అది రూ.7లక్షలకు పైమాటగానే చెప్తున్నారు.

- దక్షిణాదిలో రీజియన్లు: 2 (ఎస్‌బీఎస్, ఎస్‌ఎల్‌ఎస్)
- వేలం కేంద్రాలు: 11 (ప్రకాశం, నెల్లూరు జిల్లాలు)
- లైసెన్స్ బ్యారన్లు: 24,005
- రిజిస్టర్డ్ రైతులు: 29,800
- అనుమతించిన సాగు విస్తీర్ణం: 57,100 హెక్టార్లు
- అనుమతించిన పంట ఉత్పత్తి పరిమాణం: 88.68 మిలియన్ కిలోలు
- సాగైన విస్తీర్ణం : 72,094 హెక్టార్లు
- పంట ఉత్పత్తి అంచనా : 135 నుంచి 137 మిలియన్ కిలోలు

ప్రారంభ ధరపైనే ఆశలు

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గురువారం పొగాకు వేలం ప్రారంభం తొలివిడతగా ఎస్‌బీఎస్ రీజియన్‌లోని ఒంగోలు-1, కొండపి కేంద్రాల్లో ప్రారంభించాలని బోర్డు అధికారులు నిర్ణయించారు. తదనుగుణంగా ఏర్పాట్లు కూడా చేశారు. ఒంగోలు-1 కేంద్రంలో గురువారం ఉదయం బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు వేలం ప్రక్రియను ప్రారంభించనుండగా కొండపిలో బోర్డు ఛైర్మన్ చిడిపోతు యశ్వంత్‌కుమార్ ప్రారంభించనున్నారు. ఒంగోలులో ఏర్పాట్లను ఆర్‌ఎం లక్ష్మణరావు పరిశీలించారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ధరలు బాగానే ఉన్నాయన్న అభిప్రాయం ఉన్నప్పటికి ఈ ఏడాది పెరిగిన ఉత్పత్తి వ్యయం, ప్రతికూల పరిస్థితుల్లో పంట సాగు అంశాలు పరిగణనలోకి తీసుకొని ధరలు మరింతగా పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గతేడాది దక్షిణాదిలో ఫిబ్రవరి 24నుంచి వేలం ప్రక్రియ ప్రారంభం కాగా తొలిరోజున కిలో రూ.200 ప్రారంభ ధర పలుకగా సగటున సీజన్ మొత్తం కిలో రూ.218.34 లభించింది. కాగా ఈ ఏడాది తొలిరోజున కిలో రూ.250 ప్రారంభ ధరగా ఇవ్వాలని అలాగే సీజన్ మొత్తంగా కిలో రూ.260 సగటు ధర లభించేలా చూడాలని రైతులు కోరుతున్నారు. అయితే ప్రారంభధర ఎంత అన్నది వ్యాపారులు బయటకు చెప్పకపోతుండగా బోర్డు అధికారులు మాత్రం ఈ ఏడాది వరకు మార్కెట్ పెద్దగా ఇబ్బందులు లేకుండా సాగిపోతుందన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.

‘పల్లెపల్లెకూ సురేష్’ ఫ్లాప్!

ప్రజల నుంచి స్పందన కరువు

ఐదేళ్లలో ఏం అభివృద్ధి చేశారని నిలదీతలు


ఊళ్లపాలెంలో పేలవంగా కార్యక్రమం

ముఖంచాటేసిన ముఖ్యనేతలు

సింగరాయకొండ, ఫిబ్రవరి 28 : రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొండపి నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్ మండలంలో నిర్వహిస్తున్న పల్లెపల్లెకూ సురేష్ కార్యక్రమం పేలవంగా సాగుతోంది. ఆయన ఉదయం నుంచి రాత్రి వరకూ గ్రామాల్లో పర్యటిస్తున్నా ప్రజల నుంచి కనీస స్పందన కరువైంది. తటస్థులు హాజరుకాకపోవడం అటుంచి సొంత పార్టీ నేతలు సైతం ముఖం చాటేస్తున్నారు. ద్వితీయ శ్రేణి నాయకుల హాజరు కూడా అంతంతమాత్రంగానే ఉంది. సురేష్ నిర్వహించే సభలు, సమావేశాలకు మండలంలో మెజారిటీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు దూరంగా ఉంటున్నారు.

సమస్యలపై నిలదీతలు

మంత్రి సురేష్ ఇప్పటికే మండలంలోని పాకల, కనుమళ్ల, శానంపూడి, పాతసింగరాయకొండ పంచాయతీల్లో పల్లెపల్లెకు కార్యక్రమం పేరిట పర్యటించారు. ఆ సమయంలో ఆయా గ్రామాల్లో వివిధ వర్గాల ప్రజలు సమస్యలపై నిలదీశారు. మౌలిక వసతులు సక్రమంగా లేవంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పాతసింగరాయకొండ ఎస్సీ కాలనీకు వెళ్లిన సురేష్‌కు చేదు అనుభవం ఎదురైంది. కాలనీలో తాగునీటి సమస్య జఠిలంగా ఉందని, పారిశుధ్యం అధ్వానంగా తయారైనా వైసీపీ పాలనలో పట్టించుకున్న దిక్కులేరని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఊళ్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టాల పేరిట నివాసయోగ్యంకాని ఇళ్ల స్థలాలను అధికారులు కేటాయించారని లబ్ధిదారులు మొరపెట్టుకున్నారు. ఊళ్లపాలెం పంచాయతీ పరిధి చలివేంద్ర దిబ్బ ఎస్సీ కాలనీలో మహిళలు ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం తమ కాలనీకి ఏమి మేలు చేసిందని ప్రశ్నించారు. మంత్రి గ్రామానికి వచ్చినా వైసీపీకు చెందిన నాయకులు, కార్యకర్తలు పట్టుమని 50 మంది కూడా హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది. సురేష్‌ను అనుసరించే కాన్వాయ్, అధికారుల హడావుడి తప్ప గ్రామస్థులు పెద్దగా బయటకు రాలేదు. గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్యనాయకులైన పాకనాటి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ పీవీరెడ్డి మంత్రి కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. వైసీపీ కేడర్ కూడా మంత్రి వైపు తొంగిచూడకపోవడంతో గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం అట్టర్‌ప్లాప్ అయ్యిందని సొంత పార్టీ నేతలు, కార్యకర్తలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.



మంత్రి సురేష్ మాట్లాడుతున్న సమయంలో పలుచుగా ఉన్న వైసీపీ శ్రేణులు

JAN SHIKSHAN SANSTHAN
ONGOLE, Prakasam District, Andhra Pradesh
(Sponsored By Ministry Of Skill Development & Entrepreneurship, Govt. of India)
Skill India
REQUIRED DIRECTOR
We are a leading voluntary agency of MSDE, Govt. of India. We provide Skill Development training in non-formal mode to the neo-literates, non-literates, school dropouts up to 12th standard, graduates and other under privileged youths in rural areas and urban slums. We are looking for a dynamic person to head JSS as a Director.
Qualification and Experience : Essential: 1. Graduation from a recognized University / Institution or equivalent 2. Seven years experience in a supervisory capacity. 3. Working knowledge of the local language both written and spoken.
Desirable : 1. Vocational Degree / Diploma 2. Experience in Administration or Management / Accounts 3. Experience in leading a team 4. Experience in heading an organisation 5. Experience in guiding / conducting of research or education.
Age : Maximum 55 years as on the last date of application.
Terms and Conditions :
- The position shall be filled purely on contractual basis for a period of ordinarily not exceeding five years out of which the first year of the first term will be the probation period.
- The BOM may consider renewal of the contract / extension of the contract period of Director for a further period of five years on the basis of performance on expiry of each five year tenure or termination of the scheme whichever is earlier.
- Age of superannuation of the Director shall be 60 years. The selected candidate will be paid by the Board of Management of the Jan Shikshan Sansthan a remuneration of Rs.20,000/- per month (all inclusive).

Interested persons may send in their application to:
The Chairman, Jan Shikshan Sansthan, Mahila Mandali, Station Road, CHIRALA - 523 155, Bapatla District, A.P. (a) The last date of receipt of applications is one month after the date of appearance of the advertisement in the newspaper (b) Eligible candidates will be shortlisted and called for interview by the Board of Management (C) In case, person already employed, would be required to send application through proper channel. They would be required to furnish "No Objection Certificate" from their employer at the time of interview.
Chairman, Jan Shikshan Sansthan
ONGOLE, Prakasam District, A.P.

AJC ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

WANTED
■ ఒంగోలు ఇంజన్ ఆయిల్ లూబ్రికెంట్స్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. గుంటూరు రోడ్, V.Grand ఎదురుగా, సెల్: 8500084544
AJO-151223

ఇంటి ఋణాలు
■ రేకుల ఇల్లు / పెంకుల ఇల్లు / స్లాబ్ ఇల్లు / వ్యవసాయ ఋణాలు / ఖాళీ స్థలాలకు / OTS పట్టాలు / కడుతున్న ఇల్లు / కట్టిన ఇల్లు / మొ॥ వాటికి తక్కువ వడ్డీకి ఇప్పించబడును. 18సం॥ సర్వీస్ ఇస్తున్నాం. సంప్ర॥ 9502466253
AJO-151034

WANTED
■ బాష ఆర్కిటెక్ట్స్, SBMC, ఒంగోలు ఆఫీసు నందు బిల్డింగ్ ప్లాన్స్ గీయుటకు ఆటోక్యాడ్ నందు అనుభవంగల ITI లేక డిప్లమో, సివిల్ చదివిన లేడీ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్: 7702244786, 8019170937
AJO-170497

అమ్మబడును
■ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్‌లో 30 గదుల స్థలం కొన్నవారికి 60 గదుల స్థలం కార్ పార్కింగ్‌కు ఫ్రీగా ఇవ్వబడును. కోటారెడ్డిగారికి దగ్గరలో 40 గదుల ఇంటి స్థలం గది 75,000/-, కొండలో మీ పెట్టుబడి రెట్టింపు అవ్వును. సెల్: 9704250705.
AJO-183681

వెంటనే కావలెను
■ ఒంగోలులో ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవంగల మేనేజర్, స్టీవార్డ్, కెప్టెన్ జంట్స్ & లేడీస్ కావలెను. సంప్ర॥ 9985095888, 9989176999.
AJO-170496

WANTED
■ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనము. జీతం: 20k. Ph: 8977639662, 8977639663
AJH-14152

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, ఉద్యోగ, వ్యాపార, బహిరంగ ప్రకటనలు, అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥
ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358
ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్ర॥
Asst-Cir-Manager. 9985411484



ఎన్టీఆర్ వారిధిపై కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నేత ఏలూరి

- రొంపేరు బ్రిడ్జిపై ఎన్టీఆర్‌వారధి నిర్మించి ఐదేళ్లు
- కేక్ కట్ చేసి టీడీపీ నేతల హర్షం

చినగంజాం, ఫిబ్రవరి 28 : పెదగంజాం గ్రామ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రజానేతగా చరిత్రలో టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిలిచారని తెలుగురైతు రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి ఆసోది సుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు పొద వీరయ్యలు అన్నారు. మండలంలోని పెదగంజాం, రాజుబంగారుపాలెం గ్రామాల మధ్య గల రొంపేరు కాలువపై ఎన్టీఆర్ వారిధి నిర్మించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎన్టీఆర్ వారిధి వద్ద బుధవారం మండల టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ పెదగంజాం గ్రామస్థులకు ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి రొంపేరుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసిన తర్వాతనే బ్రిడ్జిపై నడుచుకుంటూ వచ్చి మిమ్ములను ఓట్లు అడుగుతానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే ఏలూరి ఆ మాట నిలబెట్టుకున్నారని అన్నారు. పెదగంజాం ప్రజల దశాబ్దాల చిరకాల వాంఛ నెరవేర్చి 2019 ఎన్నికల్లో బ్రిడ్జిపై నడుచుకుంటూ వెళ్లి ఓట్లు అడిగారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఎన్టీఆర్ వారిధికి ఇరువైపుల కనీసం పూర్తి స్థాయిలో రోడ్డు వేయలేక పోయారని అన్నారు. కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గ యూనిట్ ఇన్‌చార్జ్ కొల్లా సుబ్బారాయుడు, చినగంజాం గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావు, నాయకులు కోకి భాస్కర్‌రెడ్డి, సందు శ్రీనివాసరావు, కోడూరి శ్రీనివాసరావు, వడ్లమూడి సత్యనారాయణ, అబ్దుల్ కలాంఆజాద్, బోగిరెడ్డి కోటిరెడ్డి, అద్దూరి వెంకటేశ్వర్లు, గడ్డం కోటయ్య, మండల ఐటీడీపీ అధ్యక్షులు రామాంజనేయరెడ్డి, పెదగంజాం గ్రామ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, గొనసపూడి గ్రామ ఉపసర్పంచ్ వీరాస్వామి, పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బలరాం, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

పేదలకు భరోసా కల్పించటమే లక్ష్యం

- ఎమ్మెల్యే బలరాం

చీరాల, ఫిబ్రవరి 28 : పేదలకు అన్ని విధాల భరోసా కల్పించటమే సీఎం జగన్ ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా పార్టీలకు అతీతంగా అర్హతే ఆధారంగా లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌లు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లలో భాగంగా 534 మందికి నివేశన స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను, సంపూర్ణ దళితహక్కు పథకం కింద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 144 మందికి మంజూరైన ధ్రువీకరణ పత్రాలను బలరాం, వెంకటేష్‌లు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్‌నాయక్, తహసీల్దార్ నాసరయ్య, ఎంపీడీవో శోభారాణి, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, నాయకులు అంకాళరెడ్డి, బొద్దు సుబ్బారావు, ఎన్. రాజ్‌కుమార్, నాదెండ్ల కోటేశ్వరరావు, బండారు శివ పార్వతి, కావూరి రమణారెడ్డి, ఎరిపిల్లి రమణ, గుంటూరు వెంకట సుబ్బారావు, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



వైజ్ఞానిక దృక్పథం గ్రంథాన్ని ఆవిరిస్తున్న ఉపాధ్యాయులు

వైజ్ఞానిక దృక్పథాన్ని పెంచుకోవాలి

ఇంకొల్లు,ఫిబ్రవరి 28:విద్యార్థులు వైజ్ఞానిక దృక్పథాన్ని పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా వైజ్ఞానిక సభ నిర్వహించారు.ఈ సందర్భంగా మేడూరి సత్యనారాయణ రచించిన వైజ్ఞానిక దృక్పథం గ్రంథాన్ని ఆదినారాయణ ఆవిష్కరించారు. ఇంకొల్లులో ఎంఆర్‌ఆర్,నివేదిత హైస్కూల్,ఆదర్శ హైస్కూల్‌లో సైన్సుడే సందర్భంగా వివిధ నమూనాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయసిబ్బంది పాల్గొన్నారు.



గుండ్లకమ్మ గుల్లగుల్ల

అక్రమంగా ఇసుక తవ్వకాలు

బ్రిడ్జికి ఇరువైపులా ఇష్టారీతిన తవ్వకాలు...

బ్రిడ్జి, మంచినీటి, ఎత్తిపోతల పథకాలకు ముప్పు

అద్దంకి, ఫిబ్రవరి 28: అద్దంకి ప్రాంతంలోని గుండ్లకమ్మ నదిలో యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలతో గుల్లగుల్లగా మారుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అద్దంకి-దర్శి రోడ్డులో గుండ్లకమ్మ నదిపై ఉన్న బ్రిడ్జికి ఇరువైపులా ఇష్టారీతిన ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. నిన్న మొన్నటి వరకు పంటల సాగు కు జరిగిన ఆక్రమణల పర్వం ప్రస్తుతం ఇసుక తవ్వకాలకు అడ్డాగా మారింది. పంటలసాగు చేసుకుంటూ ఆక్రమించుకున్న వారికి ఎంతోకొంత చేతిలో పెట్టి ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ పరిధి బ్రిడ్జి వరకు ఉన్నా ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఇక ఏకంగా రిజర్వాయర్ పరిధిగా ఉన్న తమ్మవరం, మణికేశ్వరం, అనమనమూరుల వద్ద కూడా తవ్వకాలు సాగుతున్నాయి.

ఇక అద్దంకి పట్టణానికి సమీపంలో బ్రిడ్జికి ఇరువైపులా ఇసుక తవ్వకాలు చేస్తుండటంతో అసలే అంతంత మాత్రంగా ఉండి శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జికి అత్యంత సమీపం వరకు ఇసుక తవ్వకాలు చేస్తుండటంతో ఏ సమయంలో ఏ రూపంలో ప్రమాదం పొంచి ఉంటుందోనన్న ఆందోళన నెలకొంది. ఇక ఎత్తిపోతల పథకాల వద్ద కూడా ఇసుక తవ్వకాలు జరుగుతుండటంతో నీటి నిల్వ ఉండే అవకాశం లేకుండా పోతుందన్న ఆందోళన రైతులలో నెలకొంది. ఇక అద్దంకి పట్టణంతో పాటు పలు గ్రామాలకు మంచినీటిని సరఫరా చేసే ఊటబావుల చెంత కూడా ఇసుక తవ్వకాలు ఇష్టారీతిన జరుగుతున్నాయి. ఇక మంచినీటి పైప్‌లైన్‌లు కూడా పగిలిపోతున్నాయి. ఇలా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవటం పలు విమర్శలకు తావిస్తోంది.



గుండ్లకమ్మ నదిలో బ్రిడ్జికి రెండు వైపులా జరుగుతున్న ఇసుక తవ్వకాలు



అధికారులకు సూచనలు ఇస్తున్న బాపట్ల ఆర్డీవో రవీందర్

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

బాపట్ల ఆర్డీవో రవీందర్

పర్చూరు, ఫిబ్రవరి 28: ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాలని, అందుకు అధికారులు సంసిద్ధం కావాలని పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జి.రవీందర్ అన్నారు. బుధవారం స్థానిక రాజ్యలక్ష్మి కల్యాణ మండపంలో ఆర్డీవో అధ్యక్షతన పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సెక్టార్, ఫ్లయింగ్ స్క్వాడ్, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అధికారులు, వ్యయ పరిశీలకు, వివిధ టీం పోలీసు అధికారులకు త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించటమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలన్నారు. ఎలాంటి అసాంఘిక చర్యలకు తావులేకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణకు కేటాయించిన అధికారులు ఎలాంటి నిర్లక్ష్య వైఖరి అవలంబించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో పర్చూరు తహసీల్దార్ సీహెచ్.సుబ్బయ్య, మార్టూరు కె.సంధ్యశ్రీ, యద్దనపూడి వై.నాగరాజు, ఇంకొల్లు ఎం.ప్రమీల, చిన్నగంజాం జీవీఎస్.ఫణీంద్ర బాబు, కారంచేడు మెహర్‌బాబు, బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ, చీరాల డీఎస్పీ బి.ప్రసాద్, ఇంకొల్లు బి.శ్రీనివాసరావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ పి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలపై మంచు దుప్పటి

పొగ మంచుతో ప్రజల ఇబ్బందులు

ఉదయం 10 గంటల వరకు కనిపించని రోడ్లు

ఈ ఏడాదికి ఇంతలా ఎప్పుడూ లేదంటున్న ప్రజలు

బల్లికురవ. ఫిబ్రవరి 28 : మండలంలోని పలు గ్రామాలను బుధవారం మంచు దుప్పటితో కప్పేసింది. తెల్లవారిన తరువాత పొగ మంచు ఎక్కువ అయి ఉదయం పది గంటల వరకు రోడ్లు కనిపించకుండా పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాల డ్రైవర్లు అయితే లైట్లు వేసుకొని నెమ్మదిగా ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది కాలానికి ఇప్పుడు కురిసినంత మంచు ఎప్పుడూ కురవదలేదని ప్రజలు చర్చించుకున్నారు.

బల్లికురవ మండలంలోని పలు గ్రామాల్లో పొగ మంచు వర్షాన్ని తలపించేలా పడింది. దీంతో రోడ్లు కూడా కనిపించలేదు. రెండు అడుగుల దూరంలో ఉన్న వారు కూడా ఒకరికి ఒకరు కనిపించలేదు. బల్లికురవ- అద్దంకి రోడ్డు మంచు దుప్పటిలా మారటంతో వాహనాలపై వచ్చే ప్రజలు భయం భయంగా ప్రయాణం సాగించారు. కొద్దిపాటి దూరం బైకులపై ప్రయాణం చేస్తే దుస్తులు కూడా మంచుతో తడిచి పోయాయి. అద్దంకి - నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిలో అయితే మంచుతో రహదారి కనిపించక భారీ వాహనాలను డ్రైవర్లు కొద్ది సేపు నిలుపుదల చేసి తరువాత వెళ్లారు. సూర్యుడు కనిపించకపోవటంతో ప్రజలు ఎండ కోసం ఎదురు చూపులు చుశారు. వేసవి కాలం వస్తున్న తరుణంలో పొగ మంచు ప్రభావంతో మరింత ఎండలు పెరిగే అవకాశం ఉంటుందని పలువురు తెలిపారు.



ఉదయం పది గంటల సమయంలో ముంచు దుప్పట్లో బల్లికురవ ప్రాంతం



రహదారిని కమ్మేసిన పొగమంచులో లైట్లు వేసుకొని వస్తున్న వాహనం

సమస్యలను గుర్తించాలని టైలర్ల ర్యాలీ

మార్టూరు, ఫిబ్రవరి 28: రాష్ట్ర ప్రభుత్వం టైలర్ల సమస్యలను పరిష్కరించాలని మండల టైలర్ల సంఘం అధ్యక్షులు పఠాన్ ఖాదర్ వలి అన్నారు. బుధవారం టైలర్ల దినోత్సవం సందర్భంగా మార్టూరు ఉదయం సెంటర్లో టైలర్ల జండాను ప్రయివేటు వైద్యులు తుర్లపాటి శ్రీనివాసరావు ఎగుర వేశారు. అనంతరం సెంటరు నుంచి విశ్రాంత ఉద్యోగుల భవనం వరకు ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించాలని ర్యాలీ నిర్వహించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన సభలో పలువురు టైలర్లు సమస్యలపై మాట్లాడారు. తరువాత సీనియర్ టైలర్ పఠాన్ ఖాదర్ వలిని టైలర్లు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావుల బాపయ్య, తగెడ్ల ఆంజనేయులు టైలర్లు ఖాజావలి,యం. బాల నాగేశ్వరి, హుస్సేన్, ఆదిల్ వలి, లక్ష్మి, సుభాని, రజియా, ఇందు, సుభాని, కాలేషా, యం పోతురాజు, బి. పౌల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ దినోత్సవం

ఇంకొల్లు : స్థానిక రోటరీక్లబ్ భవనంలో శ్రీమాత మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.గ్రామంలో ర్యాలీ నిర్వహించారు టైలరింగ్ వృత్తిలో కొనసాగుతూ పలువురు మహిళలను తీర్చిదిద్దిన ఇంకొల్లుకు చెందిన షేక్ నసీంను సత్కరించారు.

వేడుకగా వరసిద్ధి వినాయకస్వామి ఆలయ ప్రతిష్ఠ

పూజా కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులు

బల్లికురవ. ఫిబ్రవరి 28 : బల్లికురవ గ్రామస్థుల సమష్టి కృషితో నూతనంగా నిర్మించిన వర సిద్ధి వినాయకస్వామి దేవాలయ వాయు ప్రతిష్ఠ బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతిష్ఠాచార్యులు కొప్పరపు సుబ్బయ్య పర్యవేక్షణలో వేద పండితులు ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించారు. మూడు రోజుల నుంచి జరుగుతున్న పూజ కార్యక్రమాలు ప్రతిష్ఠతో ముగిశాయి. సుమారు రూ.35 లక్షల ఖర్చు చేసి గ్రామస్థులు దాతల సహకారాన్ని తీసుకొని వర సిద్ధి వినాయక స్వామి దేవాలయాన్ని నిర్మించారు. దేవాలయ ప్రతిష్ఠతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా దేవాలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రతిష్ఠలో భాగంగా దేవాలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తన అన్నదానాన్ని నిర్వహించారు.



బల్లికురవలో వరసిద్ధి వినాయకుడిని ప్రతిష్ఠిస్తున్న భక్తులు, వేద పండితులు

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

మార్టూరు, ఫిబ్రవరి 28: ప్రతి విద్యార్థి సైబర్ నేరాలపై, డిజిటల్ పేమెంట్ల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ రాజ శేఖర్ అన్నారు. బుధవారం మార్టూరులోని శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా బ్యాంకు మేనేజరు రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బ్యాంకు అకౌంట్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.విద్యార్థులడబ్బుల కోసం మొబైల్ లోన్‌యాప్ ద్వారా ఆన్‌లైన్ లోన్‌లు తీసుకుంటున్నారని, తద్వారా ఇబ్బందులలో పడతారన్నారు. వాటిని తీర్చలేక ఆర్థిక ఇబ్బందులకు గురై ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులు కూడా ఉన్నారన్నారు. అందువలన వాటి జోలికి వెళ్ల వద్దన్నారు. ఒక వేళ ఆన్ లైన్ మోసాలకు గురయినట్లయితే 1930 టోల్ నంబరుకు కాల్ చేసి సమీపంలోని బ్యాంకు మేనేజరును కలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారి దేవరకొండ ప్రవీణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.సురేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అవగాహన కలిగిస్తున్న కెనరా బ్యాంక్ మేనేజరు రాజశేఖర్

ఆలోచనా శక్తిని పెంచేందుకు ఎగ్జిబిషన్లు దోహదం

చీరాల , ఫిబ్రవరి 28 : విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదపడతాయని డాక్టర్ ప్రశాంత్ అన్నారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న శ్రీగౌతమి విద్యాసంస్థల్లో బుధవారం సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. డాక్టర్ ప్రశాంత్ ముఖ్యఅతిథిగా హాజరై సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. విద్యాసంస్థల ఎండీ ఎం. వెంకటేశ్వర్లు(ఎంవీ), ప్రిన్సిపల్ రూఫస్‌లతో కలసి ఆయన విద్యార్థులు తయారు చేసిన ప్రయోగ నమూనాలను పరిశీలించారు. కార్యక్రమంలో శ్రీగౌతమీ విద్యాసంస్థల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీగౌతమి విద్యాసంస్థల్లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ ప్రశాంత్, పక్కన ఎండీ ఎం.వీ, ప్రిన్సిపల్ రూఫస్

సైన్స్ ప్రయోగాలపై ఆసక్తిని పెంచుకోవాలి

అద్దంకిటౌన్ : సైన్స్ ప్రయోగాల పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచుకుని ఆ రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్ఐ డి. రత్నకుమారి అన్నారు. బుధవారం అద్దంకి పట్టణంలోని భాష్యం స్కూల్‌లో జాతీయ సైన్స్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఐ డి. రత్నకుమారి హాజరై విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రయోగాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీఎల్ శాస్త్రి, హెచ్ఎం కాకాని కల్పన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కట్టకిందపాలెం ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ అంశాలకు సంబంధించి సైన్స్ ప్రయోగాలను తయారు చేశారు. ఈప్రయోగాలను ఎంఈవో బి. సుధాకరరావు ముఖ్య అతిగా హాజరై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుబ్బారావు, కాంప్లెక్స్ చైర్మన్ కె. శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ సలీమ, సీఆర్‌పీ పుణ్యవతి, ఉపాధ్యాయురాలు సందిరెడ్డి శ్యామలదేవి, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

5న బీసీల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

మార్టూరు, ఫిబ్రవరి 28: టీడీపీ ఆధ్వర్యంలో వచ్చే నెల 5 వతేదీన చిన గంజాం లోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో జరగనున్న బీసీల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ నాయకులు కామినేని జనార్దన్ కోరారు. బుధవారం సాయంత్రం మార్టూరులో పార్టీ కార్యాలయం వద్ద మండల బీసీ టీడీపీ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చినగంజాంలో జరగనున్న బీసీ నాయకుల సమావేశంపై చర్చించారు. తెలుగుదేశం పార్టీకి వెన్నెముకైన బీసీలు అధిక సంఖ్యలో తరలివచ్చే విధంగా అందరూ కృషి చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తాటి నాగేశ్వరరావు, తన్నీరు బోదయ్య నక్కా రాఘవులు, వాటపల్లి ఏడుకొండలు, కొక్కిలిగడ్డ రామాంజనేయులు, వర్లమూడి వెంకయ్య, నరహరి శ్రీనివాసరావు, సురేష్, పోలూరి సింగయ్య గుంజి వెంకట్రావు, ముక్తిపాటి పర్వతాలు, గొట్టిపాటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



మార్టూరు టీడీపీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న నాయకులు కామినేని జనార్దన్

హైస్కూల్ పేరు మార్పుపై విచారణ

వేటపాలెం(చీరాల),ఫిబ్రవరి 28 : మండలంలోని పందిళ్లపల్లి హైస్కూల్ ఎప్పుడెప్పుడు ఏ పేరుతో ఉంది. పేరు మార్పునకు కారణాలు. అందుకు సంబంధించి ఆ పాఠశాల పూర్వవిద్యార్థుల ఫిర్యాదుపై డిప్యూటీ డీఈవో ఆర్. శ్రీనివాసరావు బుధవారం విచారణ నిర్వహించినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఉపాధ్యాయుడికి ఏపీటీఎఫ్ నేతల సత్కారం



కోటవారిపాలెంలో ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న ఏపీటీఎఫ్ నేతలు

బల్లికురవ. ఫిబ్రవరి 28 : మండలంలోని కోటవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ముకిరి పుష్పరాజ్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను మండల ఏపీటీఎఫ్ సంఘ నేతలు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అమృతపూడి శేఖర్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలు అందించిన పుష్పరాజ్ మాస్టర్ సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం పాఠశాలలో అభినందన సభ నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు గోలి శ్రీనివాసరావు, జోహార్, కోటయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

6న మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశం

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 28: అద్దంకి మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశం మార్చి 6 న ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు హాలులో మండల పరిషత్ అధ్యక్షురాలు అవిశన జ్యోతి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో జీవీ సత్యనారాయణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

దుద్దుకూరులో ప్రత్యేక పూజలు

దుద్దుకూరు(ఇంకొల్లు),ఫిబ్రవరి 28: మండలంలోని దుద్దుకూరు గ్రామంలో శ్రీచెన్నకేశవ స్వామి ఆలయ జీర్ణోద్ధరణలో భాగంగా బుధవారం రాత్రి ఆలయప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవతా మూర్తులను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. దేవతా మూర్తుల విగ్రహాలను బాలాలయంలో ప్రతిష్ఠించేందుకు ప్రముఖ వేదపండితులు నారాయణ రమణాచార్యులు వారి రుత్విక్ బృందం నేతృత్వంతో హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న గ్రామస్థులు

నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

చీరాల,ఫిబ్రవరి 28 : స్థానిక మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాల్లో గురువారం ఉదయం 11 గంటలకు చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరుగుతుందని కార్యాలయ ప్రతినిధులు బుధవారం తెలిపారు. సమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, సంబంధిత అధికారులు హాజరుకావాలని వారు కోరారు.

దగ్గుబాడులో నేత్రదానం

ఇంకొల్లు,ఫిబ్రవరి 28: ఇంకొల్లు రోటరీ అవయదానకమిటీ ఆధ్వర్యంలో దగ్గుబాడులో బుధవారం నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన చలిచం కోటేశ్వరరావు(84) మృతి చెందగా కుటుంబసభ్యుల సహకారంతో గుంటూరు శంకర కంటి వైద్యులు మృతిని నేత్రాలను సేకరించారు. నేత్రదానంకు సహకరించిన మృతుని కుటుంబసభ్యులను రోటరీఅవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, అధ్యక్ష కార్యదర్శులు కరి కమలేశ్వరరావు,జెట్టి స్వామి అభినందించారు.

బైక్‌ను ఢీకొని చోదకుడు మృతి



తేళ్ల శేషగిరి

మార్టూరు, ఫిబ్రవరి 28: జాతీయ రహదారిపై మండల పరిధిలో గుంటూరు వైపు బొల్లాపల్లి టోల్ ప్లాజాకు సమీపంలో ముందు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి ఢీకొని ద్విచక్రవాహనదారుడు తేళ్ల శేషగిరి (40) తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో మృతిచెందాడు.ఈ సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. మృతుడు శేషగిరిది కొరిశపాడు గ్రామం. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని పోలీసులు తెలిపారు. వ్యక్తిగత పనులు నిమిత్తం కోనంకి గ్రామానికి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలిసింది. మృతుని భార్య దివ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఈవీఎంలపై అవగాహన

ఇంకొల్లు,ఫిబ్రవరి 28: రానున్న ఎన్నికల దృష్ట్యా మండలంలోని ఇంకొల్లు, గంగవరం,గొల్లపాలెం గ్రామాలలో ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కలిగించారు. ఈవీఎంల ద్వారా తమ ఓటు హక్కును ఏవిధంగా వినియోగించుకోవాలో వివరించారు. వీఆర్వో కృష్ణప్రసాద్, రేణుక, ఏఎస్‌వో పుష్పలత, బీఎల్వోలు పాల్గొన్నారు.



ఇంకొల్లులో ఈవీఎంలపై అవగాహన కలిగిస్తున్న సిబ్బంది

టైలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

అద్దంకి, ఫిబ్రవరి 28 : టైలర్ల సమస్యలను తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిష్కరిస్తుందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ అన్నారు. టైలర్స్ డే సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రసన్నాంజనేయ కాంప్లెక్స్‌లో జెండాను ఆవిష్కరించారు. అనంతరం షాదీఖానా వరకు ర్యాలీ నిర్వహించారు. విలియమ్ హావే, కేఎం స్వామి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం షాదీఖానాలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సహకారంతో ఆరుగురు పేద టైలర్లకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. టీడీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ ఫణీంద్రబాబు, టీడీపీ నేతలు సారథి, చిన్ని శ్రీనివాసరావు, కాకాని అశోక్, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, ధర్మవరపు నరసింహారావు, కౌన్సిలర్లు కంపా రజనీ, అత్తులూరి రమేష్, జహీరా, అసోసియేషన్ అధ్యక్షుడు గోరంట్ల అచ్చయ్య, మదీనా, ఖాశిం, వలి, కరిముల్లా పాల్గొన్నారు.



విలియమ్స్ హావే, కెఎంస్వామిల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు, టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



సోమశిలలో 17.091 టీఎంసీల నిల్వ



అనంతసాగరం, ఫిబ్రవరి 28 : సోమశిల పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా బుధవారం నాటికి జలాశయంలో 17.091 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధి కారులు తెలిపారు. దిగువ డెల్టాకు 2,500, ఉత్తరకాలువకు 600, దక్షిణ కాలువకు 550 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.



కౌన్సిల్ సమావేశంలో సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్న మేయర్ స్రవంతి

అంతా అంకెల గారడి!

- వాస్తవాలకు విరుద్ధంగా కార్పొరేషన్ 'పద్దు' • గతేడాది ఖర్చులపై కార్పొరేటర్ల విస్మయం
- చిన్న సమస్యనూ పరిష్కరించలేనప్పుడు వందల కోట్ల బడ్జెట్ ఎందుకు?
- రెండున్నరేళ్లయినా మాకు శిక్షణ ఏది! • అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం
- రూ.437.01 కోట్లతో బడ్జెట్‌కు ఆమోదం

నెల్లూరు (సిటీ), ఫిబ్రవరి 28 : భారీ ఆర్థిక వ్యయంతో పద్దును రూపొందించిన కార్పొరేషన్ అధికారులు నగరాభివృద్ధిని కాగితాల్లో చూపుతూ బుధ వారం కౌన్సిల్ హాల్లో మేయర్ స్రవంతి అధ్యక్షతన ప్రవేశ పెట్టిన 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఆద్యంతం అంకెల గారడీ అంటూ అధికార వైసీపీ కార్పొరేటర్లే ఆక్షేపించారు. వాస్తవాలకు భిన్నంగా పద్దులను లెక్కించారన్న సభ్యులు పద్దులో పొందుపరిచిన నిధులు కార్పొరేషన్‌లో ఎక్కడున్నాయో చూపాలని ప్రశ్నించారు. ఇంతింత నిధులు ఖాతాల్లో ఉన్నట్లైతే చేసిన పనులకు బిల్లులు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. గతేడాది బడ్జెట్ కేటాయింపుల్లో చూపిన ఖర్చులను పరిశీలించిన కార్పొరేటర్లు విస్మయానికి గురయ్యారు. బడ్జెట్ అంచనాలు, ఖర్చులు వాస్తవిరుద్ధంగా ఉన్నాయంటూ ముక్త కంఠంతో వ్యతిరేకించారు. చివరిగా రూ.437.01 కోట్ల బడ్జెట్‌కు ఆమోద ముద్ర వేశారు.

● ఆ రూ.90 కోట్లు ఎక్కడివి!?

2023-24 ఆర్థిక సంవత్సరంలో జమ, ఖర్చులు పోను రూ.8.95 కోట్లు కార్పొరేషన్ ఖజానాలో మిగిలిన సొమ్ముగా అంచనా వేసి చూపిన అధికారులు అదే ఏడాది రూ. 99.21 కోట్లతో ప్రారంభ నిల్వ ఖజానాలో ఉన్నట్లు లెక్కకట్టడాన్ని సభ్యులు ఆక్షేపించారు. హఠాత్తుగా రూ.90 కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. వివిధ ఖాతాల్లో ఉన్నట్లు అధికారులు సమాధానం ఇవ్వగా ఇన్ని నిధులు ఖాతాల్లో ఉంటే చేసిన పనులకు బిల్లులు ఎందుకు మంజూరు చేయడం లేదని కార్పొరేటర్లు నిలదీశారు.

నిధులైతే ఉన్నాయి కానీ వాటిని మంజూరు చేసే అధికారం ప్రభుత్వం చేతిలో ఉందని చెప్పడంతో ఒక్కసారిగా సభ్యులు విస్మయానికి గురయ్యారు. 15వ ఆర్థిక సంఘం ఖాతాలో ఏకంగా రూ.60 కోట్లు ఉన్నా రూపాయి కూడా ఇవ్వలేని స్థితిని అధికారులు కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. తాజా బడ్జెట్‌లో పద్దు కూర్పు అంకెల గారడిని తలపిస్తుందంటూ సాక్షాత్తు వైసీపీ కార్పొరేటర్లే వ్యాఖ్యానించడం సమావేశంలో ఆశ్చర్యాన్ని కలిగించగా, గతేడాది బడ్జెట్ ఖర్చులు విస్మయానికి గురి చేస్తున్నాయని వాపోయారు. తాము కార్పొరేటర్లగా గెలిచి రెండున్నరేళ్లు పూర్తియినా ఇప్పటి వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించలేదని, అందుకు రూ.10 లక్షలు కేటాయించి కూడా వాడకపోవడం అభ్యంతరకరమన్నారు.

● దోమల నివారణ ఖర్చు ఎంత?

నెల్లూరులో దోమల నివారణకు ఆయిల్ బాల్స్, స్ప్రేయింగ్‌కు రూ.5 లక్షలు, ఫాగింగ్ మిషన్ల ఆయిల్‌కు రూ.4 లక్షలు ఖర్చు చేసినట్లు చూపడ పై కార్పొరేటర్లు మండిపడ్డారు. ఇదీ వాస్తవానికి విరుద్ధంగా ఉందన్నారు. ఏ కాలువలో ఆయిల్ బాల్స్ వేశారో చూపాలని ప్రశ్నించారు. ఉద్యోగుల జీతభత్యాలపైనా అభ్యంతరం వ్యక్తం చేసిన సభ్యులు పారిశుధ్య విభాగంలో ఎంతమంది కార్మికులు ఉన్నారో స్పష్టత లేదన్నారు. అనేక సమావేశాల్లో లెక్కలడిగితే ఒక్క అధికారి కూడా చెప్పడం లేదని మండిపడ్డారు. అంటువ్యాధుల నివారణకు రూ.10 లక్షలు కేటాయించినా రూపాయి కూడా ఖర్చు చేయలేదని, రోడ్ల పై పశువుల నియంత్రణకు రూ.26 లక్షలు, కుక్కల నియంత్రణకు రూ.35 లక్షలు ఖర్చు చేయడంపై వాస్తవ లెక్కలు తెలపాలని డిమాండ్ చేశారు. నిత్యం బజార్లు, రోడ్లపై పశువులు తిరుగుతుంటే ఎక్కడ నియంత్రించారంటూ ప్రశ్నించారు. నెల్లూరులో అమలులోలేని ట్రాఫిక్ సిగ్నల్స్‌కు నిధులు ఎందుకు కేటాయిస్తున్నారని నిలదీశారు. డివిజన్లలో చిన్న సమస్యను కూడా పరిష్కరించలేనప్పుడు వందల కోట్ల బడ్జెట్ ఎందుకంటూ సభ్యులంతా ముక్తకంఠంతో వ్యతిరేకించి అనంతరం రూ.437.01 కోట్లకు ఆమోదముద్ర వేశారు.

● జగన్ నామస్మరణ

ఈ బడ్జెట్ సమావేశం ఓ దశలో అధికార పార్టీ కార్యకర్తల సమావేశాన్ని తలపించింది. కార్పొరేటర్లు విజయ భాస్కర్‌రెడ్డి, బొబ్బల శ్రీనివాస్‌యాదవ్‌లు మళ్లీ జగన్‌ను సీఎం చేసేందుకు మనమందరం కష్టపడి పని చేయాలని, సిటీ అభ్యర్థి ఖలీల్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో కౌన్సిల్‌కు వచ్చిన డిప్యూటీ మేయర్ ఖలీల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా సాధికారత అంటే ఇదేనా!?





మాట్లాడుతున్న కార్పొరేటర్లు అశ్విని, కామాక్షి

- ఏం చెప్పినా పట్టించుకోవడం లేదు
- అధికారుల తీరుపై మహిళా కార్పొరేటర్ల అసహనం
- నగర సమస్యలపై సభ్యుల ఏకరువు

నెల్లూరు (ఆంధ్రజ్యోతి) : 'మహిళా సాధికారత అంటే ఇదేనా..? మహిళా కార్పొరేటర్లను అధికారులు, ఉద్యోగులు పట్టించుకోవడం లేదు. మేము సమస్యలను చెప్పినా స్పందించడం లేదు.' అంటూ పలువురు మహిళా కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో మహిళా కార్పొరేటర్లు తమ సమస్యలను ప్రస్తావించారు. కార్పొరేటర్లు అశ్విని, కామాక్షిదేవిలు తమకు ఎదురైన ఇబ్బందులను సమావేశంలో చెప్పారు. తమ డివిజన్‌లో కరెంటు స్తంభం లేక కర్రపై కరెంటు తీగలు కట్టారని, ఇక్కడ స్తంభం ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని కామాక్షి దేవి చెప్పగా, తమ డివిజన్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని స్పందనలో తానే స్వయంగా ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని అశ్విని చెప్పారు. 'కార్పొరేటర్లను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. మాకేం చేతకాదని, ఏ పనీ చేయలేరని ఎగతాళి చేస్తున్నారు' అంటూ ఓ కార్పొరేటర్ ఆవేదన వ్యక్తం చేయగా, 'మమ్మల్ని పట్టించుకోవడం లేదు. కనీసం సమాచారం ఇవ్వడం లేదు. మమ్మల్ని ప్రజల్లో నవ్వులపాలు చేయవద్దు' అంటూ మరో కార్పొరేటర్ అసహనం వ్యక్తం చేశారు. నగరంలో దోమల సమస్య విపరీతంగా ఉందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కానీ ఎక్కడా కూడా ఆయిల్ బాల్స్ వేయడం, కాలువల్లో పూడిక తీయడం, ఫాగింగ్ చేయడం జరగడం లేదని పలువురు కార్పొరేటర్లు ప్రస్తావిం చారు. 'గడప గడపకు మన ప్రభుత్వం కింద ఒక్కో సచివాల యానికి రూ.70 లక్షలు మంజూరు చేశారు. కానీ కొన్ని వర్కులు జరుగుతుండగా మరికొన్ని జరగడం లేదు. బిల్లులు రావన్న భయంతో కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదు. కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు మొదలుపెట్టించేలా అధికారులు చొరవ తీసు కోవాలి. సచివాలయాల్లో వీఆర్వోలు దారుణంగా తయారయ్యారని, ప్రతి పనికీ ఒక రేటు కట్టి వసూలు చేస్తున్నారని కొంతమంది కార్పొరేటర్లు ప్రస్తావించారు. ఒకటన్నర నెల నుంచి నీళ్లో.. నీళ్లో.. అని మొత్తుకుంటున్నా అధికారులు పట్టించుకోవడంలేదని కార్పొరేటర్ సత్తార్ వ్యాఖ్యానించారు. ఇలా మరికొన్ని సమస్యలపై కూడా కార్పొరేటర్లు సమావేశంలో ప్రస్తావించారు. కాగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ నుంచి ఒక్క అధికారి కూడా బడ్జెట్ సమావేశానికి హాజరుకాకపోవడంతో బాధ్యులకు షోకాజు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్‌ను మేయర్ స్రవంతి ఆదేశించారు.



కండలేరు డ్యాం ముందు చేసిన పొర్లుకట్ట పనులు

చేసిన పనులకు బిల్లులేవి!?

- రూ.10వేల పనులూ చేయలేని దుస్థితి • 'సోమశిల'పై వీడని నిర్లక్ష్యం

అనంతసాగరం, ఫిబ్రవరి 28 : జిల్లావ్యాప్తంగా 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు లక్షలాది మంది గొంతు తడుతపుతున్న మహోత్తర జలనిధి సోమశిల ప్రాజెక్టు. అయితే, పాలకులు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో డ్యాం పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతోంది. నిధులు కేటాయించడంలో నెలకొన్న నిర్లక్ష్యం ములంగా సమస్యలు పదిలంగా ఉన్నాయి. కనీసం రూ.10 వేల ఖర్చుతో చేయాల్సిన పనులకు సైతం బిల్లు చెల్లించకపోవడంతో చిన్నపాటి కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. జలాశయం ముంగిట ఆప్రాన్ వద్ద చేసిన పనులకు సుమారు రూ.25 కోట్లు రావాల్సి ఉంది. అయితే, నిధులు మంజూరు కాకపోవడంతో ఏడాదిన్నరగా కాంట్రాక్టర్ పనులు ఆపేశారు. ఇక రెండేళ్ల క్రితం డ్యాం వద్ద విద్యుత్ సరఫరా, దీపాల ఏర్పాటుతోపాటు తదితర పనులు రూ.11 లక్షలతో చేయగా ఇంతవరకు సంబంధిత కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇవ్వలేదు. ఇదే తరహాలో పొర్లు కట్టల అభివృద్ధి, రివెట్‌మెంట్లపై చెట్ల తొలగింపు తదితర పనులకు నిధులు మంజూరు కావాల్సి ఉంది. సార్వత్రిక ఎన్నికలు తగ్గరపడుతున్న క్రమంలో కాంట్రాక్టర్లు ఆందోళనకు గురువుతున్నారు.



దర్జీల సంబరం

టైలర్స్‌డే సందర్భంగా బుధవారం జిల్లావ్యాప్తంగా దర్జీలు ప్రదర్శన నిర్వహించారు. అల్లూరులో జరిగిన ర్యాలీలో టైలర్లు ఉత్సాహంగా పాల్గొని చేనేత కార్మికులకు ఇస్తున్న గుర్తింపు కార్డులు, సహకార సంఘాల ద్వారా రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

\- అల్లూరు

ఫ్యాన్‌కు మరో దెబ్బ!

- నగర డిప్యూటీ మేయర్ రూప్ వైసీపీకి రాజీనామా
- 2న తెలుగుదేశంలో చేరే అవకాశం?

నెల్లూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు నగరంలో అధికార వైసీపీకి మరో దెబ్బ తగిలింది. నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ వైసీపీ సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో తన నిర్ణయాన్ని వ్యక్తం చేశారు. సిటింగ్ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు బాబాయ్ అయిన రూప్‌కుమార్ రాజీనామా ఆ పార్టీకి దెబ్బ తగిలినట్లే అవుతుంది. అనిల్ పోటీ చేసిన మూడు ఎన్నికల్లో రూప్ క్రియాశీలక పాత్ర పోషించారు. అయితే మంత్రి అయిన తరువాత అనిల్‌కు రూప్‌కుమార్‌కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇద్దరు నేతలు ప్రత్యక్ష విమర్శలు చేసుకోవడం, ఒకరి వర్గంపై మరొకరు దాడి



విలేకరులతో మాట్లాడుతున్న రూప్‌కుమార్ యాదవ్

చేయడం వరకు వెళ్లింది. పార్టీ కోసం, ప్రత్యేకించి అనిల్ కోసం తాను పడిన కష్టాన్ని రూప్‌కుమార్ పలుసార్లు వైసీపీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. అయితే, వారు సర్ది చెప్పారు తప్ప అనిల్ తీరును మార్చలేకపోయారు. దీంతో విసిగిపోయిన రూప్‌కుమార్ ప్రత్యామ్నాయ రాజకీయ మార్గాల కోసం వెతుకులాట ప్రారంభించారు. సరిగ్గా ఇదే సమయంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి వైసీపీలో ఇమడలేక పార్టీకి రాజీనామా చేయడం, టీడీపీలో చేరడానికి సిద్ధపడటంతో రూప్‌కుమార్‌కు కొత్త మార్గం దొరికింది. వీపీఆర్ చేరిక సంద ర్భంగా 2వ తేదీన చంద్రబాబు నెల్లూరుకు వస్తున్నారు. అదే రోజు వీపీఆర్‌తో పాటు ఆయన అనుచరు డిగా రూప్ కుమార్ కూడా టీడీపీ లో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఆ నగదు కట్టలు ఏమయ్యాయి!?

- ఇటీవల నెల్లూరు రూరల్లో పట్టివేత
- వాహనదారుడితో పోలీసుల కుమ్మక్కు?
- సీఐ, ఎస్ఐల ఆకస్మిక బదిలీకి ఇదే కారణమా!?

నెల్లూరురూరల్, ఫిబ్రవరి 28 : జిల్లా పోలీసు శాఖను విస్మయానికి గురి చేసే ఘటనలన్నీ నెల్లూరురూరల్లోనే జరుగుతున్నాయి. మొన్న రాష్ట్రాన్ని ఉలికిపాటుకు గురి చేసిన డ్రగ్స్ తయారీ కేసులో స్వాధీ నం



చేసుకున్న వాహనాలను మాయం చేశారన్న నిందను మూటకట్టుకున్న రూరల్ పోలీసులు తాజాగా వాహన తనిఖీల్లో భారీగా పట్టుబడ్డ నగదు కట్టలు ఏమయ్యాయన్న ప్రశ్న వారిని వెంటాడుతోంది. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు.. ఇటీవల నెల్లూరు శివార్లలోని కనుపర్తిపాడు వద్ద జాతీయ రహదారిపై ఎన్నికల వాహన తనిఖీల్లో భాగంగా ఓ కారులో నగదు కట్టలు లభ్యమైనట్లు సమాచారం. ఈ విషయం బయటకు పొక్కకుండా వాహనదారుడితో కుమ్మక్కై తనిఖీల్లోని అధికారులు వాటిల్లో కొన్ని కట్టలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం వెనుక ఓ హెడ్‌కానిస్టేబుల్ కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. ఇది కాస్త బయటకు పొక్కడంతో ఉన్నతాధికారులు దృష్టి సారించి అంతర్గత విచారణ చేసినట్లు తెలుస్తుండగా ఈ నేపథ్యంలోనే సీఐ, ఎస్సై ఆకస్మిక బదిలీలు జరిగినట్లు పోలీసు శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

- ఎన్నికల అధికారుల శిక్షణలో కలెక్టర్

నెల్లూరు (హరనాథ పు రం), ఫిబ్రవరి 28 : సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించడంలో పోలింగ్ అధికారు ల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. బుధవా రం నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంతో ఎన్నికల నిర్వహణ, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎన్నికల ఖర్చులు... తదితరాలపై ఎన్ని కల అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికల నియమావళి అమలు చేయటం, అభ్యర్థుల ఖర్చు వివరాలు నమోదు చేయటం కీలక అంశాల న్నారు. ఈ శిక్షణ కార్య క్రమానికి



ఎన్నికల శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

49 మంది అధికారులు హాజరు కాలేదని, వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్ విధుల్లో ఏ చిన్న తప్పు చేసినా అది మొత్తం ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపి రీపోలింగ్‌కు దారితీస్తుందని హెచ్చరించారు. ఈఎస్ఎంఎస్, సీ విజిల్ యాప్‌లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారులందరూ తమ బృందాల్లోని అధికారులను ఎన్నికలకు సంసిద్ధం చేసే బాధ్యత తీసుకోవాల న్నారు. కాగా, ఎన్నికల నిబంధనల మేరకు తనిఖీల్లో పట్టుబడిన నగదు, మద్యం, ఇతర ఎన్నికల సామగ్రిని సీజ్ చేయాలని ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశించారు. సీజ్ చేసిన వాటిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేటప్పుడు టీంలోని సభ్యులందరూ సంతకాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వికాస్, ఏఎస్పీ సౌజన్య, డీఆర్వో లవన్న, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్, రైతు భరోసా నిధుల విడుదల

నెల్లూరు (వ్యవసాయం) : పీఎం కిసాన్, వైఎస్సార్ రైతు భరోసా పథకాల నిధులతోపాటు సున్నావడ్డీ పంట రుణాల నిధులను తాడేపల్లి నుంచి ముఖ్యమంత్రి జగన్ బుధవారం వర్చువల్‌గా విడుదల చేశారు. నెల్లూరు కలెక్టరేట్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కలెక్టర్ హరినారాయణన్, అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్‌బాబు మాట్లాడుతూ అన్నదాత కు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో 3వ విడతలో 2,20,749 మంది రైతులకు రూ.45.28 కోట్లు, రూ.లక్షలోపు పంట రుణాలు తీసుకుని తిరిగి సకాలంలో చెల్లించిన 17,631 మంది రైతులకు సున్నావడ్డీ నగదు రూ.3.88కోట్లు వారి ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదైనా సమస్యలతో రైతు భరోసా నిధులు జమ కాని రైతులు వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి పీ సత్యవాణి, ఏడీఏలు సర్వోజి, శేషగిరి, రైతులు పాల్గొన్నారు.


మహీధర్‌తో బుర్రా భేటీ

- కందుకూరులో గంటపాటు చర్చలు

కందుకూరు, ఫిబ్రవరి 28: కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జిగా నియమితులైన బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం రాత్రి ఎమ్మెల్యే మహీధరరెడ్డితో భేటీ అయ్యారు. మాచవరంలోని మహీధరరెడ్డి నివాసానికి వెళ్లిన బుర్రా సుమారు గంటపాటు ఆయనతో చర్చించారు. సీఎం జగన్ తనను కందుకూరు అభ్యర్థిగా నిర్ణయించినందున మహీధరరెడ్డి మద్దతు కోరేందుకే బుర్రా వెళ్లినప్పటికీ వారి మధ్య జరిగిన చర్చల సారాంశం తెలియలేదు. మహీధర రెడ్డి రాజకీయ భవితవ్యంపై ఉత్కంఠ నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఆయన్ను బుర్రా కలవడం చర్చనీయాంశమైంది.

ఆచూకీ లేని విశ్వకర్మ

- అమలుకు నోచుకోని పథకం
- ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ
- శిక్షణ పేరుతో కాలయాపన
- రుణాల కోసం లబ్ధిదారుల ఎదురుచూపు



నెల్లూరు (హరనాథపురం), ఫిబ్రవరి 28 : చేతి వృత్తుల వారికి ఆర్థిక చేయూత అందించి, వారిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ యోజన (పథకం) జిల్లాలో సక్రమంగా అమలుకు నోచుకోలేదు. గత సెప్టెం బరు 17న విశ్వకర్మ జయంతి రోజున ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. ఇప్పటికి ఐదు నెలలు గడుస్తున్నా శిక్షణ పేరుతో అధికారులు కాలయాపన చేస్తున్నారు. ఈ పథకం అమలుకు విశాఖ కేంద్రంగా నోడల్ అధికారి ఉన్నారు. ఆయన ఆరు జిల్లాల బాధ్యత చూడాల్సి ఉంది. ఈ పథకాన్ని రాష్ట్రప్రభుత్వం పెద్దగా ప్రొత్సహించడం లేదని సమాచారం. ప్రోత్సహిస్తే తన ఓటు బ్యాంకుకు గండి పడుతుం దనే భావనలో ఉన్నట్లు తెలి సింది. కాగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఈ పథకాన్ని ప్రచారానికే పరిమితం చేశారు.

● 18 వృత్తుల్లో శిక్షణ

ఈ పథకం కింద 18 రకాల సంప్రదాయ వృత్తుల్లో శిక్షణ ఇవ్వాల్సి ఉంది. కార్పెంటర్ (వడ్రంగి), పడవల తయారీ, పనిముట్ల తయారీ, బ్లాక్‌స్మిత్ (కమ్మరి), సుత్తులు, టూల్ కిట్ తయారీ, తాళాల తయారీ, గోల్డ్‌స్మిత్ (కంశాళి), కుండల తయారీ (కుమ్మరులు), శిల్పులు (రాళ్ల చెక్కేవారు), రాళ్ల కొట్టేవారు, చర్మకారులు (చర్మకా రులు, చెప్పులు కుట్టేవారు, ఫుట్ వేర్ కార్మికులు), మేస్త్రీలు (తాపీ పనివారు), బుట్టలు, చాపలు, చీపుర్ల తయారీ, పీచు అల్లేవారు, బొమ్మలు, ఆట వస్తువుల తయారీదారులు (సంప్రదాయక), క్షురకులు, పూలు అల్లేవారు, రజకులు, దర్జీలు, చేపల వలల తయారీ దారులు శిక్షణ పొందేందుకు అర్హులు. వీరికి ఐదు రోజుల నుంచి 15 రోజుల వరకు శిక్షణ ఇస్తారు. శిక్షణ సమయంలో రోజుకు రూ.500 స్టైఫండ్ చెల్లిస్తారు. ఆ తరువాత రూ.15వేల విలువైన టూల్‌కిట్ ఇస్తారు. అనంతరం బ్యాంకు ద్వారా ఎలాంటి ష్యూరిటీ లేకుండా రూ. లక్ష రుణాన్ని అంద చేస్తా రు. ఈ రుణాన్ని 18 నెలల్లో చెల్లించాలి. అలా చేస్తే మళ్లీ రూ2 లక్షల వరకు రుణం ఇస్తారు. దీన్ని 30 నెలల్లో చెల్లించాలి. ఇలా వృత్తి అభివృద్ధిని బట్టి రుణాలు ఇస్తారు. సకాలంలో చెల్లిస్తే మళ్లీ పెద్ద మొత్తంలో రుణాలు అందచేస్తారు.

● అర్హులు వీరే!

ఈ పథకం కింద రుణం పొందాలనుకునేవారు 18 ఏళ్లు నిండిన వారై ఉండాలి. ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నవారుంటే అర్హులు కాదు. ముద్రా రుణాలు పొంది పూర్తిగా చెల్లించినవారు అర్హులుగా పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఒక్కరికే లబ్ధి చేకూరుతుంది.

● 16వేల దరఖాస్తులు

జిల్లాలో ఈ పథకానికి 16 వేలమంది దరఖాస్తు చేసినట్లు సమా చారం. అయితే వీరందరికీ శిక్షణ ఇవ్వడంలో కాలయాపన జరుగు తోంది. సరైన శిక్షకులు దొరక్క పథకం నత్తనడకన సాగుతోంది. ఈ పథకం వల్ల ఎప్పటికి లబ్ధి చేకూరుతుందోనని దరఖాస్తుదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

రుణాలు మంజూరు చేయాలి



పీఎం విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే శిక్షణ ఇచ్చి, రుణాలు మంజూరు చేయాలి. ఈ పథకం గురించి రాష్ట్ర ప్రభుత్వం కూడా విస్తృత ప్రచారం చేయాలి. నోడల్ అధికారి జిల్లాలో పర్యటించి రుణాలు సక్రమంగా అందేలా ఏర్పాట్లు చేయాలి.

\- ముక్కు రాధాకృష్ణగౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌చార్జి



ఆత్మకూరులో శాస్త్రవేత్తల ఫొటో ప్రదర్శనను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అవసరం

ఆత్మకూరు, ఫిబ్రవరి 28: ప్రతివిద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలని అపస్మా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఈగ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. బుధవారం న లంద, శ్రీనివాస ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో నిర్వహించిన జాతీయ సైన్సు దినోత్సవంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ప్రయోగాత్మక విద్యనందించినప్పుడే వారికి సైన్సుపై ఆసక్తి పెరుగుతుందన్నారు. నలంద హై స్కూల్‌లో 150 ప్రపంచదేశాల శాస్త్రవేత్తలు, పరిశోధకుల ఫొటోలతో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. శ్రీనివాస హైస్కూల్‌లో విద్యార్థులు నూతన నమూనాలను ఆవిష్కరించి ప్రదర్శించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ దినోత్సవం సందర్భంగా సర్ సీవీరామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయురాలు అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో నలంద స్కూల్ డైరక్టర్ ఈగ రత్నమ్మ, శ్రీనివాస స్కూల్ కరస్పాండెంట్ గార్లపాటి సురేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు మస్తాన్‌షరీఫ్ పాల్గొన్నారు.

సంగం: సంగం, గాంధీజనసంఘం, దువ్వూరు, తరుణవాయి, కొరిమెర్ల, మర్రిపాడు, అన్నారెడ్డిపాళెం ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు సృజనాత్మకతతో తయారు చేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సైన్స్ దినోత్సవ ప్రదర్శనకు నెల్లూరు రామచంద్రారెడ్డి, ప్రజావైద్యశాల సీనియర్ వైద్యులు డాక్టర్ ఎంవీ రమణయ్య పాల్గొని పదో తరగతి విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లను పంపిణీ చేశారు. .

ఉదయగిరి రూరల్: దాసరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంఈవో షేక్ మస్తాన్ వలి పాల్గొని విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు. ఉత్తమ ప్రయోగాలకు బహుమతు లు అందజేశారు. గండిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎంసీ చైర్మన్ షేక్ రియాజ్ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాబీరా బేగం, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి: గడ్డంవారిపల్లి, బిజ్జంపల్లి, అప్పసముద్రం, గండిపాలెం, వెంకట్రామనగర్, ఉదయగిరి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎంలు మాలకొండయ్య, కరీముల్లా పాల్గొన్నారు.

వరికుంటపాడు: నార్తకొండాయపాళెం ఉన్నతపాఠశాలలో జేవీవీ, మానవత సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వైవీ సుబ్బయ్య, వెంకటేశ్వరరెడ్డి, చలం, చెన్నకేశవులు పాల్గొన్నారు. వరికుంటపాడు ఉన్నత పాఠశాలలో రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చేజర్ల: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతి విద్యార్థి బాల్యం నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలన్నారు.

కందుకూరు: స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. అధ్యాపకులు ఎస్వీ శ్రీహరి, డాక్ట రు నరేంద్ర, కృష్ణ శర్మ, బి.కమలబాబు, డాక్టరు తిరుపతిస్వామి, డాక్టరు అనూ ష, డాక్టరు హనుమంతరావు, కె. శ్రీనివాసులు, జోనాఫిలిప్ పాల్గొన్నారు. సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరస్పాండెంట్ జి.రామారావు, హెచ్‌ఎం హరిబాబు పాల్గొన్నారు.

ఉలవపాడు: ఉలవపాడు శాంతినికేతన్ పాఠశాలలో చిన్నారులు పలు నామునాలను ఆవిష్కరించారు. ఉత్తమ ప్రదర్శన విద్యార్థులకు కరస్పాండెంట్ వైఎస్ఆర్ బాషూజీ బహుమతులు అందజేశారు. పెదపట్టపుపాలెం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సలీంబాషా ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం చేశారు.

కొండాపురం: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కలిగిరి: స్థానిక పవిత్ర స్కూల్‌లో కరస్పాండెంట్ మాదాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల నమూనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నారాయణ, మాల్యాద్రి, ప్రవీణ, సురేఖ, జ్యోత్స్న, అనిత, సుధ, తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం: పెంట్రాల ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రయోగాలు, నమూనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయుడు మోహన్‌రావు, ఉపాధ్యాయులు హైమారాణి, శ్రీనివాసాచారి, లక్ష్మీనారాయణ, సంధ్యారాణి పాల్గొన్నారు.

కావలిటౌన్: వీఎస్‌యు పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో వేడుకలు జరిగాయి. క్రాంతి పాఠశాలలో విద్యార్థులు ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస్‌కిరణ్ ఎగ్జిబిట్స్ తిలకించారు. జేవీవీ పట్టణ శాఖ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ భవనంలో జరిగిన టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. డాక్టర్ రవికుమార్, నళినిపద్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సైన్స్ ఎక్స్‌పో 2024 పేరుతో చంద్రశేఖర్ వెంకటరామన్ ఎఫెక్ట్‌ను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పీవీఎస్‌రెడ్డి తెలిపారు. పాతబిట్రగుంట, జలదంకి, ఏకలవ్య మోడల్ స్కూల్, చంద్రశేఖరపురం, ఆర్ఎస్ఆర్ ఇంటర్నేనల్ స్కూల్, గౌరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైన్స్ ఎక్స్‌పో ప్రాజెక్టు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల ఏవో ఆర్వీ రమణారెడ్డి, సైన్స్ ఎక్స్‌పో అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కన్వీనర్ జగదీష్ నగదు బహుమతులు అందచేశారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



కలిగిరి : నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు



ఉలవపాడు : శాంతినికేతన్‌లో ..



సంగం: నమూనాలు పరిశీలిస్తున్న...

నారంపేటలో బీజేపీ ప్రజాపోరు



ప్రజాపోరులో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 28: నారంపేటలో బుధవారం బీజేపీ నాయకులు ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను తన పథకాలుగా వైసీపీ ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారాలు చేసుకుంటుందని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, చెంచురెడ్డి, రామసుబ్బయ్య, మహిళా మోర్చ నాయకురాలు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శనగ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ఉదయగిరి, ఫిబ్రవరి 28:దుత్తలూరు, కలిగిరి ప్రాంతాల్లో త్వరలో శనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ పవన్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని 12 ఆర్‌బీకేలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు అందుతున్న ఎరువుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి బలాజీనాయక్ ఉన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

వరికుంటపాడు, ఫిబ్రవరి 28: అర్హులైన ప్రతిఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకొని ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ స్వీప్ నోడల్ అధికారి ఎండీ ఖాజారంతుల్లా కోరారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ క్రాంతిపథం కార్యాలయంలో నిర్వహించిన అవగాహన ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం వైనారూత్, ఓబీ సలోమి, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామోత్సవం



గ్రామోత్సవంలో శ్రీఅభయాంజనేయస్వామి

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): నందిపాడు సెంటర్‌లో నూతనంగా నిర్మించిన అభయాం జనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం స్వామివారి గ్రామోత్సవం వైభ వంగా చేపట్టారు. ఈ సందర్భంగా నందిపాడు సెంటర్, బొటికర్లపాడు, శ్రీరామనగర్, శ్రీకృష్ణనగర్ ఉత్సవం సాగింది.

పల్స్ పోలియోపై అవగాహన

ఏఎస్‌పేట, ఫిబ్రవరి 28: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీలు, వాలంటీర్లకు ఏఎస్ పేట, చిరమన పీహెచ్‌సీ వైద్యులు మంజుల, జ్యోతిరాణిలు పల్స్‌పోలీయో నిర్వహణపై అవగాహన కల్పించారు. మండలంలో 5ఏళ్లలోపు పిల్లలు 1,959 మంది ఉన్నారని వారందరికీ చుక్కలు వేయించాలన్నారు.

దళితుల అభివృద్ధి శూన్యం

చేజర్ల, ఫిబ్రవరి 28: వైసీపీ ప్రభుత్వంలో దళితవాడల అభివృద్ధి శూన్యమని టీడీపీ దళిత నాయకుడు సోమవరపు హజరత్తయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం చేజర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారని ఆరోపించారు. టీడీపీ హయాంలో 27 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దళితులను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు నారా చంద్రబాబును కొనియాడారు. జయరామయ్య, వెంకటకిష్టయ్య, తిరపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులను కలిసిన కాకర్ల

ఉదయగిరి, ఫిబ్రవరి 28: నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ బుధవారం ఉదయగిరిలోని టీడీపీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కన్వీనర్ బయ్యన్నతో పాటు టీడీపీ నాయకులు గూడూరు వెంకటేశ్వర రావు, ఈజే ఆనందరావు, రియాజ్ తదితరులను శాలువాలతో సత్కరించారు. అందరూ కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గంలో టీడీపీని గెలిపించి నారా చంద్రబాబు, లోకేష్‌లకు బహుమతిగా ఇచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట కాకర్ల సునీల్, తుమ్మల కిరణ్, జల్సా యాదవ్ ఉన్నారు.



ఉదయగిరిలో టీడీపీ నాయకులను సన్మానిస్తున్నకాకర్ల

వేసవిలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలి

మర్రిపాడు, ఫిబ్రవరి 28: వేసవికాలంలో అప్రకటిత కరెంట్ కోతలు లేకుండా చూడాలని ఎంపీపీ గంగవరపు లక్ష్మీదేవి అన్నారు. బుధవారం మండల కార్యాలయంలో జరిగిన మం డల సమావేశంలో ఆమె మాట్లాడారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా సకాలంలో కరెంట్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా జరుగుతున్న పనుల వివరాలు ఆరాతీశారు. ఉపాధిహామీ పనులు ఏప్రిల్ మొదటివారం నుంచి ప్రారంభమౌతాయని, జగనన్న సురక్ష కార్యక్రమంలో రక్త నమూనాలు సేకరించామని, అవసరం అయిన వారికి పరీక్షలు చేసి మందులు అందజేయాలన్నారు. మండలంలో 16లే అవుట్లలో జగనన్న ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఎవరూ ముందుకు రాలేదని వాపోయారు. మండలంలో వివిధరకాల సర్వీసులతో 212 కరెంట్ కనెక్షన్లు ఉండగా ప్రభుత్వానికి 3.38కోట్లు బకాయలు ఉన్నాయని వాటిని ఈ ఆర్థిక సంవత్సరం క్లీయర్ చేయాలని ఆయా శాఖల అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్‌రాజ్, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవ్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మీదేవి

పనుల వద్ద వసతులు కల్పించాలి

ఉదయగిరి, ఫిబ్రవరి 28: ఉపాధి పనుల వద్ద కూలీలకు అన్ని వసతులు కల్పించాలని ఏపీవో శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో క్షేత్ర సహాయకుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎండలు అధికమవుతుండడంతో పనుల వద్ద నీరు, నీడ ఉండేలా చూడాలన్నారు. కొలతల ప్రకారం పనులు నిర్వహించి కూలీలకు ప్రభుత్వం సూచించిన వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు ఉప్పలపాడులో మంత్రి కాకాణి పర్యటన

అనంతసాగరం, ఫిబ్రవరి 28: ఉప్పలపాడులో గురువారం సాయంత్రం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పర్యటించనున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి వెంట ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొని గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని వివరించారు.

విజయీభవ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

మర్రిపాడు: ఏపిలగుంట, శెట్టసముద్రం, చిలకపాడు గ్రామాల్లో బుధవారం జరిగిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయీభవ యాత్రలో పాల్గొన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

కొండాయపాళెంలో విజయ సంకల్ప యాత్ర

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 28: కొండాయపాళెంలో బుధవారం జరిగిన విజయసంకల్ప యాత్రలో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో నిరంతరం అభివృద్ధి కోసం పరితపించే తనను ఉదయగిరి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఓబులరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీఅహ్మద్, ఉప సర్పంచ్ ముర్తుజా, జేసీఎస్ కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఉప్పుటూరి శ్రీనివాసులు, అక్కులరెడ్డి పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

సంగం, ఫిబ్రవరి 28: స్థానిక ఉపాధిహామీ కార్యాలయంలో బుధవారం సినార్డ్ సంస్థ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సినార్డ్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.పి జవహర్, వ్యవసాయాధికారి శ్రీహరి సేంద్రయ వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలు, లాభాలు.. రసాయన ఎరువుల వినియోగంతో కలిగే నష్టాలను వివరించారు. ప్రజా ప్రయోజనకరమైన సేంద్రయ వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ, సినార్డ్ సంస్థ సిబ్బంది, రైతులు కృష్ణ, పెంచలయ్య, మండల ఆర్గనైజర్స్ సుధీర్ కుమార్, సుజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

నూరు శాతం పోలియో చుక్కలు వేయాలి

ఉలవపాడు: మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్ల లోపు చిన్నారులకు నూరుశాతం పోలియో చుక్కలు వేయాలని కరేడు పీహెచ్‌సీ వైద్యుడు కె.శ్రీనివాసరావు సూచించారు. బుధవారం పీహెచ్‌సీలో అంగన్‌వాడీలు, ఆశాలు, ఏఎన్‌ఎంలకు అవగాహన కల్పించారు.

టైలర్ల అభ్యున్నతికి కృషి చేస్తా

- టైలర్స్ దినోత్సవంలో కావ్య కృష్ణారెడ్డి

కావలిటౌన్, ఫిబ్రవరి 28: టైలర్ల అభ్యున్నతికి కృషి చేస్తానని టీడీపీ కావలి నియోజకవర్గ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ టైలర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏవీఎస్ కల్యాణ మండపంలో టైలర్ల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కావ్య కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస్‌కిరణ్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, టైలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అమరా వేదగిరి, పసుపులేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు టైలర్ల సంక్షేమం కోసం సమకూర్చిన విరాళం రూ.50 వేలు, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి సమకూర్చిన రూ.30వేలను, పీఎస్సార్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సమకూర్చిన రూ.10వేలను వారి ప్రతినిధులు సంఘం నేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు రఫీ, ఎస్ఆర్ఎం రెహమాన్, వేణు, రమేష్, జమీర్, మాలకొండారెడ్డి పాల్గొన్నారు.



కావలిటౌన్ : కావ్యను సత్కరిస్తున్న టైలర్లు



ఆత్మకూరు : ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్లు

అల్లూరు : చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి సహకార సంఘాల ద్వారా రాయితీలు ఇస్తున్నారో దర్జీలకు కూడా అదేవిధంగా ఇవ్వాలని టైలర్స్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు కావలి కృష్ణ కోరారు. దర్జీల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అల్లూరు ఇరిగేషన్ బంగ్లా నుంచి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ కాంట్రాక్టర్లకు కాకుండా దర్జీలకు ఇవ్వాలని, 50 ఏళ్లు దాటిన వారికి పింఛన్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, షహబ్, వెంకటేశ్వర్లు, కాలేషా, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు

లింగసముద్రం : మండల టైలర్ల అసోసియేషన్‌లో ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టైలర్స్ గౌరవ అధ్యక్షుడు కేవీ.రత్నం మృతికి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గంగిరెడ్డి రమేష్, నాయకులు బి.శ్రీను, ఎం.వెంకట్రావు, కె.రమణయ్య, టి.వీరాంజనేయులు, కె.వెంకట కొండయ్య, బి.చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : రెడీమెడ్ దుస్తుల ఉత్పత్తి ఎక్కువతున్న క్రమంలో టైలర్లు జీవనోపాధి కోల్పోతున్నారని వారి ప్రధాన సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వాలు చొరవ చూపాలని ఏఎంసీ మాజీ చైర్మన్లు ఇందూరు వెంకటరమణారెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి కె డేవిడ్‌రాజు, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ అన్నారు. టైలర్స్‌డే సందర్భంగా టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు షేక్ మహబూబ్‌బాష, సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, యస్తానీ బాష, రవూఫ్, రఫీ, గోరీ సుల్తాన్, రహీం పాల్గొన్నారు.

ఏఎస్ పేట : కేఎన్ఆర్ టైలర్స్ అసోసియేషన్ సభ్యులు దర్గా సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు షేక్ జంషీద్, పఠాన్ బాబు, నయిమ్, భాస్కర్, మునీర్, ఖాజారంతుల్లా పాల్గొన్నారు.

సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల ధర్నా

కావలి, ఫిబ్రవరి 28: సమ్మె కాలంలో మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.పెంచలనరసయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్ బుధవారం కావలి ఏరియా వైద్యశాల నుంచి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రంను మున్సిపల్ కమిషనర్ జీ.శ్రావణ్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పెంచలయ్య, కృష్ణమోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తురక శీనయ్య, కే.క్రాంతి కుమార్, ఒంగోలు రమేష్, శివకోటయ్య, కే.బాబు, అనిత, రాజేశ్వరి, రాజ్యలక్ష్మి, సునీత, రాగమ్మ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

లింగసముద్రం, ఫిబ్రవరి 28 : మార్చి 1 నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు పెదపవనిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కె.స్నేహలత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు విద్యార్థులు నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించేది లేదన్నారు. ఈ పరీక్ష కేంద్రంలో జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులు 195 మంది పరీక్షలు రాయనున్నారని చెప్పారు. పరీక్ష కేంద్రంలో మంచినీరు, వైద్యంతో పాటు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.



గురుకులం ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న సీఐ

పరీక్షలు ప్రశాంతంగా రాయాలి

పరీక్షలు ప్రశాంతంగా రాసి విజయం సాధించాలని గుడ్లూరు సీఐ జీ సుబ్బారావు విద్యార్థినులకు సూచించారు. పెదపవనిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలను సందర్శించి ఇంటర్ విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ స్నేహలత, డిపార్ట్‌మెంటల్ అధికారి కాశీరాం, ఇన్విజిలేటర్లతో మాట్లాడారు. పరీక్షా కేంద్రం వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అన్నప్రసాద భవనానికి విరాళం

కందుకూరు, ఫిబ్రవరి 28: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద నిర్మిస్తున్న అన్నప్రసాద భవనానికి అనంతసాగరం గ్రామానికి చెందిన భైరపనేని శ్రీనివాసరావు, ధనమ్మ దంపతులు బుధవారం రూ.25వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవాసంఘం కమిటీ సభ్యులు కేఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకటనరసింహం, నలబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

బిట్రగుంట, ఫిబ్రవరి 28: గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఎంపీడీవో జమీఉల్లా అన్నారు. బోగోలు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సుజాత అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కౌశల్య, సుందర్ రాజ్, సర్పంచు మాచర్ల, జడ్పీటీసీ కీర్తన, నాగులవరం పీఏసీఎస్ అధ్యక్షుడు మాల్యాద్రి, ఏవో గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించం

కావలి, ఫిబ్రవరి 28: మా కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని టీడీపీ కావలి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని పాతూరులో బుధవారం సాయంత్రం పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అందరూ కలిసి మెలసి ఉండే పాతూరులో వైసీపీ చిచ్చు పెట్టేందుకు మంగళవారం రాత్రి టీడీపీ ఫ్లెక్సీలను చించి వేయించిందన్నారు. ఇక్కడ పంట కాలువలు, ప్రభుత్వ భూములు ఆక్రమించి, రైతుల పొలాలు కొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న వారి నుంచి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీతో సహా వసూలు చేసి రైతులకు న్యాయం జరిగేట్లు చేస్తామన్నారు.

క్రీడల్లోనూ వైసీపీ రాజకీయం

క్రీడల్లోనూ వైసీపీ రాజకీయం చేసి మేటి క్రీడాకారులను రాష్ట్రం నుంచి తరిమేస్తుందని టీడీపీ కావలి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. క్రికెట్ టీంలో 17వ స్థానంలో ఉన్న వైసీపీ నేత కుమారుడిని తెలుగుతేజం, టీం ఇండియా టెస్ట్ స్పెషలిస్ట్ హనుమవిహారి మందలించాడనే కారణంతో ఆయనను ఆంధ్రా రంజీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలగేలా ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ ఒత్తిడి చేసిందన్నారు. ఈ విధానం సరైంది కాదన్నారు.

రైతులు పంట నమోదు చేయించుకోవాలి

అల్లూరు, ఫిబ్రవరి 28 : ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని ఇన్‌చార్జి వ్యవసాయాధికారి లలిత పేర్కొన్నారు. అల్లూరుపేట గ్రతంలో బుధవారం పంట నమోదు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట వివరాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ డేటాలో నమోదు చేయించుకుంటే పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

అల్లూరు, ఫిబ్రవరి 28 : వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మండల సమావేశంలో ఆమె మాట్లాడారు. వివిధ అంశాలపై అధికారులు తమ నివేదికలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేణమ్మ, ఉపాధ్యక్షుడు గుమ్మడి సురేంద్ర, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

దగదర్తి(బిట్రగుంట), ఫిబ్రవరి 28: దగదర్తి మండలం సున్నపుబట్టి సమీపంలో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని 35 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. ఎస్సై మరిడినాయుడు కథనం మేరకు.. మంగళవారం కావలి మార్గంలో రోడ్డు పక్కన గుర్తుతెలియని యువకుడి పడి ఉండడాన్ని గుర్తించిన కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడంతో బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

